

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 126, పేజీలు : 12 వెల : 6.50


కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే..

9లో

రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత, గార్డు గల్లంతు



## ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ

### మంత్రుల కమిటీ ఉద్యోగుల సంఘంతో చర్చలు

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒప్పంద ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించన్నుట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. 12 వేతన సవరణ సంఘం(పీఆర్సీ) ఏర్పాటుపై ఉద్యోగులకు సానుకూలరీతిలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏపీ సచివాలయంలో ఉద్యోగుల సంఘం, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రుల కమిటీతో బుధవారం సాయంత్రం సమావేశమైంది. సమావేశంలో సీపీఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ తదితరంశాలపై ఉద్యోగ సంఘం నాయకులు మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్‌లు, ప్రభుత్వసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి లకు తమ డిమాండ్లను క్షుణంగా వివరించారు. 2014 జూన్ నాటికి అయిదేళ్ళు పూర్తయిన ఒప్పంద ఉద్యోగుల క్రవబద్దీకరణ చేయాలని కోరారు. ఇందుకు మంత్రుల కమిటీ అంగీకరించింది. 12వ వేతన సవరణ సంఘంపైనా ఉద్యోగ సంఘాలతో చర్చించారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూల రీతిలో ఉందన్నారు. ఈ నెల 7వ తేదిన జరిగే మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగుల సంఘాల డిమాండ్లను పరిష్కరించే దిశలో చర్చ జరుగుతుందని, ఉద్యోగుల సమస్యపై ప్రకటన వెలువడుతుందని తెలిపారు. ఉద్యోగులకు ప్రభుత్వాని ఎటువంటి వైరి వైఖరి ఉండకూదని మంత్రులు స్పష్టం చేసారు. వారి తోవారితోఫ్రెండ్లీ రిలేషన్ ఉంటుందన్నారు.



## ముున్సిపాలిటీలకు బిల్లుల బకాయిలు అసత్యం

### మంత్రి ఆదిమూలపు వివరణ

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** మున్సిపాలిటీలకు ఏపీ ప్రభుత్వం భారీగా బిల్లులు బకాయి పడినట్లు జరుగుతున్న ప్రచారం నిజంకాదని ఏపీ పురపాలక పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూల పు సురేష్ స్పష్టం చేసారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘాలుకు సంబంధించిన పనులను నిర్వహించిన ఏ కాంట్రాక్టరుకు బకాయి లేమన్నారు. పురపాలక శాఖలో పెండింగ్‌లో ఉన్న రూ.511కోట్లు బిల్లును పూర్తి చెల్లించినట్లు మంత్రి ఆది మూలపు స్పష్టం చేసారు. సాధారణంగా ప్రభుత్వ పనులకు బిల్లులు ఆలస్యంగానే వస్తాయన్నారు. ఇందుకు సీఎఫ్ఎంఎస్ ప్రకారం చెల్లించడం వల్ల ఈ జాప్యం జరుగుతుందన్నారు. సీఎఫ్ఎంఎస్‌ను గత ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. మున్సిపాలిటీలు చిన్న, చిన్న పనుల్ని ప్యాకేజీలుగా చేసి పెద్ద కాంట్రాక్టర్లుకు ఇచ్చి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదన్నారు. ఇంటి పన్ను పెరిగినా ప్రభుత్వం వసూలు చేసింది చాలా తక్కువన్నారు. ఇంటి పన్ను బకాయిలు ఒకే సారి చెలిస్తే వడ్డీ మాఫీ ప్రకటించామని పేర్కోన్నారు. ప్రభుత్వానికి ఈ మాఫీ వల్ల రూ.3500 కోట్లు భారం భరిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా చెత్తపన్ను అనేది లేదన్నారు. అది యూజర్ మాత్రమేనని మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేసారు. స్వచ్ఛంధ కార్పోరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు. మున్సిపాలిటీలకు ఆర్థికంగా ఆదాయం పెరిగిందన్నారు. అభివృద్ధికి ఈ నిధులు కేటాయిస్తుం దన్నారు. పట్టణాభివృద్ధి ప్రభుత్వం కటు బడి ఉందన్నారు. పట్టణాలు, నగరాలను సుందరీకరిస్తుందన్నారు.

మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లిధర

9లో

# 342 మంది స్వస్థలాలకు..



## ఒడిశా రైలు దుర్ఘటన ప్రాంతం నుంచి తరలించినట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడి

### ఎపికి చెందిన ఒక్కరు మృతి..

### 12మంది ప్రయాణీకులకు స్వల్పగాయాలు

**విజయవాడ, జూన్5, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాదంలో క్షతగా త్రులకు భువనేశ్వర్ లోని ఆస్పత్రులకు చికిత్స కోసం పంపామని ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఏపీ ప్రయాణికుల వివరాలను సేకరించామని చెప్పారు. కోరమాండల్‌లో 309 మంది యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 33 మంది కలిపి మొత్తం 342మంది ఏపీ ప్రయాణికులను తరలించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు అందిన సమాచారాన్ని అనుసరించి ఏపికి చెందిన ఒక్కరు మాత్రమే రైలు ప్రమాదఘటనలో మృతి చెందారన్నారు. ఒడిశా నుంచి వచ్చిన అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో భువనేశ్వర్‌లో చికిత్స అందించిన వారు కాక, ఏపీకి 12మందికి స్వల్పగాయాలయ్యా యన్నారు. ప్రస్తుతంవిశాఖలో 8మందికి చికిత్స చేయించినట్లు తెలిపారు. ఏపీ నుంచి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళికిచెందిన గురుమూర్తి మాత్రమే మరణించారన్నారు. ఆయన జనరల్ బోగిలో ప్రయాణించారని తెలిపారు.

≫2

## 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

**బాలేశ్వర్, జూన్5:** రైల్వేల చరిత్రలోనే మూడో అతిపెద్ద ప్రమాదంగా పేర్కొంటున్న మూడు రైళ్ల ఢీ సంఘటన తర్వాత ఆట్రాక్‌ను వడివడిగా పునరుద్దరించారు. దెబ్బతిన్న బోగీలను పక్కకు నెట్టి ముందు ట్రాక్‌ను అప్, డౌన్, లూప్ లైన్లు మూడింటినీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్‌మాట్లాడుతూ వెయ్యిమందికిపైగా కార్మికులు ఈ ప్రమాద ప్రాంతంలో పనిచేస్తున్నారని, మరమ్మతులు శరవేగంగా పూర్తిచేసి మరో రెండురోజుల్లో పూర్తిస్థాయిలోట్రాక్‌ను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగా సోమవారం ట్రయల్ రన్‌గా పునరుద్ధరించిన ట్రాక్‌పై గూడ్స్‌రైలును పంపించారు. రైల్వేశాఖ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. నిన్న రాత్రి బాలేశ్వర్ వద్ద పునరుద్ధరించిన పట్టాలపై ఓ రైలు ప్రయాణించింది. బొగ్గునుతీసుకెళుతోన్న ఈగూడ్సు రైలు రూర్కెలా వైపు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ స్వయంగా ఆరైలును పంపించే ప్రక్రియను పర్యవేక్షించారు. అప్పటికే రైలు ప్రమాదంతో చలించి పోయిన మంత్రి గూడ్స్‌రైలు ప్రయాణి

≫2



# పారిశ్రామికంగా ముందంజ

### జిఐసి చేసుకున్న ఒప్పందాలన్నీ 2024 ఫిబ్రవరికి పూర్తిగా అమలు

### 2022-23లో జిడిఎస్‌డీపీలో వృద్ధిరేటు 16.22 శాతం

### పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి

### ఐటికి చిరునామాగా విశాఖ, విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్ల పెట్టుబడులు

### జిఐసిలో 13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు

### విశాఖలో నిర్వహించిన జీఐసీ ఒప్పందాలపై సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ, జూన్5, ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో భారతదేశ పారిశ్రామీకరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వం పూర్తి ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో గత నాలుగేళ్ళగా పారిశ్రామికాభివృద్దిలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్‌వన్ స్థానంలో నిలుస్తున్నామని తెలిపారు. 2022-23లో జీడీఎస్‌డీపీలో వృద్ధి రేటు 16.22శాతంగా ఉందని అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు. విశాఖను ఐటికి చిరునామాగా చేస్తామన్నారు. జీఐసీ చేసుకున్న ఒప్పందాలన్ని 2024 ఫిబ్రవరి నాటికి పూర్తిగా కార్యచరణలోకి తీసుకుని వస్తా_మన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ (జీఐసీ) సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమ్మిట్ ఒప్పందాలు ఎంత మేరకు కార్యరూపం దాల్చాయనే అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను నిర్వహించారు. మార్చి నెలలో ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. విశాఖ కేంద్రంగా రెండు రోజుల పాటు జరిగిన జీఐసీలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో రూ.13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి. రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపనకు, ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ, విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛందంగా ఆకర్షితులవుతున్నారేఉ. విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయి. మనం చిత్తశుద్ధి చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోంది. గ్లోబెల్ ఇన్వెస్ట ర్స్ సమ్మిట్‌లో రెండు రోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. 378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు. 6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నది. సీఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు. పారి శ్రామిక రంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది. 2022 జనవరి- డిసెంబరు మధ్య కాలంలో రూ.45,217 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. 2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని అయ్యాయని అధికారులు వివరించారు. 2021-22లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు. ఇదిమంచి ప్రగతిని సూచిస్తోందన్నారు. ఏ.ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు. ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సీఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు, 2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు. గ్లోబుల్ ఇన్వెస్టర్ సమి ్మట్ ద్వారా 387 ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో వాణిజ్య శాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి. ఇందులో 13ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపందాల్చాయి. రూ.2.739కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 6,858మందికి ఉద్యోగాలు లభించాయి.

≫2

# పేద ప్రజల మరుగుదొడ్లలో రూ.23 కోట్ల అవినీతి

### బహిరంగ చర్చకు నేను రెడీ, మీరు రెడీనా?

### అశోక్‌బాబు బహిరంగ సవాల్

### బస్టాండ్ సెంటర్లో అరెస్టు చేసిన పోలీసులు

### తీవ్రస్థాయిలో ప్రతిఘటించిన వైఎస్సార్సీ శ్రేణులు, కార్యకర్తలు



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొండపి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ రాష్ట్రప్రభుత్వం ఉపాధి హామీపథకంలోని పేద ప్రజలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణంలో టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేర్లతో మరుగుదొడ్లు కట్టకుండానే కట్టినట్లుగా ఆ ప్రాంతంలో గ్రామ నాయకుల, ఎన్జీవోల పేరుతో బ్యాంకుల్లో లక్షల్లో డ్రా చేశారని, అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు వీటన్నిటిపై ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, షాడో ఎమ్మెల్యే సత్యకు భారీగా ముడుపులు అందాయని, ఒక్కొక్క బాత్‌రూంకు రూ.15000 చొప్పున సుమారు రూ.23కోట్లు అవినీతి అక్రమాలు జరిగినట్లు సోమవారం బస్టాండ్ సెంటర్లో వైకాపా కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గ్రామాల్లో ఏ విధంగా అవినీతి జరిగినట్లు విస్తృత స్థాయిలో విమర్శించడం జరిగింది. దీనిపై బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని, మీరు సిద్ధమేనా అని వరికూటి బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలోని కొండపి మండలంలో వెన్నూరు, అనకర్లపూడి, ఇలవర, కట్టుబడివారిపాలెం, మూగచింతల గ్రామాల్లో ఎక్కువగా ఈ మరుగుదొడ్ల నిర్మాణ స్కామ్ జరి గినట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయన నాయుడుపాలెం

≫2



ప్రమాదంలో బోల్తాకొట్టిన ట్రాక్టర్ ట్రక్కు

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

### 7గురు మహిళలు మృతి

### శుభకార్యానికి వెళ్తూ తిరిగిరాని లోకాలకు

### గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో ఘోరప్రమాదం

**వట్టిచెరుకూరు (గుంటూరుజిల్లా'), జూన్ 5, ప్రభాతవార్త:** శుభకార్యక్రమానికి బయలుదేరిన వారి కుటుంబాల్లో విధితీవ్ర విషాదం నింపింది. గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరులో సోమవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా, అశ్రద్ధగా నడపటంతో 7గురు మహిళల పాలిట మృత్యుశకటంగా మారింది. ఈ విషాద సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుని బంధువులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలమేరకు ప్రత్తిపాడు మండలంలోని కొండెపాడు దళిత వాడకు చెందిన కొందరు పొన్నూరు మండలంలోని జూపూడి గ్రామం జంగా బాబూరావు ఇంట్లో శుభకార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం అదే గ్రామానికి

≫2

# వ్యర్థాల నిర్వహణలో నిర్మాణాత్మక చర్యలు

### పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ



**విజయవాడ, జూన్5, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో చెత్త నియంత్రణ, వ్యర్థాల నిర్వహణలో నిర్మాణాత్మకంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. లక్ష్మీ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆయా మున్సిపాలిటీలకు, నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించడం లేదనే విమర్శలపై స్పందించి వివరణ ఇచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. చెత్త పన్ను వసూలుకు ప్రజల నుంచి సానుకూల స్పందన ఉందన్నారు. చెత్తపన్నును ప్రజలు స్వచ్ఛంధంగా కడుతున్నారన్నారు, స్వచ్ఛాసంకల్ప, స్వేచ్ఛాంధ్రప్రదేశ్‌కు ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. రాష్ట్రంలో చెత్తపన్నులు వసూళ్లపై స్పష్టతతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ అంశంపై చెత్తపన్నును మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రతిపాదించాయి. చెత్తపన్నుకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదన్నారు. వ్యర్థాల నిర్వాహణ సరిగా లేదన్న కారణంతో వివిధ రాష్ట్రాలకు ఎన్‌జీటీ రూ.2వేలకోట్ల జరిమానా వేసిందన్నారు. ఏపీ ఒక్కటేఎన్‌జీటీ జరిమానా

≫2

## ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ, జూన్5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లో జరగవని ఏపీ ఇంధన, పర్యావరణశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ప్రభుత్వం పూర్తికాలం పని చేస్తుందన్నారు. తమ పార్టీకి ప్రజల అభిమానం ఉందన్నారు. ప్రజలు సీఎం జగన్ నాయకత్వాన్నే మళ్ళీ కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలను



చేపట్టిందన్నారు. ప్లాసిక్ వినియోగాన్ని నియంత్రిస్తున్నామన్నారు. ప్లేక్సీలను నిషేది స్తున్నామన్నారు. విజయవాడలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

≫2



గాయపడి చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అంబటి రాంబాబు

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

### తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

### మంత్రి అంబటి రాంబాబు వెల్లడి: క్షతగాత్రులకు మెరుగైన చికిత్సలు

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరులో ట్రాక్టర్‌బోల్తాపడిన సంఘటనలో మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని మంత్రి అంబటి రాంబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తెలిపారు. సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్తిపాడు మండలం వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో మృతిచెందిన వారి

≫2



సంఘటనా స్థలంలో వివరాలు వెల్లడిస్తున్న సౌత్ డిఎస్పీ షేక్ సుభానీ

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

≫ చెందిన ట్రాక్టర్‌పై 26 మంది మహిళలు బయలుదేరారు.. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు మండల పరిధిలోని గారపాడు గ్రామం మీదుగా వట్టిచెరుకూరుదగ్గరలోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే డ్రైవర్ తుర్లపాటి ప్రశాంత్ అతివేగంగా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడపటం వల్ల బోల్తాకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో గుంటూరు జిజిహెచ్‌కు వైద్యంకొరకు తరలిస్తు_ండగా, మార్గమధ్యంలో మరో నలుగురు మహిళలు మృతిచెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. మిక్కిలి నాగమ్మ (53),గనికపూడి మేరిమ్మ (45),కట్టా నిర్మలమ్మ (55), గనికపూడి సుహాసిని (35), ఎ.రూప్సి (44),గనికపూడి రత్నకుమారి (55), గనికపూడి సలోమి (47) మృతిచెందారు. సమాచారం అందుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీశారు.ఈ ప్రమాదంపై విచారణ చేయాలని సౌత్ డిఎస్పీ షేక్ సుభానీని ఆదేశించారు.

**డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే ప్రమాదం: నిందితుడిపై చట్టపరమైన చర్యలు: సౌత్ డిఎస్పీ షేక్ సుభానీ:** ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ఘోరప్రమాదం జరిగిందని విచారణలో తేలిందని సౌత్ డిఎస్పీ షేక్ సుభానీ అన్నారు. సంఘటనాస్థలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలతో బయలుదేరిన ట్రాక్టర్ వట్టిచెరుకూరు దాటిన తర్వాత ట్రాక్టర్‌డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడటపం వలనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘటనలో రోడ్డుకి కుడివైపున ట్రాక్టర్ తిరగబడిందని అన్నారు. వెంటనే ట్రక్కు కింద ఉన్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారని అన్నారు. చికిత్సకోసం తరలించిన గనికపూడి సలోమి కూడ మృతిచెందిందని అన్నారు. క్షతగాత్రులైన 8 మందిని స్థానిక తహశీల్దార్, వట్టిచెరుకూరు ఎస్ఐ,స్థానిక ప్రజలు, సిబ్బంది కలిసి వీరికి అత్యవసర చికిత్సనిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించటం జరిగిందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నిర్మాణాత్మక చర్యలు

≫ నుంచి తప్పింకోగలిగింది.పురపాలక శానిటేషన్ ఇతర సంస్కరణలతోనే కేంద్రం ఏపీకి రూ.645 కోట్లు అదనంగా ఇచ్చింది. ప్రజలు స్వచ్ఛందంగా చెత్త పన్ను కడుతుంటే కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.కొన్ని మీడియాల్లో వచ్చిన కథనాలను ఆమో ఖండిం చారు. మున్సిపల్‌శాఖలో పెండింగ్‌లోఉన్న రూ.511కోట్ల బిల్లులను పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. సీఎఫ్ ఎంఎస్ ప్రకారం చెల్లించడంవల్ల కాస్తజాప్యం అవుతుందన్నారు.ఈ విషయాన్ని అంగీ కరిస్తున్నా మన్నారు. ఈవిధానం గత ప్రభుత్వ హయాంలో అమలులో వచ్చిందన్నారు. మీడియా ప్రచారం చేసిన అన్ని పురపాలక,నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించామన్నారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు.పన్నుల విధానంలో సంస్కరణలతో మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగిందన్నారు అవినీతిక తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పనులు చేపడు తుందన్నారు.

# పారిశ్రామికంగా ముందంజ

≫ రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి2024 లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.ఈ వివరాలను అనుసరించి సీఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్నీ కూడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐఎస్ ద్వారా 25విద్యుత్ ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి.జీఐఎస్‌కి ముందే ప్రభుత్వం 20 విద్యుత్ ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు– ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలు చేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు.ఇందులో 85శాతం కంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.దాదాపుగా రూ.38.53 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఫుడ్ ప్రాసెసింగ్, పశుసంవర్ధక శాఖ,పర్యాటక రంగాల్లో ఒప్పందాలపైన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు.టమోటా,ఉల్లి వంటి డిమాండ్‌లో తీవ్ర వ్యత్యాసం తరచుగా వచ్చే పంటల విషయంలో ఈ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే పనులను వేగవంతం చేయాలన్నారు.దీని వలన రైతలకు తోడ్పాటునిచ్చినట్లవుతుందన్నారు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి .పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవన్,ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శిరజత్ భార్గవ, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ దివ్వేది.మార్కెటింగ్ ,సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్‌కుమార్,టూరిజం సీఈవో కన్నబాబు,ఐటి శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఎన్ఆర్ఈడీసీపీ అండ్ ఎండీ ఎస్,రమణారెడ్డి,పశు సం వర్ధకశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

≫ బంధువులను, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులనుమంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా, జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరామర్శించారు.. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న వారిని పరామరి ంచి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. శవాగారం వద్ద మరణించినవారి బంధువులనుఓదార్చి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యంచెప్పారు.. మంత్రి అంబటి మాట్లాడుతూ, ప్రత్తిపాడు మండలం కొండెపాడు గ్రామం నుంచి పొన్నూరు మండలం జూపూడిలోజరిగే శుభకార్యానికి మహిళలతో వెళుతున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు వద్ద బోల్తాపడి ఏడుగురు మహిళలు మృతిచెందటం,పలువురు గాయపడటం చాలా దురదృష్టకర సంఘటన అని విచారం వ్యక్తం చేశారు.. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సుచరిత , జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు స్పందించి వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి బాధితులను చికిత్సనిమిత్తం వెంటనే ఆసుపత్రులకు తరలించటం జరిగిందన్నారు.. సంఘటనను సిఎం దృష్టికి తీసుకెళ్లగా బాధితులకు అవసరమైన సహాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారన్నారు.. బాధితులను ఆదుకునేందుకు మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం ప్రకటించారన్నారు. ప్రమారం జరిగిన స్థలంలోనే ఆరుగురు మహిళలు మృతిచెందగా, ఒకరు వైద్యచికిత్స కోసం తరలిస్తుండగా, మృతిచెందారని అన్నారు. 18మంది వరకు తీవ్రంగా, స్వల్పంగా గాయపడ్డారన్నారు. వీరందరూ ఒకే గ్రామానికి చెందిన మహిళలు కావటం చాలా బాధాకరం అన్నారు. గాయపడినవారి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. స్వల్పంగా గాయపడినవారికి ప్రాథమిక చికిత్స చేసి ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేయటం జరుగుతుందన్నారు. బాధితులందరూ పూర్తిస్థాయిలో కోలుకునే వారకు మెరుగైన వైద్యసేవలు అందించేలా నిరంతరం పర్యవేక్షించటంజరుగుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్,మోదుగుల వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ మేయర్లు బాల వజ్రబాబు, సజీలా, ఆర్డీఓ ప్రభా కర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ శ్రేణులు

# పేద ప్రజల మరుగుదొడ్లలో రూ.23 కోట్ల అవినీతి

≫ బయలు దేరి వెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ లోపు పోలీసులు అశోక్‌బాబును అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అరెస్టును వైకాపా శ్రేణులు తీవ్ర స్థాయిలో అటకాయించారు. అయినను పోలీసులు అరెస్టు చేసి టంగుటూరులోని చెల్లెమ్మతోటలోని ఆయన నివాసానికి పోలీసు వాహనంలో ఇంటికి తరలించారు. తొలుత ఉదయానికి ఆయన పిలుపు మేరకు టంగుటూరులోని పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున వైకాపా శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసు బలగాలు కూడా భారీగా తరలివచ్చాయి. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసనగా చెంబులతో పార్టీ శ్రేణులు బయలు దేరి బస్టాండ్ సెంటర్లోని జాతీయ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగజ్జీవన రామ్, పూలే విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు, పోలీసులు, స్పెషల్ పోలీసులు భారీగాబందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబుతో పాటు కొండపినియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే స్వామి ఆధ్వర్యంలో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నం:** వరికూటి అశోక్‌బాబు తన ఇంటి ముట్టడికి ప్రయత్నించడానికి వస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వామి తన అనుచరులతో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎమ్మెల్యే స్వామిని కూడా పోలీసులు అరెస్టు చేసి నాయుడుపాలెంలోని ఆయన నివాసానికి తరలించారు.

# రైల్వే విధుల్లోకి కొందరు రెజ్లర్లు ఆందోళన ఆగదన్న సాక్షిమాలిక్

**న్యూఢిల్లీ, జూన్ 5:** కొన్ని వారాలుగా ఢిల్లీ రెజ్లర్లుచేస్తున్న ఆందోళనలో కలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ రైల్వేలో తిరిగి విధుల్లో చేరారు. రెజ్లర్ల బృందం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయిన రెండు రోజుల్లోనే ఈ విషయం బయటకు రావడం విశేషం. సాక్షి భర్త సత్యవర్త్ కడియన్ ఇటీవల మాట్లాడుతూ తమకు హోంశాఖమంత్రి నుంచి ఆశించిన ప్రతిస్పందన రాలేదని నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు ఈ టాప్ రెజ్లర్లు మే 31నే విధుల్లో చేరినట్లు రైల్వే శాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తమ ఆందోళనలను కొనసాగిస్తామని సాక్షి పేర్కొన్నట్లు తెలిసింది. ఏప్రిల్ 23వ తేదీ నుంచి దేశంలోని టాప్ రెజ్లర్లయిన బజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ నేతృత్వంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన విషయం విదితమే. తమతో ఆయన దారుణంగా ప్రవర్తించేవారని, శరీరాన్ని తాకడం, అనుమతి లేకుండా దుస్తుల్లో చేతులు పెట్టడం, కౌగిలించుకోవడం, తదితర అసభ్య కార్యకలాపాలకు పాల్పడేవారని మహిళా రెజ్లర్లు ఇప్పటికే ఆయనపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్, మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలైంది. ఇందులో పోక్సో చట్టం సెక్షన్ కూడా ఉంది. ఈ కేసు నిరూపితమైతే బ్రిజ్ భూషణ్‌కు ఏడేళ్ల వరకు జైలు శిక్ష అవకాశం ఉంది. మరోవైపు రెజ్లర్లు ఆందోళన విరమించారని జరుగుతున్న ప్రచారంపై రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌లో స్పందించారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో మేము వెనక్కి తగ్గలేదు. సత్యాగ్రహంతో పాటే రైల్వేలో నా బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నాను. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసా గుతుంది. దయచేసి ఎలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దు అని కోరారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 183594 | 1st Prize Rs.100000/- 349589 |
| 2nd Prize Rs.7000/- 75030 | 2nd Prize Rs.7000/- 55294 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11453 12954 19947 26514 29973 | 02993 14587 18561 25913 30511 |
| 31641 45806 47502 47831 49728 | 44535 48950 59841 69082 83683 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0524 1711 3597 3618 3762 4621 7217 | 1279 1428 1552 2544 2787 3855 4278 |
| 7671 7751 8459 | 7101 7635 7789 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1387 1845 1868 4897 7561 8213 8233 | 0349 0456 1406 1916 2566 5467 5471 |
| 8259 8900 8945 | 7707 7879 9055 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0312 1570 3491 4547 6321 8051 9508 | 0035 1278 2746 4963 6042 7329 9200 |
| 0457 2043 3516 4804 6350 8345 9727 | 0222 1373 2758 5005 6162 7563 9211 |
| 0538 2295 3816 4823 6806 8415 9742 | 0318 1462 3069 5075 6216 7636 9234 |
| 0672 2428 3855 4839 6847 8437 9748 | 0354 1978 3182 5347 6229 8155 9400 |
| 0952 2440 3889 4905 7121 8671 9756 | 0517 2040 3208 5404 6277 8278 9455 |
| 1011 2535 4069 4906 7165 8859 9776 | 0528 2073 3353 5571 6453 8284 9794 |
| 1024 2536 4080 5196 7447 8874 9778 | 0564 2162 3363 5634 6488 8298 9819 |
| 1144 2547 4097 5375 7517 8877 9897 | 0574 2173 3504 5660 6675 8532 9839 |
| 1183 2624 4198 5664 7723 9001 9943 | 0779 2335 3574 5704 6804 8575 9866 |
| 1247 2662 4211 5683 7754 9076 9958 | 0824 2346 3805 5741 6824 8758 9887 |
| 1267 2699 4262 5849 7780 9140 | 0916 2459 4042 5744 6907 8824 |
| 1339 2718 4279 5917 7818 9144 | 0944 2593 4153 5805 6931 8945 |
| 1350 3075 4322 6008 7847 9228 | 1137 2619 4199 5839 6969 8980 |
| 1423 3149 4356 6245 7906 9291 | 1157 2693 4697 5865 7128 8999 |
| 1472 3205 4429 6246 7966 9403 | 1272 2719 4912 5990 7277 9134 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 396936 | 1st Prize Rs.100000/- 725748 |
| 2nd Prize Rs.7000/- 16170 | 2nd Prize Rs.7000/- 06152 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01967 02448 08515 08606 11406 | 21887 38540 42924 44978 46570 |
| 50746 51045 55215 62782 96569 | 60092 65749 71539 84917 96081 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1603 3455 3806 5299 6063 6984 | 1263 2080 3811 4804 5137 5862 8010 |
| 7808 8400 8814 | 8819 8977 9575 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0061 3417 3916 5411 5822 6678 7096 | 1170 1444 1719 2729 3570 8360 8923 |
| 7275 7749 8963 | 9000 9282 9460 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 1463 2841 3988 6633 7791 8973 | 0024 1435 3700 4793 6659 7417 8791 |
| 0112 1482 2886 4038 6652 7879 9145 | 0042 1690 3717 4817 6718 7558 8962 |
| 0298 1614 2918 4105 6680 7952 9337 | 0077 2358 3843 4840 6761 7609 8985 |
| 0342 1676 3043 4261 6741 8014 9388 | 0295 2391 3870 4855 6781 7828 9317 |
| 0447 1845 3393 4342 7014 8188 9427 | 0438 2402 3881 5073 6827 7842 9450 |
| 0727 1871 3473 4371 7018 8258 9542 | 0458 2605 3911 5141 7017 7866 9639 |
| 0820 1952 3579 4735 7212 8288 9638 | 0648 2906 4037 5275 7021 7992 9764 |
| 0834 2079 3669 5095 7233 8359 9827 | 0735 3123 4127 5307 7069 8032 9851 |
| 0870 2330 3673 5348 7272 8362 9885 | 0740 3132 4209 6039 7204 8169 9859 |
| 0924 2364 3739 5560 7308 8518 9904 | 0958 3259 4248 6137 7228 8423 9894 |
| 1144 2400 3808 5628 7457 8542 | 1008 3370 4249 6161 7229 8430 |
| 1175 2402 3810 5912 7500 8553 | 1063 3482 4478 6208 7277 8464 |
| 1248 2415 3843 5942 7593 8665 | 1144 3514 4552 6293 7310 8627 |
| 1442 2551 3871 6556 7645 8860 | 1193 3538 4596 6332 7365 8771 |
| 1444 2719 3927 6565 7701 8861 | 1211 3540 4765 6476 7409 8772 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 467823 | 1st Prize Rs.50000/- 531557 |
| 2nd Prize Rs.7000/- 52183 | 2nd Prize Rs.7000/- 45361 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04600 18765 18994 36627 52386 | 36124 50713 57428 70855 71002 |
| 60030 61230 76964 77315 98328 | 84448 86577 92000 92942 98389 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1418 1731 1764 2243 2840 6019 6154 | 0346 0621 1048 2322 4572 4926 5394 |
| 6457 7258 8138 | 8069 8442 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0026 0597 0652 2292 4524 6952 7014 | 3505 4105 4152 4553 5060 5735 6747 |
| 7525 9043 9720 | 8517 9683 9994 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0185 1604 3866 5220 6246 7386 8767 | 0082 1290 2783 4138 5774 7061 8903 |
| 0253 1691 3974 5265 6250 7590 8778 | 0164 1564 2822 4506 5851 7062 9146 |
| 0303 1957 4003 5361 6318 7682 8923 | 0383 1597 2824 4565 5896 7129 9231 |
| 0394 2349 4029 5457 6339 7754 9080 | 0437 1728 2927 4634 6065 7256 9367 |
| 0518 2355 4311 5472 6384 7774 9081 | 0542 1734 3016 4636 6212 7262 9408 |
| 0558 2388 4421 5532 6495 7834 9204 | 0544 1761 3020 4661 6329 7407 9613 |
| 0582 2458 4518 5616 6649 8066 9628 | 0556 1764 3032 4815 6398 7447 9728 |
| 0711 2644 4659 5622 6828 8122 9692 | 0647 1961 3369 4894 6460 7459 9795 |
| 1048 2761 4776 5653 6837 8226 9707 | 0709 2011 3480 4898 6554 7727 9856 |
| 1054 3050 4994 5698 6861 8380 9848 | 0800 2073 3766 4949 6641 7795 9962 |
| 1088 3170 5045 5724 6900 8484 | 0813 2105 3837 5270 6667 7863 |
| 1133 3298 5069 5921 6951 8489 | 0843 2311 3853 5311 6718 8594 |
| 1399 3793 5167 5929 7186 8502 | 0854 2433 3921 5484 6840 8668 |
| 1412 3805 5170 6175 7241 8687 | 1150 2494 4029 5607 6923 8770 |
| 1527 3830 5197 6244 7306 8733 | 1264 2554 4058 5640 7007 8791 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 211514 | 1st Prize Rs.50000/- 439627 |
| 2nd Prize Rs.7000/- 95345 | 2nd Prize Rs.7000/- 46207 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01054 08471 16901 18269 24093 | 01822 24772 36730 38695 50522 |
| 29599 33828 36961 40501 66727 | 51365 51477 80871 91119 95359 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0361 2274 4668 5044 5177 6169 7351 | 0811 3437 4148 4995 6808 6920 7949 |
| 8597 8713 8928 | 8068 8605 8625 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0933 1790 4380 5250 6494 7711 7799 | 5135 6969 7108 7549 7655 7746 7937 |
| 8769 9405 9523 | 8198 8460 9008 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1721 3237 4779 6300 7485 9129 | 0072 1232 3008 4583 5448 6862 8621 |
| 0073 1745 3238 4928 6549 7589 9152 | 0217 1264 3046 4639 5721 6925 8677 |
| 0277 2162 3267 4941 6554 7664 9201 | 0272 1605 3426 4667 5782 6939 9014 |
| 0438 2414 3316 5043 6742 7832 9205 | 0320 1652 3647 4675 5895 7242 9208 |
| 0551 2712 3321 5261 6748 7901 9221 | 0414 1798 3683 4680 5963 7391 9485 |
| 0638 2758 3550 5379 6780 7955 9591 | 0506 2125 3712 4836 6060 7448 9571 |
| 0686 2764 3587 5622 6789 8140 9607 | 0585 2135 3832 4849 6234 7556 9606 |
| 0763 2797 3703 5745 6937 8451 9901 | 0613 2419 4043 4882 6247 7706 9933 |
| 1120 2812 3724 5768 6976 8631 9904 | 0654 2431 4092 5041 6300 7834 9957 |
| 1126 2899 3770 5816 6977 8633 9915 | 0734 2516 4113 5043 6314 8216 9990 |
| 1294 2974 4065 5820 7243 8701 | 0763 2711 4341 5052 6427 8317 |
| 1339 3097 4341 5936 7302 8755 | 0868 2736 4407 5191 6466 8371 |
| 1420 3107 4504 5948 7388 8876 | 0919 2792 4438 5200 6519 8388 |
| 1434 3111 4709 5976 7420 8913 | 0975 2808 4484 5266 6549 8541 |
| 1515 3191 4753 6251 7458 8966 | 1165 2880 4499 5319 6621 8550 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 582733 | 1st Prize Rs.50000/- 552217 |
| 2nd Prize Rs.7000/- 69240 | 2nd Prize Rs.7000/- 42499 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01723 15672 36826 43304 59163 | 04901 24257 34187 48937 66499 |
| 79843 88854 90376 98626 98630 | 69048 77337 85424 91065 97021 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0543 0949 3716 4170 4710 6514 6592 | 0159 0351 3052 4588 5491 6158 7153 |
| 6697 7798 9151 | 7185 7810 8227 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1005 2931 3677 4168 4265 4456 4937 | 1277 1671 2003 2604 2890 4889 5360 |
| 7443 8947 9066 | 8627 9486 9918 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 1906 4120 4790 6340 7954 9455 | 0064 1292 4007 4967 6527 7302 8241 |
| 0190 2333 4193 4849 6481 8008 9472 | 0350 1379 4028 5191 6549 7377 8266 |
| 0194 2669 4216 4859 6502 8083 9657 | 0399 1440 4077 5210 6656 7482 8517 |
| 0492 2758 4222 4913 6691 8093 9672 | 0414 1728 4086 5388 6700 7541 8629 |
| 0722 2774 4242 4977 6771 8586 9684 | 0416 1731 4229 5418 6735 7647 9082 |
| 0891 2894 4340 5512 6898 8616 9699 | 0535 1735 4323 5440 6754 7698 9330 |
| 0956 2903 4486 5587 6930 8637 9729 | 0594 1739 4429 5540 6757 7773 9399 |
| 1000 2934 4511 5680 6972 8679 9763 | 0651 2054 4514 5579 6784 7785 9429 |
| 1125 3334 4679 5801 7045 8720 9786 | 0722 2168 4567 5793 6866 7811 9501 |
| 1172 3368 4680 5853 7102 8885 9994 | 0739 2365 4577 5804 6909 7917 9842 |
| 1354 3634 4681 5880 7505 8938 | 0749 2442 4780 5927 6983 7995 |
| 1407 3719 4698 5947 7535 8968 | 0915 3025 4863 6220 6994 8095 |
| 1676 3854 4709 6036 7761 9027 | 1228 3439 4883 6303 7043 8169 |
| 1743 3916 4718 6087 7810 9244 | 1231 3570 4927 6429 7085 8208 |
| 1905 4094 4761 6191 7945 9442 | 1244 3911 4928 6481 7284 8211 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/06/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546820 | 1st Prize Rs.50000/- 434207 |
| 2nd Prize Rs.7000/- 92727 | 2nd Prize Rs.7000/- 67109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13568 24306 24877 35414 46151 | 12257 12463 23487 34641 45867 |
| 57535 68251 79321 79607 92317 | 56282 67756 78976 89531 91521 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0111 0338 0700 4239 4463 5258 8454 | 0052 2310 2615 5511 6532 6989 7381 |
| 9235 9417 9840 | 7989 8952 9497 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1095 1508 2825 5013 5161 5257 6765 | 1737 2580 4129 4474 5144 5189 5489 |
| 7794 8449 8569 | 5604 5936 7717 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 0900 1941 3530 5375 7390 9029 | 0054 1462 2970 4824 6453 7713 8971 |
| 0152 1030 1992 3588 5510 7490 9057 | 0129 1564 2989 4956 6533 7728 8988 |
| 0153 1113 2034 3695 5615 7577 9301 | 0231 1595 3153 4985 6690 7743 9153 |
| 0217 1192 2167 3791 5809 7609 9308 | 0445 1838 3271 5172 6782 7767 9211 |
| 0238 1218 2285 3933 5833 7724 9369 | 0460 1875 3413 5209 6789 7781 9391 |
| 0375 1320 2473 3986 6210 7838 9515 | 0583 2079 3500 5272 6815 7838 9486 |
| 0401 1340 2521 4128 6252 7889 9738 | 0770 2254 3617 5295 6822 8002 9561 |
| 0462 1398 2572 4386 6381 7958 9854 | 0822 2265 3725 5314 6880 8099 9609 |
| 0565 1429 2617 4713 6463 7976 9921 | 0970 2308 3898 5359 7127 8194 9683 |
| 0653 1557 2674 4763 6495 8190 9943 | 1078 2329 3986 5389 7291 8225 9724 |
| 0703 1677 2728 5028 6667 8498 | 1246 2373 4143 5520 7411 8365 |
| 0748 1722 2733 5045 6954 8660 | 1288 2383 4225 5655 7416 8515 |
| 0774 1779 2940 5079 7086 8663 | 1322 2391 4229 5793 7508 8648 |
| 0788 1787 3313 5182 7141 8684 | 1335 2930 4235 5943 7525 8871 |
| 0895 1925 3363 5315 7216 9021 | 1455 2931 4821 6367 7644 8886 |

# చట్టం అందరికీ సమానమే : రెజ్లర్లతో భేటీలో అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్5:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. బ్రిజ్ భూషణ్‌పై త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలయ్యేలా చూడాలని రెజ్లర్లు కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమిత్‌షాతో జరిగిన సమా వేశంలో రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీత ఫొగాట్, సత్యవర్త్ కడియన్‌లు పాల్గొన్నారు. దాదాపు రెండుగంటలపాటు ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తున్నది. బ్రిజ్‌భూషణ్ మీద వచ్చిన ఆరోపణలపై పారదర్శక దర్యాప్తు జరిపించాలని వేగంగా చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు. అయితే చట్టం అందరికీ సమానమే. చట్టాన్ని తన పని తాను చేయనివ్వండి అని అమిత్ షా రెజ్లర్లకు చెప్పినట్లు సమాచారం . తాము కేంద్ర మంత్రితో భేటీ అయినట్లు బజ్‌రంగ్ పునియా మీడియా వద్ద దృవీకరించారు. అయితే ప్రస్తుతానికి అంతకంటే తానేమీ చెప్పలేనని పేర్కొన్నారు. బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రెజ్లర్లు ఇటీవల కొత్త పార్లమెంట్ ప్రారంభం రోజున చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది.జంతర్‌మంతర్ నుంచి నూతన పార్లమెంట్‌కు బయల్దేరిన వీరిని పోలీసులు అడ్డుకున్నారు.బలవంతంగా అరెస్టుచేసి జంతర్ మంతర్ ను ఖాళీ చేయించారు.ఆ సమయంలో రెజ్లర్లతో పోలీసులు ప్రవర్తించినతీరు దిగ్భ్రాంతికి గురిచేసింది.

## వారం - వర్జ్యం

**6-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
తదియ తె.03-29; పూర్వాషాఢ రా.02-02
వర్జ్యం మ.12-26 ల 01-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

≫ ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో పర్యా వరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.సింగిల్ యూజుడ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించామన్నారు.ఈ ఏడాది ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడుతున్న కాలుష్యం,దానికి పరిష్కారాలు అనే అంశంపై ప్రపంచం అంతా పర్యావరణ దినోత్సవంను జరుపుకుంటోందని వెల్లడించారు.విద్యుత్తు పొదుపు చర్యలు,నీటి పరిరక్షణ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.దేశంలోనే మొట్టమొదటిసారి మన రాష్ట్ర ంలో ఘన వ్యర్థాల నిర్మూలన చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పర్యావరణహితం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు సంస్థలను ప్రతి ఏటా పర్యావరణ.పరిరక్షణ దినోత్సవం రోజు ఘనంగా సన్మానిస్తామన్నారు. పర్యావరణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.తమ పార్టీ ఎవ్వరితో పొత్తులో ఉండదనా న్నరు.జగనన్న నేతృత్వంలో మళ్ళీ,మళ్ళీ మంచి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.చంద్రబాబు ఢిల్లీ వెళ్ళి అమిత్‌షాను కలవడంపై పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికార దాహంతో ఉన్నారన్నారు.ఆయన రాజకీయంగా వైకల్యంతో ఉన్నారన్నారు.ఆయనకు ప్రజలు ఎన్నటికి నాయకత్వం అందించారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తాను ఎటువంటి వ్యాఖ్యానం చేయనని స్పష్టం చేసారు.గత నాలుగేళ్ళలో సీఎం జగన్ నేతృత్వంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందుతుందన్నారు. ప్రజలు తమ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందనే నమ్ముతున్నారన్నారు.ఇచ్చిన వాగ్దానాలల్లో 98శాతం వరకు అమలు చేసామన్నారు.ప్రభుత్వానికి ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు.వచ్చే ఏడాది పార్లమెంటుకు,రాష్ట్ర అసెంబ్లీకి ఒకే సారి ఎన్నికలు జరుగుతాయన్నారు.

# 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

≫ స్తోన్న సమయంలో రెండుచేతులు జోడించి ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే రైల్వేశాఖ పట్టాలను రాకపోకలకు సిద్ధం చేసింది. సోమవారం ఉదయం ఆ పట్టాలపై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రయాణించింది. అక్కడ రైళ్లు తమ వేగాన్ని నియంత్రించుకుని కొంతదూరం నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే దెబ్బతిన్న ట్రాక్‌లనుపునరుద్ధరించడంతో పలు ప్యాసింజర్‌రైళ్లతోపాటు కొన్నిఎక్స్ ప్రెస్ రైళ్లనుకూడా పునరుద్ధరించారు.వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ ప్రమాద ప్రాంతంలో వెళు తున్నసమయంలో వేగాన్ని అతితక్కువస్థాయికి పరిమితంచేసినడిపింది. ఇతర రైళ్లను కూడా ట్రాక్ పూర్తి స్థాయిలో అమలుకు వచ్చేంతవరకూ ఇదేవేగంతో నడపాలని రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు అమలుచేస్తున్నారు.

# 342 మంది స్వస్థలాలకు..

≫ ఈ ప్రమాదంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 276 మంది మృతి చెందినట్లు సమాచారం ఉంది.అయితే వారిలో ఇప్పటికి వరకు 89 మందిని మాత్రమే గుర్తించారన్నారు.ఇంకా 187 మంది మృతదేహాలు అక్కడి మార్చురీల్లో ఉన్నాయన్నారు.వాటిని గుర్తించాల్సి వుందన్నారు.ఏపీకి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఇంకా భువనేశ్వర్‌లోనే ఉంటూ అవసరమైన సహాయం అందిస్తారు, ప్రస్తుతం మన రాష్ట్రంలోని కం ట్రో రూమ్‌లకు కాల్స్ ఏమీ రావడం లేదన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన అంబటి రాములు అనే వ్యక్తి విజయవాడ నుంచి కోల్‌కత్తాకు వెళ్ళారని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు వచ్చిం దన్నారు. దానిపై విచారణ చేయిస్తున్నామన్నారు.బాధితులు ఎవరైనా కం ట్రోల్ రూమ్, వాట్సప్ ఫిర్యాదు చేయవచ్చున్నారు.ఘటన అనంతరం ఏపీ ప్రభుత్వం సహాయక చర్యల్లో సమర్ధంగా వ్యవహ రించిందన్నారు.ఈ విషయంపై రాజకీయాలు,విమర్శలు చేయడం సరికాదన్నారు.మన ప్రభుత్వం చేసినంత సాయం ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ మాట కేంద్రమంత్రులే చెప్పారు. పక్క రాష్ట్రాల వారికి కుడా సహకారం అందిస్తున్నామన్నారు.బాదితులు ఆస్పత్రుల నుంచి బయటకు వచ్చేంత వరకు ప్రభుత్వమేఖర్చు భరిస్తుంది.బాధితులకు సేవచేయడం ముఖ్యం, పబ్లిసిటీ కాదన్నారు.విమర్శలతో ప్రభుత్వానికి పనిలేదన్నారు.సీఎంజగన్ ఆదేశాలకు అనుగుణంగా రైలు ప్రమాద ఘటనల్లో ప్రయాణికులను సురక్షితంగావారి స్వస్థలాలకు తీసుకుని వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు రాజీపడటం లేదన్నారు.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందు తారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** మనోవేదన చెందుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సానుకూలంగా విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలుంటాయి.

**మీనం:** కుటుంబ సమస్యలు అసహనం కలిగిస్తాయి. చర్చలు వాయిదా వేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


తిరుపతి జిల్లా తడ వద్ద మాట్లాడుతున్న తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి

# రూ.128 కోట్లతో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత

## మత్స్యకారులకు తిరుపతి ఎంపి గురుమూర్తి హామీ

**తడ, జూన్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతున్న పులికాట్ సరస్సు పూడికతీత పనులు త్వరలోనే చేపడతామని తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి పేర్కొన్నారు. జిల్లాల విభజన తర్వాత తీరప్రాంతం కూడా తిరుపతి జిల్లాలో కలిసిన తర్వాత ఒక ముఖ్యమైన కార్యక్రమంలో సోమవారం ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భీములవారిపాలెం పడవల రేవు సమీపంలో మడ చెట్లు నాటారు. గతంలో పులికాట్ సరస్సులో బంగాళాఖాతం నీళ్లు ఆశించినంత ప్రవహించడం లేదన్న జాలర్ల విజ్ఞప్తులకు రాష్ట్రప్రభుత్వం స్పందించినట్లు ఈ సందర్భంగా ఎంపీ చెప్పారు. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వంతో కూడా అనుమతులు తీసుకున్నామని, ఏకంగా రూ.128 కోట్లతో శ్రీహరికోటకు సమీపంలోని రాయదొరువు వద్ద ముఖద్వారం పూడిక తీస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సరస్సు తీరంలో మడచెట్లు విస్తారంగా పెంచడం వల్ల చేపలు, రొయ్యల అభివృద్ధి పెరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే మన దేశంలో 70 చోట్ల మడచెట్లు పెంచుతున్నట్లు గురుమూర్తి వివరించారు. అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో మడచెట్లు పెంచడం వల్ల మత్స్యసంపద ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతోందని ఆయన చెప్పారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో మడ చెట్లునాటడం వరకు సరిపెట్టుకోకుండా వాటిని ఎప్పటికప్పుడు సంరక్షించుకో వాల్సిన బాధ్యత అధికారులతో పాటు మత్స్యకారులపై కూడా ఉందన్నారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పెదమాంగోడు,చినమాంగోడు ప్రాంతాల్లో చేపలు వేటాడేటప్పుడు ఉన్నసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎంపీ పేర్కొన్నారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో,ముఖ్యంగా జాలర్లకుప్పాలలో ఉన్న రోడ్ల సమస్యలు జాలర్లు ఎంపీదృష్టికి తీసుకెళ్లగా అవసరమైనన్ని నిధులు మంజూరుచేయిస్తామన్నారు. పలువురు అటవీ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహ, వ్యక్తిగత బాధ్యత ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించవచ్చు: డాక్టర్ వేణుగోపాల్

**తిరుపతి (విద్య), జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో, బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆల్టర్నేటివ్స్ టు సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ అనే అంశం పైన వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్‌వాటర్, వాటర్ ఆడిట్ విభాగ మాజీ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కొన్ని కాలుష్యాలు సహజంగా ఏర్పడితే మరికొన్ని మానవ తప్పిదాలవల్ల ఏర్పడుతున్నాయని అలాంటి తప్పిదాలలో అతి పెద్దది ప్లాస్టిక్ వాడకం అని, ముఖ్యంగా సింగ్ యూస్ ప్లాస్టిక్ కవర్లు పర్యావరణ కాలుష్యానికి ప్రధాన మూలం అని అన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ ఎన్ని మార్గదర్శకాలు సూచించినా వ్యక్తిగత బాధ్యత తీసుకోని ఎడల ఈ సమస్యను అధిగమిం చలేమన్నారు. కేవలం బయో డిగ్రేడబుల్ వస్తువులను మాత్రమే చైతన్యవంతలు కావాలని, లేనిచో ప్రజల ఆరోగ్యంతో పాటు వన్యప్రాణులపైన పర్యావరణంపైన తీవ్ర దుష్ప్రభావం చూపిస్తాయని అన్నారు. ప్రతి ఏడాది దాదాపు రెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వల్లే చనిపోతున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బయోడేబుల్ కాదు కనుక ఈ భూమిలో కలవడానికి దాదాపు 500 ఏళ్లుకూడా పట్టొచ్చు కనుక ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేదించి వాటి స్థానంలో జనపనార, క్లాత్ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3ప్రోగ్రాం అధికారిణి డా. పి. నీరజ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ విద్యావతి, బిసిడిఈ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కాత్యాయని, డాక్టర్ శ్రీరజిని, ఎన్ఎస్ఎస్ ప్రోత్రాం అధికారులు పద్మావతి, మాధవి శిరీష, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు


స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

**తిరుపతి (క్రీడా), జూన్ 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల మూడు,నాలుగు తేదీల్లో గుంటూరులో జరిగిన స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పుత్తూరు టాలెంట్ స్కేటింగ్ అకాడమీకు చెందిన 14 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో స్వర్ణం, రజిత, కాంస్యం 15 పథకాలు సాధించారు. అదేవిధంగా ఈ ఛాంపియన్షిన్‌లో మూడవ ఓనరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పుత్తూరుకు చెందిన క్రీడాకారులను, కోచ్ ప్రతాప్, ప్రేమ్‌నాథ్‌ను మంచి ప్రతిభ కనపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అండ్ టూరిజమ్ మినిస్ట్రర్ రోజా సెల్వమణి వాట్సాప్ వీడియో కాల్‌లో కనిపించి క్రీడాకారులను ఉత్సాహ పరుస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# లక్షలు వెచ్చించి గాలికి వదిలేశారు!

## పెదవి విరిచిన చైర్మెన్ శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త:** లక్షలు వెచ్చించి భక్తుల కోసం చేపట్టిన పథకాలపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు. సోమవారం ఆయన భరద్వాజతీర్థంలో సుమారు రూ.10లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను గమనించి పెదవి విరిచారు. గతంలో లోబావిలో చిన్న పిల్లల పార్కుతో కళ కళ లాడేదని అయితే నేడు ఎందుకు అక్కడ కళావిహీనం అయ్యిందనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ఆకస్మిక తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఇక్కడ లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను గమనించి అధికారులను ప్రశ్నించారు. ఇవి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసామని వివరిం చారు. మరి ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని? ఎందుకు ప్రారంభిం చలేదంటూ? ప్రశ్నించారు. కానీ అధికారుల మౌనమే సమాధానంగా మిగిలింది. దాంతో అసంతృప్తి చెందిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారులు కేవలం ఆలయం లోపల పూజలు,ఆదాయాలకే పరిమితం కావద్దంటూ సునిశితంగా హెచ్చరించారు. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను ముళ్ళ కంపల చెట్లు మొలిచే వరకు ఎందుకు వదలి పెట్టారని ప్రశ్నించారు. ఇక్కడ పరిశుభ్రం చేసి ముళ్ళ పొదలను తొలగించి పది రోజులలోపు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పది బాత్‌రూంలు నిర్మించి వదలి పెడతారా? అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇంకెన్ని ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులపై కస్సుబుస్సు అన్నారు.అలాగే ఇక్కడకు చక్కటి దారి కల్పించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాంట్రాక్టర్ల పని తీరు బాధాకరమన్నారు.పనులు తీసుకుంటే వారు ఎంత కాలం చేయకున్నా అధికారులు ఎందుకు పట్టించుకోరని చైర్మెన్ ఇంజనీరింగ్ అధికారులను నిలదీసారు.ఏ కాంట్రాక్టర్ అయినా టెండర్‌లో పేర్కొన్నట్లు పనులు చేయకుంటే వారిని బ్లాక్ లిస్టులో పెట్టండని ఆదేశించారు. ఆయనతో పాటుఎఇఇ వేణుగోపాల్,బబాలాజి, పసుపులేటి కామేశ్వరరావు,ధన,బాల, కళ్యాణ్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీడికి మద్దతు ధర ప్రకటించాలి




**పలాస (శ్రీకాకుళం జిల్లా), జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. 80 కిలోల జీడిపిక్కల బస్తాకు మద్దతు ధర రూ.16వేలు ప్రభుత్వం ప్రకటించాలని, అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వజ్రపు కొత్తూరు, అక్కుపల్లి, గునుపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక ఉద్దానం రైతాంగం ఉక్కిరిబిక్కిరవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక అవసరాలు ఉన్నా అమ్ముకోలేక మంచి ధర వచ్చే వరకు నిల్వ చేసే సామర్థ్యం లేక రైతులు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారని అన్నారు. పలాస కాశీబుగ్గ పట్టణానికి జీడి ఉత్పత్తులు వలనే మంచి పేరు వచ్చిందని, జీడి వ్యాపారులు ఆ దిశగా ఆలోచించి రైతులకు అండగా నిలవా లని అన్నారు. పలాసలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రైతులకు పంట రుణాలు దానిపై బతుకుతున్న వ్యాపారులకు అనుబంధ పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సాహకాలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో వజ్రపు కొత్తూరు మండలంలో ఏర్పాటు చేస్తామన్న జీడిప్రాంతీయ పరిశోధన కేంద్రం పనుల కు అతీగతీలేదని అన్నా రు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈప్రాంత రైతులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని జరగబోయే ర్యాలీకి ప్రతి గ్రామం నుంచి రైతులు ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మాజీసర్పంచ్ గురయ్య నాయుడు, తమ్మినాన భాస్కర్, కుత్తుమ వినోద్‌కుమార్, అక్కుపల్లిలో కారి పురుషోత్తం, మద్దు కామేశ్వరరావు, మద్దు శంకర్, గునుపల్లిలో వాసుపల్లి సాంబమూర్తి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోకు పవిత్రత తెచ్చిన వ్యక్తి సిఎం జగన్

## తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్సీనేత శృంగారపాటి సందీప్

## రాజధానిలో ఇరువర్గాల మధ్య అల్లర్లకు అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



రాజధానిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ నేతలు

తుళ్లూరు, జూన్6, ప్రభాతవార్త: మ్యానిఫెస్టోకు పవిత్రత తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తాడికొండ నియోజకవర్గ వైసీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. సోమవారం రాజధాని తుళ్లూరు కేంద్రంలో వైఎస్సార్ సీపీ నేతలు నిన్ను నమ్మం బాబు అంటూ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఆయన ప్రకటించిన హామీలను ఒక్కసారైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో ఏ మేరకో అమలైందో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు వెళ్లి సీఎం జగన్ ఏం చేశారో చెప్పి ప్రజల దీవెనలు కోరుతున్నారని.. చంద్రబాబు కూడా 14 ఏళ్ల పాలన ఎలా ఉందో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా అని సవాల్ చేశారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారంటే అక్కడే వైఎస్సార్ సీపీ విశ్వసనీయత, సామర్థ్యం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో యువతను చంద్రబాబు ఆదుకుంటాడనడం పెద్ద జోక్ అని గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని యువత మర్చిపోలేదన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు జరుగుతుండగా పోలీసులు లైబ్రరీ సెంటర్ వద్దనే అడ్డుకున్నారు. అమరావతి రైతు శిబిరం మీదుగా వెళితే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, సలివేంద్ర సురేష్, నేలపాటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభ

## జెపి నడ్డా హాజరు



శ్రీకాళహస్తిలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ మేరకు బహిరంగ సభ ఏర్పాట్లును సోమవారం జాతీయ కార్యవర్గ సభ్యుడు వై.సత్యకుమార్ రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్‌తో కలసి బేరి వారి మండపం వద్ద పరిశీలించారు.ఈ బహిరంగ సభకు జేపి నడ్డా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం 4.15గంటలకు బహిరంగసభను నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో బిజెపి నాయకుడు మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు ఇక్కడే బహిరంగ సభను నిర్వహించారు. అంతేకాక 2019ఎన్నికల సమయంలో యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇక్కడ బహిరంగసభను నిర్వహించి ప్రభుత్వ పథకాలకు ప్రచారం చేసారు.ఈ నేపథ్యంలో ఇక్కడ మరో సారి బిజెపి బహిరంగ సభను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు సోమవారం వై.సత్యకుమార్ సభా స్థలిని పరిశీలించారు.కార్యకర్తలతో సమీక్షించారు.ఈ మేరకు సోమవారం ప్రచార గోడపత్రికలను సోమవారం సత్యకుమార్, కోలా ఆనంద్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహిరంగ సభ నిర్వహణ ఇన్‌చార్జి ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సన్నారెడ్డిదయాకర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్, పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, బద్వేల్‌కుచెందిన సురేష్‌లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనం కోసం కడలి తరంగాల్లా కదలి వచ్చిన జనం


శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయుని దర్శనానికి వేచిఉన్న భక్తులు

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామిఅమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన విశాఖ పోర్టు అథారిటీ నూతన చైర్మన్



**విజయవాడ,జూన్5, ప్రభా తవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డిని విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ ఎం.అంగముత్తు (ఐఎఎస్) సోమవారం కలిసారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయం లో అం గముత్తు ఆయనను కలిసారు.ఇటీవలే అంగముత్తు విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు.ఈ సంద ర్భంగా ఆయన సీఎం జగన్ మరా ్యదపూర్వకంగా కలిసారు.తన కార్యాల యానికి విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ అంగముత్తు రాగానే పూలబోకే ఇచ్చి ఆహ్వానించారు.కొద్ది సేపు సీఎం జగన్‌తో మాట్లాడిన తరువాత విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ అంగముత్తు ఆయనకు విశాఖ పోర్టు ప్రతిమను ఉంచారు.పోర్టులో నూతన సాంకేతిక విధానాల కనుగుణంగా జరుగుతున్న పురోగతి,రవాణా పెంపుకు జరుగు తున్న కృష్టిని వివరించారు.విశాఖ పోర్టును మరింత మెరుగైన రీతిలో అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం నూతనంగా పోర్టును, జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రోడ్లు నిర్మిస్తుంది.


సోమవారం గుంటూరు జిజిహెచ్‌లో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్‌పవర్. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

# వట్టిచెరుకూరు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

## వైద్యాధికారులకు కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ ఆదేశం

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరు మండలంలో సోమవారం ట్రాక్టర్ బోల్తాపడిన దుర్ఘటనలో గాయపడి గుంటూరు సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవర్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారితో కలిసి పరామర్శించారు. సంఘటన వివరాలను అధికారులు, బాధిత బంధువలు నుంచి తెలుసుకున్నారు.. బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ మాట్లాడారు.. ట్రాక్టర్ బోల్తా సంఘటనలో మృతిచెందినవారికి సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గాయపడిన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని, అవసరమైతే మరింత మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్‌కు తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాయని తెలిపారు. డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.


జమ్మూ వేంకటేశ్వర ఆలయంలో పంచగవ్యాధివాసం

# 8న మహా సంప్రోక్షణ

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం జమ్మూకాశ్మీర్ ప్రాంత ప్రజలకు కల్పించేందుకు వీలుగా సూర్యపుత్రి నదీతీరాన నిర్మించిన ఆలయంలో వేదోక్తంగా మహాసంప్రోక్షణ ప్రారంభ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, అకల్మషహోమం,నవకలశస్నపనం, పంచగవ్యాధివాసం, సాయంత్రంయాగశాలలో వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా పంచగవ్యాధివాసం చేపట్టారు. మదిశిలను శిల్పులు చెక్కడంతో స్వామి,అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారు. ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం కల్పించడం కోసం పంచగవ్యాలైన పాలు, పెరుగు,నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకించారు. అనంతరం కర్పూర హారతులిచ్చారు.శాస్త్రోక్తంగా జరుగుతున్న వైదిక కార్యక్రమాల్లో మంగళవారం ఉదయం యాగశాల కార్యక్రమాలు, నవకలశస్నపనం, క్షీరాధివాసం, సాయంత్రంయాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగుతాయి.ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకులు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీఈఒలు గుణభూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇరఘువర్మ, ఇఇఎలక్ట్రికల్ వెంగళరాయులు,ఎఇ. కృష్ణారావు,ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్‌సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యున్నత సుందర అడవులు శేషాచలం: టిటిడి ఇఒ

## పచ్చదనం నిర్వహణలో మూడుసార్లు పర్యావరణ అవార్డులు

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భూలోకవైకుంఠంగా అలరారుతున్న తిరుమల శేషాచలం అడవులద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా, పర్యావరణాన్ని పెంపొందించేలా ఉన్న అనేకరకాల వృక్షాలు, చెట్లుతో దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలక్షేత్రాన్ని కాలుష్యరహిత క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం తిరుమలలోని స్పెషల్ టైప్ కాటేజీల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నరసారావుపేటకు చెందిన పద్మ, అబుదాబికి చెందిన వంశీకృష్ణతో కలసి మొక్కలు నాటారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజుకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అడవులను మన దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. టిటిడి అటవీవిభాగం ఆధ్వర్యంలో 2వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఇందులో ఫైకాస్ డల్హౌసి అనే రావి,మర్రి జాతికి చెందిన వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. ఈ జాతి వృక్షాలు తిరుమలలో నాలుగు మాత్రమే ఉన్నాయని చెప్పారు. తిరుమలలో పచ్చదనం పెంపొందించినందుకుగాను టిటిడికి ఇప్పటికే మూడుసార్లు పర్యావరణ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. శేషాచల అడవుల్లో సహజసిద్ధంగా ఎర్రచందనం మొక్కలు ఏ విధంగా పెరుగుతాయో,పశ్చిమ కనుమల్లో ఫైకాస్ డల్హౌస్ మొక్కలు అదేవిధంగా పెరుగుతాయన్నారు. సప్తగిరులలో జీవవైవిధ్యం, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా 3 వేల హెక్టార్లలో శ్రీగంధం, మర్రి,రావి,మాను సంపంగి,పొగడ, కదంబం మొదలైన జాతుల వృక్షాలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను సంరక్షించడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు,భూమిలో నీటిశాతం పెంచేందుకు చర్యలుచేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఇఇ 1 జగన్మోహన్‌రెడ్డి, ఇఇ ఎఫ్ఎంఎస్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఇఒ ఆర్ 2 భాస్కర్, ఎఫ్ఆర్ఒలు వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో గ్రీన్ ర్యాలీ

## ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పార్థసారథి

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి, గుంటూరుతూర్పు' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జిల్లా అటవీ శాఖ అధికారి కేఎం. బాషా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎం. నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడారు. భూమిమీద ప్రజల మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అన్నారు. మొక్కలను విరివిగా నాటాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాని న్రప్రజలు గణనీయంగా తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవలంభించాల్సిన విధానాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి అమలు చేయించటం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి కేఎం బాషా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ హిత జీవనవిధానంలపై ప్రజలకు గతనెలరోజులుగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇంధన పొదుపు, నీటిని పొదుపుచేయటం, ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించటం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించటం, సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చు కోవటం, వ్యర్థాలను తగ్గించటం, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవటం వలన పర్యావరణ సమతుల్యంగా ఉండి ప్రజలు ఆరోగ్యకరంగా జీవించవచ్చన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆరంభమైన ర్యాలీ హిందూ కళాశాల సెంటర్, ఏసీ కళాశాల వరకు సాగిన గ్రీన్ ర్యాలీలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, ప్రజారోగ్యశాఖ,పరిశ్రమలశాఖ,మునిసిపల్‌శాఖ,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు సిటీలో గ్రీన్ ర్యాలీని ప్రారంభించినగుంటూరుజిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 03/ఎ.టి.ఒ/ఇ-ప్రొక్యూర్‌మెంట్/2023-24 తేది: 31.05.2023
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, బాపట్ల వారి కార్యాలయ పరిధిలో వివిధ గ్రామములలో వివిధ నిధుల క్రింద 3 పనులకుగాను అంచనా విలువ : రూ.42.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లును ఇ-సైటు నందు తేది: 07.06.2023 నుండి అందుబాటులో ఉండును. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, బాపట్ల.
DIPR.No. 9693/CL/Advt/1/1/2022-23 తేది: 05.06.2023

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది
అంటుకుంటే వదలదు.

- ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ఈ పాపం ఎవరిది?

దేశ రైల్వేల చరిత్రలో మూడో అతిపెద్ద ప్రమాదం జరిగింది. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. 280 మంది వరకూ చనిపోయిన ఈ సంఘటనకు ప్రధాన బాధ్యులు ఎవరన్నది ఇప్పటికీ నిర్ధారించలేకపోతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపాలని కొందరు, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులని మరికొందరు, లూప్‌లైన్ లోకి ప్రవేశించడంవల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఇంకొందరు ఇలా రకరకాలుగా చెపుతూ పోతున్న ఈ ప్రమాదంలో ఇప్పటికీ క్షతగాత్రులు ఆసుపత్రుల్లో కదల్లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారి కుటుంబీకుల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు. నైతిక బాధ్యత ఎవరు వహించినా హరించిన ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు. అసలు లూప్‌లైన్‌లోకి శరవేగంతో వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఎలా వెళ్లింది? ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకోసం మార్గం సుగమమంచేసి ఉంచిన ట్రాక్‌పైకి రాకుండా నేరుగా లూప్‌లైన్‌లోకి వెళ్లి ఢీకొనడం వల్లనే ఈ ఘోరప్రమాదం జరిగింది. ప్రమాద వేగానికి ఎగిరి పడిన బోగీలు మరో ట్రాక్‌పైకి పడటంతో అటువైపుగా వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌సైతం ఈ బోగీలను ఢీకొనడంతో మరికొన్ని బోగీలు దెబ్బతిన్నాయి. మొత్తంగా 21 బోగీలు ఈప్రమాదంలో తీవ్ర నష్టానికి గురయ్యాయి. కవచ్ వ్యవస్థ ఉన్నా ఈ ప్రమాదం నిలిపే స్థాయి ఉండేది కాదని నిపుణులుసైతం చెపుతున్నారు. ఈ ప్రమాదానికి మూల కారణంగా చెపుతున్న ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులుచేయడం వల్లనే ఈ దుర్ఘటన సంభవించిందని సాక్షాత్తూ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. వాస్తవానికి మూడునెలల క్రితమే ఈ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాలను సంబంధిత అధికారులు గుర్తించారు. గతంలో కూడా సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ వ్యవస్థకారణంగానే తృటిలో ప్రమాదం తప్పింది. అప్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు రైలుకు అనుమతి లభించింది. కొద్దిదూరం వెళ్లాక డౌన్‌మెయిన్‌లైన్‌లో వెళ్లేలా ఇంటర్‌లాకింగ్ ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన లోకోపైలట్ అప్రమత్తం అయ్యారు. రైలును వెంటనే నిలిపివేసారు. ఈ వ్యవస్థ చూపించిన సంకేతాల ఆధారంగా వెళితే ఘోరప్రమాదం జరిగేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఈ వ్యవస్థ స్పష్టంగా తెలియజేస్తోంది. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని నైరుతి రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ఉన్నతాధికారులకు సవివరమైన లేఖరాసినా వాటిని సవరించే చర్యలు ఇప్పటికీ చేపట్టలేదు. అందువల్లనే ఈ వ్యవస్థ సాంకేతిక లోపాలతో మూడురైళ్లు ఢీకొని అపార ప్రాణనష్టం జరిగింది. పైగా ఈ ప్రమాదంలో ఎక్కువమంది విగతజీవులుగా మారింది వలసజీవులే. కోల్‌కత్తానుంచి బెంగళూరు,మద్రాసులకు దినసరికూలీలు, ఇతరత్రా తమకు అనువైన రంగాల్లో పనిచేసేందుకు ఎక్కువ జనరల్‌బోగీల్లోనే ప్రయాణిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కువమంది వీరే గాయపడ్డారు. అత్యధిక సంఖ్యలో మృతులు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశాలనుంచి చెన్నైకి వెళ్లేవారు కొందరైతే ఈప్రాంతాల నుంచి స్వస్థలం బెంగాల్‌కు వచ్చేవారు మరికొందరున్నారు. వీరి కుటుంబాల్లో ఇపుడు ఉపాధి కరువయింది. కుటుంబ పెద్దకు వైకల్యం వచ్చిపడటంతో ఆ కుటుంబాలకు ఇపుడు దిక్కుతోచడంలేదు. ఇక మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా? కుట్రకోణం దాగి ఉందా? ఉద్దేశ్యపూర్వకంగా ఎందుకు చేయాల్సి వచ్చింది. అపార ప్రాణనష్టం జరగాలని ముందే కుట్రకు పథకం వేసారా? అన్న అంశాలపై ఇపుడు దర్యాప్తు చేయాల్సి ఉంది. ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులు అప్పటికప్పుడు ఎందుకు చేయాల్సి వచ్చిందన్నదే ఇపుడు అందరిలోను వస్తున్న అనుమానాలు? ఈప్రశ్నలన్నింటికీ రైల్వే బోర్డు లేదా రైల్వే మంత్రి వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. దర్యాప్తుసంస్థ ఇచ్చే నివేదికతోనే ఈప్రమాదంపై ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రమాదం జరిగిన మార్గంలో యాంటి కొలిజన్ వ్యవస్థ కవచ్‌ను అందుబాటులోకి తీసుకురాలేదు. అటు సిబిఐ దర్యాప్తుతోపాటు ఒడిశా పోలీసులుసైతం ఈ బహనాగస్టేషన్ ప్రమాదంపై కేసులునమోదుచేసారు. నిర్లక్ష్యంతోప్రాణాలకు హాని కలిగించారని, అనేకమంది మరణాలు, వందలాది మంది తీవ్రగాయాల పాలయ్యేందుకు కారకులయ్యారని కేసులు నమోదుచేసారు. అయితే ఈకేసులు ఎవరిపై నమోదయినట్టు? కోరమాండల్ రైలును నడిపిన లోకోపైలట్ ఆసుపత్రిలోనే చనిపోయాడు. అసిస్టెంట్ పైలట్ ఐసియులో ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితులో కొనసాగుతున్నాడు. ఇక సిగ్నల్ వ్యవస్థల ఇన్‌ఛార్జిపైనా, లేక ఆ స్టేషన్ మేనేజర్‌పైనా ఎవరిపై ఈ కేసులు నమోదుచేసారన్నది స్పష్టత లేదు. కొత్త టెక్నాలజీపై పూర్తి అవగాహనకు రాలేకపోవడం, ట్రాక్స్ నిర్వహణ, అపరిమిత వేగంతో వచ్చే రైళ్లకు అనుగుణంగా ట్రాక్‌ల ఆధునీకరణ వంటివి లేకపోవడం కూడా ఈ ప్రమాదాలకు కారణాలవుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 275 మంది విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వందలాది మంది ఇప్పటికీ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్షతగాత్రులుగా పడి ఉన్నారు. ఆసుపత్రుల్లో గుట్టలు గుట్టలుగా మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీలులేని స్థితిలో పడి ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే అధికారులు తీసుకునే జాగ్రత్తలే ఇపుడు భవిష్యత్తు భద్రతకు దిక్సూచిగా నిలుస్తాయి. నిష్పాక్షిక దర్యాప్తుతో మూలకారణాలను వెలికితీసి వాటిని నివారించే దిశగా రైల్వేలు దృష్టిసారించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపరీతాలు సంభవించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాలను పక్కనపెట్టి ముందున్న తక్షణ కర్తవ్యాన్ని ఏకైక లక్ష్యంగా పాలకులు చేపట్టకపోతే రైల్వేల్లో ప్రయాణం అంటేనే భయపడిపోయే రోజులు మనం చూడాల్సి వస్తుందని భావించవచ్చు.

> గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

> వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. విశ్రాంతిగా దానికి మెరుగులు దిద్దుకోవచ్చు.



జాన్ డ్రైడెన్

## ప్రజావాక్కు



### పరిస్థితి తారుమారైతే?

గోదావరి డెల్టాకు ఆర్భాటంగా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. రైతులపరిస్థితి చూస్తేపూర్తిగాఅప్పుల్లో కూరుకుపోయి, కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు,రుణసౌకర్యం, భూసార పరీక్షలు గాలికి వదిలేశారు. గత సంవత్సరం ఏరువాక ప్రారంభమైన రోజు నుంచి సీజన్ ముగిసే వరకు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.పంటల బీమా ప్రచారానికి తప్పితే రైతు లకు రూపాయి వచ్చింది లేదు. సాగునీటి సరఫరా వ్యవస్థ అధ్వాన్నస్థితిలో ఉంది. మరమ్మత్తులకు నోచుకోక నీటి వృథా అరికట్టే పరిస్థితి లేదు. ఎగువన జల విద్యుత్ ఉత్పత్తికి ఉన్న నీటిని వినియోగించేస్తున్నారు. గోదావరిలో నీటి నిల్వలు అడుగంటితే రైతులకు సాగునీరు అందే అవకాశం లేదు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉద్దానం కిడ్నీ సమస్య

గత పాతికేళ్లుగా శ్రీకాకుళంజిల్లా ఉద్దానం కిడ్నీ వ్యాధులతో మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యం పేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడి వేలసంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.అక్కడ ఏగ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల పైబడిన వారి వరకు స్త్రీ, పురుష బేధంలేకుండా నిత్యం కిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది.అటు ఇచ్ఛాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25 సంవత్సరాలలో దాదాపుగా 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి.ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యాధిగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఘోరమైన ప్రమాదం

ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైల్వే ఘటన ఘోరమైనది. ముందెన్నడూ జరగని రీతిలో మూడు రైళ్లు ఒకే ప్రదేశంలో ప్రమాదానికి గురై వందకుపైగా మరణాలు సంభవించడం విచారకరం. ఈ దారుణానికి కారణాలని స్వతంత్ర అధికారులతో విచారణ చేపట్టాలి.ఉద్యోగులబాధ్యతరాహిత్యం అనితేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యత పూర్తిగా రైల్వేశాఖదే. మరణించిన వ్యక్తుల కుటుంబానికి రైల్వేశాఖ తూతూ మంత్రంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా ఎక్కువ మొత్తంలో ప్రకటించాలి. వారి కుటుంబంలో ఒకరికి వారి శాఖలో ఉపాధి కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలలో 24/7సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజలనడ్డి విరగ్గొడుతున్నారు.చిన్నపరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లుపనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవైనాలుగు గంటలు నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడి మల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదు

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే ప్రత్యేక తెలంగాణ ఉద్యమట్యాగ్‌లైన్. ఇవే ఉద్యమానికి ప్రాణం పోశాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి ఎందరో విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుని,ఎందరో విద్యార్థులు,యువత వీరోచితమైన పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షమాత్రం నెరవేరలేదు.ఉద్యమకారుల పట్లముఖ్యమంత్రికి కనికరం లేకుండాపోయింది.ఇప్పటికైనా ఆకాంక్షలను గుణంగా పాలన చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### సినిమా హీరోల ప్రజాసేవ

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు.వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది.వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు.అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

# చదువుల్లో నాణ్యత ప్రభుత్వాల బాధ్యత!

**ఏ విషయాన్ని అవగాహన చేసుకో వాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి.**



మెకిరి దామోదర్

ఏ దేశాన్నైనా నాశనం చేయాలంటే ఆయుధాలు, బయోవెపన్లు ప్రయోగించనవసరం లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యనుదూరం చేసి, వారిచ్చే అసమర్థ నాయకులను అధికార పీఠంపై కూర్చోబెట్టాలా చేస్తే చాలు దానికదే సర్వనాశనమైపోతుంది అంటున్నారు నిపుణులు. దీన్ని బట్టి విద్యావ్యవస్థ ప్రాధాన్యత ఎంతో ఉందని తెలుస్తోంది. జ్ఞానానికి జన్మనిస్తుంది. జాతిభవితను నిర్మిస్తుంది. సరైన నిర్ణయాలకు, సామాజిక విలువలకు ప్రాణం పోస్తుంది. అజ్ఞానాన్ని నిర్మూలించే అత్యంత ప్రాముఖ్యత గల బడులు అనతికాలంలోనే పునఃప్రారంభం కాబోతున్నవేళ బడుల సర్వహంగులతో సిద్ధంగా ఉన్నాయా? సకల సమస్యలతో కూనరిల్లుతున్నాయా, ఉచిత, నాణ్యమైన చదువులు అందుకోబోతున్న తరుణంలో ప్రభుత్వ విధానాలు, బాధ్యతలను పరిశీలిద్దాం. ఉపాధ్యాయులు చదువులు చెప్పగలరు కానీ పాలకుల స్వభావాన్ని, విధానాలను మార్చలేరు. ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల విద్యావ్యవస్థ మన దేశంలోనే ఉంది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల పాఠశాలలున్నాయి. వీటిలో 25 కోట్ల మందికి పైగా విద్యార్థులకు 85 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. మైనం ముద్దలాంటి చిన్నారులను భావిభారత నిర్మాతలుగా మలచడంలో సర్వహంగులున్న పాఠశాలలు, గురువుల పాత్ర కీలకం. ఆహ్లాదకరమైన తరగతి గదిలో వృత్తి నిబద్ధత గల ఉపాధ్యాయుల బోధనలను అందిపుచ్చుకున్న జ్ఞానమే విద్యార్థుల భవిష్యత్తుకు చుక్కానిగా నిలుస్తుంది. వీరి ప్రతిభాపాటవాలే రేపటి దేశ అభివృద్ధికి దోహదపడుతుంది. కానీ పాలకులకు విద్యావ్యవస్థ మీద ఉన్న ఉదాసీన విధానాలకు తోడుగా, కొవిడ్ మహమ్మారి మరణ విజృంభణతో పాఠశాలలు దీర్ఘకాలం మూతబడినాయి. ఆ తర్వాత ఆన్‌లైన్ చదువుల పుణ్యాన చదువుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యాప్రమాణాలు పాతాళానికి దిగజారిపోతున్నాయి. బడిగడప తొక్కకుండానే నేరుగా ఆ కాలంలోని విద్యార్థులు వయసు ఆధారం చేసుకొని మూడోతరగతిలోకి చేర్చుకోవలసి వచ్చింది. అలా ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో భాష, గణిత తదితర విషయాల్లో విద్యార్థుల్లో కనీస అభ్యాసన స్థాయిలైన పఠనం,లేఖనం, నైపుణ్యాలు ఘోరంగా తగ్గిపోయిన చేదు వాస్తవాలను అనేక నివేదికలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సంక్షోభం ప్రైవేట్, ప్రభుత్వం అనే తేడా లేకుండా అందరిని కుదిపేసి దెబ్బతీసినది. ఆ తర్వాత ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్యూషన్లు పెట్టించడం వల్ల అభ్యసన మెరుగైనట్లు తెలుస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్లో అత్యధికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద, బడుగు, మధ్యతరగతికి చెందిన పిల్లలు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు వారి బతుకు తెరువు, జీవనోపాధిపై పెట్టినంత శ్రద్ధ వారి పిల్లల చదువులపై పెట్టలేదు. ట్యూషన్లు లాంటివి సమకూర్చలేకపోయారు. వారి ఆర్థికపరిస్థితులు వారికి సహకరించవు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమిక విద్యలో నాణ్యతలేమి వీరికి శాపంగా మారింది. వీరు విజ్ఞాన పోటీ ప్రపంచంలో తట్టుకోలేకపోతున్నారు. దీనిమూలంగా వీరి తల్లిదండ్రులతోపాటు ఈతరం పిల్లలను కూడా విజ్ఞాన,ఆర్థిక, సామాజిక అసమానతలు వెంటాడబోతున్నాయి. ఇది ముమ్మాటికి దేశాభివృద్ధికి రేపటి తరానికి గొడ్డలిపెట్టుగా మారనుంది. ఈ ఉపద్రవాన్ని గుర్తించిన పాలకులు పలు నివేదికల, సూచనల మేరకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మూలమైన ప్రాథమిక తరగతుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుండి ఫౌండేషన్ లిటరసీన్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) పేరిట అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమాన్నిఅమలు చేస్తుంది. తెలంగాణలో తొలిమెట్టు పేరుతో 2022 ఆగస్టు 15న



దీనికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందే అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయో? దేశవ్యాప్తంగా మౌఖిక, రాతపూర్వకంగా మొత్తం 20 మాతృభాషలు, గణితంలో మూడో తరగతి విద్యార్థుల ప్రగతిని జాతీయవిద్యాపరిశోధన శిక్షణమండలి (ఎన్సీఈఆర్టీ) పరిశీలించారు.దేశంలోని 10వేల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న 86వేల విద్యార్థుల అధ్యయన పరిశీలన నివేదిక ఇది.ప్రపంచ స్థాయి ప్రమాణాల ప్రకారం నిమిషంలో 8 పదాలలోపు మాత్రమే చదవగలిగిన వారిలో కనీస ప్రాథమిక పరిజ్ఞానం లేదని అర్థం.9-26 మధ్యపదాలను తప్పుల్లేకుండా చదివితే, ప్రపంచకనీస ప్రమాణాలను పాక్షికంగా అందుకున్నట్లు. 27-50 పదాలు చదవగలిగితే ప్రపంచ కనీస సామర్థ్యాలు కలిగి ఉన్నారని లెక్క.రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థులపై ఎన్సీఈఆర్టీ పరిశీలనా నివేదికల మేరకు సగటున 52 శాతం మంది విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు లేవని స్పష్టమైనది. అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా వరకు మెరుగ్గా ఉన్నారు. మూడో తరగతిలో మాతృభాషను చదవలేకపోతున్నారు. 19శాతం మంది ఒక్క తెలుగు పదం కూడా చదవలేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. మన రాష్ట్రప్రభుత్వం పాఠశాల విద్యలో ఒక్కొక్క విద్యార్థిపై చేసే సగటు ఖర్చు అరవై వేలు దాటుతుంది అని చెప్పింది.విద్యాప్రమాణాలు మాత్రం వెనుకబాటులో నాసిరకంగా ఉంటుందనే ప్రభుత్వాల వాదనలు ఇలా ఉంటే? వాస్తవ పరిస్థితులను పరిశీలిద్దాం. పాఠశాల విద్యాబడ్జెట్ పెరుగుతున్నా అందులో సుమారు 90 శాతం నిధులు జీతభత్యాలకు పోను, మిగిలిన 10 శాతం ఇతర సదుపాయాలకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తుంది.పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఉద్దేశించిన 'మన ఊరు, మనబడి' ' మనబస్తీ, మనబడి' పనుల్లో కూడా వేగం పుంజుకోవడం లేదు.ఇప్పటికీ 85శాతం బడుల్లోకంప్యూటర్లు లేవు.ఉపాధ్యాయుల కొరత ఉన్నా నియామకాలు చేపట్టడం లేదు. 6వేలకుపైగా బడుల్లో ఒక్క ఉపాధ్యాయుడే ఐదు తరగతులు బోధించాల్సి వస్తుంది.బడి పారిశుధ్యం నిర్వహణ కోసం స్కావెంజర్లు లేరు. వాచ్మన్లు లేరు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు సకాలంలో అందడం లేదు. గత అనుభవాలు, వివిధ రకాల ఖాళీలతో పాఠశాలల పర్యవేక్షణ పడకేసింది. 602 మండలాల్లో కేవలం 17 చోట్ల మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. పిజిహెచ్‌ఎమ్‌లకు ఒక్కొక్కరికి నాలుగు, ఐదు మండలాలచొప్పున అదనపు బాధ్యతలు ఇవ్వడంతో అటు ఉన్నతపాఠశాల, ఇటు ప్రాథమిక పాఠశాలలో పర్యవేక్షణ కుంటుపడుతుంది. ప్రాంతీయ విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులు ఇలా విద్యావ్యవస్థ మొత్తం ఖాళీలతో కూనరిల్లుతూ, పర్యవేక్షణలోపాలతో ప్రమాణాలు పడిపోతున్నట్లు అసర్ సర్వే 2022 చెప్తుంది. అంతేకాదు గతంకంటే గణనీయంగా పడిపోయినట్లు తెలిపింది. ఇలా ప్రభుత్వం లోపాలను కప్పిపుచ్చుకుంటూ సమస్యల పరిష్కారం చేయకుండా ఉపాధ్యాయులను సమాజంలో తక్కువ చేయడం భావ్యమా!ప్రభుత్వ బడిని ప్రయోగశాలగా మార్చినారు.ఇవిప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు పిల్లలు వెళ్లడానికి తోడ్పాటు కావా! అది మీకు తెలియదా! కరోనా మహమ్మారి మరణ మృదంగం వెరిసి విద్యార్థుల్లో మాతృభాష, గణితం మిగతా విషయాలలో కనీస సామర్థ్యాల వెనుకబాటుతనంతో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరోవైపు భాషా పరిజ్ఞానంలో బలమైన పునాదుల కోసం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక గ్రంథాలయాల ఏర్పాటు కోసం అమెరికాకు చెందిన జాన్‌ఉడ్ సంస్థ మనదేశంలో 17రాష్ట్రాల్లో పనిచేస్తుండగా వాటిలో తెలంగాణ ఒకటి.ఇక్కడ ఎనిమిది వందల పాఠశాలలో ఈ తరహా గ్రంథాలయాలు ఇప్పటికే ఉండగా, ప్రభుత్వంతో కలిసి మరో 2,400 పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయబోతుంది. వీటి ద్వారా సుమారు 1.8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు మాతృభాష లేదా ప్రాంతీయ భాషల్లో చదవడం, రాయడం భాషా ప్రయోజనాలు చేకూర్చడం, జ్ఞాపకశక్తిని పెంచడం వంటి అంశాలపై రీడ్ టు రూమ్ దృష్టి పెడుతుంది. ఆకర్షణీయ పుస్తకాలు ఆకట్టుకునే కథలు ఉండేలా చూస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ ప్రత్యేక గ్రంథాలయాల ద్వారా 2025 నాటికి 5వ తరగతిలోపు విద్యార్థులందరిలో భాషా నైపుణ్యాలను నేర్పడం లక్ష్యంగా రీడ్ టురూమ్ గ్రంథాలయాలు పనిచేయబోతున్నాయని తెలియచేస్తున్నారు. ఏ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వం గల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి. ●

# రష్యాతో శాంతి సమావేశం జరిగేనా?

కనుమ ఎల్లారెడ్డి

యుద్ధంతో అలసిపోయి రెండు దేశాలు ఇప్పుడు శాంతి సమావేశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ విషయంలో రష్యా కంటె ఉక్రెయిన్ ముందు వరుసలో ఉంది. మొన్నటికీ మొన్న రష్యా భీకర దాడులతో దద్దరిల్లిన ఉక్రెయిన్ చిగురుటాకులా వణికిపోయింది. ఉక్రెయిన్ మునుపెన్నడూ లేని భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. ఉక్రెయిన్ ఓ మరుభూమిని తలపిస్తోంది. పాపం జెలెన్‌స్కీకి ఏమి తోచడం లేదు. అమెరికా అందించిన సహాయంతో రష్యాపై దాడిచేసినా భారీ నష్టం ఉక్రెయిన్‌కే సంభవించింది. ఇప్పుడు ఎటూ తేల్చుకోలేని స్థితిలో జెలెన్‌స్కీ ఉన్నాడు. యుద్ధంలో రష్యా కంటే ఉక్రెయిన్ ఎక్కువగా నష్టపోయింది. యుద్ధం జులై నెల నాటికి ముగిసిపోవాలని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. 'నాటో'లో సభ్యత్వంపై, యూరోపియన్ యూనియన్‌లో ఉక్రెయిన్ చేరికపై ఓ స్పష్టమైన ప్రకటన వస్తుందని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. అయితే ఇది అంత సులభమైనది కాదని విశ్లేషకుల అభిప్రాయం. దీన్నిబట్టి చూస్తే జెలెన్‌స్కీ వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. జులై మాసంలో మల్దవాలో జరిగే నాటో సమావేశంలో మాకు ఓ ఉపయుక్తమైన నిర్ణయం వస్తుందని వెల్లడించాడు. ఎటుతిరిగి రష్యాతో యుద్ధం ముగించడానికే మొగ్గు చూపుతున్నాడు. ఈ దిశలో రష్యాతో శాంతిసమావేశం కోసం తాను సిద్ధమని ప్రకటించాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా ఎప్పటిలా రష్యాతోనే ఉండాలి. లేదా స్వతంత్రంగా ఉంటూ రష్యాకు అనుకూలంగా ఉండాలి. అప్పుడే శాంతి సమావేశం అని రష్యా భావిస్తుంది. కానీ ఈ శాంతి సమావేశంలో ఇరునేతలు తమతమ వైఖరి ప్రకటిస్తారా అనేది ప్రశ్న. మేము



ముందు నుంచి చెప్పేది ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఉండకూడదనే విషయాన్ని రష్యా గట్టిగా ప్రస్తావించవచ్చు. మరి ఏమి ఆశించి జెలెన్‌స్కీ శాంతి సమావేశం అంటున్నాడు అర్థం కాని విషయం. ఒకవేళ రష్యా శాంతి సమావేశం ప్రతిపాదన తీసుకువస్తే ఉక్రెయిన్ నాటోలో చేరడానికి ఏమాత్రం ఇష్టపడదు. శాంతికోసం పలు దేశాలు ప్రయత్నం చేశాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని జెలెన్‌స్కీ జారవిడుచుకున్నాడు. ఇప్పుడు రష్యాతో శాంతి సమావేశం అని ఎలా అనగలుగుతున్నాడు. పైగా నాటో సమావేశంలో నలభై దేశాల యూరోపియన్ ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలోనే యుద్ధం ముగింపుపై మంచి నిర్ణయం వెలువడుతుందని ఉక్రెయిన్ ఆశాభావం. శాంతి సమావేశంపై ఉక్రెయిన్ గంపెడంత ఆశపెట్టుకుంది. అయితే ఇది ఉక్రెయిన్ అనుకున్నట్లుగా ఉండదు. ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు సుతరాము ఇష్టం లేదు.అది ఉక్రెయిన్ ముందుగా గ్రహించి రష్యాతో సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు జెలెన్‌స్కీ యుద్ధ నష్టాన్ని, భయానక వాతావరణాన్ని చవిచూశాడు. ముఖ్యంగా పౌరులు వ్యతిరేక భావంతో ఉన్నారు. అక్కడి ప్రజల ఉద్దేశం జెలెన్‌స్కీ పశ్చిమ దేశాల ఉచ్చులో పడి ఉక్రెయిన్‌ను ఇంతవరకు తీసుకువచ్చాడని అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ ప్రజలు కూడా యుద్ధానికి అలవాటు పడి బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రష్యా శాంతి సమావేశంలో నాటో ప్రతినిధులు పాల్గొంటారు. కనుక రష్యా చెప్పే అంశాన్ని ఉక్రెయిన్ గ్రహించాలి. అంగీకరించాలి. అప్పుడే శాంతి సమావేశం సఫలం కాగలదు. లేదంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగకుండా కొనసాగుతూనే ఉంటుంది. ●

# రాజ్యాధికారంలో బిసిల వాటా ఎంత?

పోలం సైదులు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అయినప్పటికీ అటు దేశంలో, ఇటురాష్ట్రంలో సగానికిపైగా బిసిల జనాభా ఉన్నప్పటికి రాజ్యాధికారంలో వారికి రావాల్సిన వాటా దక్కకపోవడం దురదృష్టకరం. 1956 నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించాక మొట్టమొదటగా ప్రజానేత, దళితుడు నీలంసంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి రెండు సంవత్సరాలుపాటు ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తే, 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించేంతవరకు 16 మంది ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తే అందులో 15 మంది 10 శాతంలోపు జనాభా కలిగిన అగ్రవర్ణాల సామాజికవర్గం అయితే ఒక్కే ఒక్కరు నీలం సంజీవయ్య కావడం గమనార్హం. 1958 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి జాబితాలో 93 కులాలు ఉంటే 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి వాటిసంఖ్య 138కి చేరింది.కానీ ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడ్డాక ప్రభుత్వం ఆగస్టు 16, 2014న బిసి జాబితాలోని 26కులాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని వాటిని తొలగించి 112 కులాలున్నట్లు ప్రకటించింది. 2021లో పార్లమెంటులో 127వ రాజ్యాంగ సవరణ చేస్తూ మరికొన్ని కులాలను బిసిల జాబితాలో కల్పగా ఆ తర్వాత మరో 17 బిసి ఉపకులాలను ఈ జాబితాలో కలుపుతూ మొత్తం 129 బిసి కులాలున్నట్లు నిర్ధారించింది. ఆ తర్వాత మరికొన్ని బిసి ఉప కులాలు మమ్మల్ని బిసిజాబితాలో చేర్చాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉన్నది.కావున ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆశ్రయించాలని కోరగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మరో 26 బిసి ఉపకులాలు తమను బిసి జాబితాలో చేర్చాలని విన్నవించుకోవడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్వీకరిస్తే బిసి ఉమ్మడి జాబితాలో మొత్తం 155 కులాలకు చేరుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోనే బిసి జాబితాలోని గ్రూపులను పరిశీలిస్తే 57 కులాలు 9 శాతం జనాభాతో బిసి-ఎలో కొనసాగుతూ ఏడుశాతం రిజర్వేషన్ పొందుతుండగా, 28 కులాలు, 15 శాతం జనాభాతో బిసి-బిలో ఉంటూ 10శాతంరిజర్వేషన కలిగి ఉంటే,40 కులాలు 28 శాతం జనాభాతో బిసి-డీలో కొనసాగుతూ కేవలం 7 శాతం రిజర్వేషన్స్‌కు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత బిసి జాబితాలో మొత్తం 125కులాలు 52 శాతం జనాభాతో 24 శాతం రిజర్వేషన్ పొందుతూ రోజురోజుకు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతూ వస్తున్నదని అవగతమవుతుంది. రిజర్వేషన్లకు, రాజ్యాధికారానికి మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. నేడు బిసికులాలు రాజ్యాధికారంలో తమకు రావాల్సినవాటా పొందలేకపోవడానికి కారణం విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబాటుతనానికి గురికావడం. అందుకే భారత రాజ్యాంగంలోనే ఆర్టికల్ 15(4), 16(4)లలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలని, అలాగే 243డి-(6) 243టి-(6) ప్రకారం స్థానికసంస్థలలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ పాలకపక్షాలు వెనుకబడిన తరగతులపై చూపిన కపటప్రేమ ప్రతి ఒక్కరికి అర్థంకాకమానదు. నిజంగానే పాలకపక్షాలకు బిసిలపట్ల ప్రేమ ఉంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను చూపే పాలకపక్షాలకు కులాలవారీగా విడుదల చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే కులజనగణన చేపడతామని చెప్పడం, అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం మరల ప్రతిపక్షంలోఉన్నవారు అదేమాట చెప్పడం వెనకాలగల మతలబుఏమిటి? అంతెందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం 'సమగ్ర కుటుంబసర్వే' పేరిట ఒక్కరోజులోనే ప్రజల నుండి అన్నిరకాల వివరాలను సేకరించి నమోదుపరిచి దేశంలోనే రికార్డు సాధించిన ప్రభుత్వం కులాలవారిగా వాటి వివరాలను ప్రజలకు అందుబాటులోకి తేకపోవడానికి గలకారణంఏమై ఉంటుందో అందరికీ అర్థమవుతూనే ఉన్నది. 10శాతం జనాభా లోపు ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో ఎవ్వరు అడగక మునుపే రాత్రికిరాత్రి పార్లమెంటులో చట్టం చేసి పదిశాతం రిజర్వేషన్ కల్పించడం మన రాష్ట్రంతోపాటు పలురాష్ట్రాలలో అమలు పరచడం జరిగిపోయింది.ఈ మధ్యన రాష్ట్రంలో భర్తీచేసిన నియామకాల రోస్టర్ విధానం పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల కంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా అగ్రవర్ణాలకే అత్యధికపోస్టులు ఉండడం, 52శాతం జనాభా కలిగిన బిసిలకు 24 శాతం రిజర్వేషన్స్ ఉండడం, బిసిలలో సైతం కొన్నికులాలకు రిజర్వేషన్ ఫలాలు అందక సాగిస్తున్న పోరాట ఉద్యమాలు ప్రభుత్వాలకు ఎందుకు కనిపించడంలేదో అర్థంకాని పరిస్థితి. ప్రజాస్వామిక దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడికి ఓటుహక్కు పొందడం స్థానిక సంస్థలలో 21 సంవత్సరాలకు చట్టసభలలో 25సంవత్సరాలకు పోటీ చేయడానికి ప్రతిఒక్కరికి రాజ్యాంగపరంగా అర్హత ఉన్నప్పటికీ రాజకీయరంగంలో బిసిలు వెనుకబడటానికి అనేక కారణాలు లేకపోలేవు. రాష్ట్రంలో 52 శాతం, బిసిలు ఏకమైతే రాజ్యాధికారం ఎటుపోదు.కానీ బిసిలు కేవలం ఓటుబ్యాంకుగా మారడానికి ప్రత్యేక కారణం ముమ్మాటికి అగ్రవర్ణాలు ప్రధానకారణమైన బిసి కులాల మధ్య చిచ్చుపెట్టడం, ఐక్యతగా ఏర్పడకుండా విభజించు పాలించు అనే ధోరణి అవలంబించడం, అగ్రవర్ణాలకు చెందినవారే రాజకీయ పార్టీలను స్థాపించి అధ్యక్షులుగా కొనసాగుతూ వారి సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యతగా సీట్లు కేటాయించడం, విద్యా, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఆర్థిక వెనుకబాటు తనానికి గురిచేయడం,రాజకీయాలంటే కేవలం డబ్బున్నవాళ్లకే సాధ్య మనేలా వాతావరణాన్ని సృష్టించడం, సమాజంలో జరుగుతున్న అసమానతను, సామాజిక రుగ్మతలకు గల కారణాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే బిసినాయకులను ఇబ్బంది పెట్టడం, బెది రించడం, అప్పటికీ వీలుకాకపోతే లేనిపోని ఆశలను ఎరగావేసి తమవైపు తిప్పుకోవడం, అధికారయంత్రాంగాన్ని ఉపయోగించు కుంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రాజ్యాధికారాన్ని బిసిలకు అందనిద్రాక్షగా మిగిల్చారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## డిజిటల్ స్క్రీనింగ్‌లో పౌరాణిక నాటకాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్5, ప్రభాతవార్త:** ఏరువాక పౌర్ణమి సందర్భంగా కాజా గ్రామంలో పౌరానిక నాటకాలను డిజిటల్ స్క్రీనింగ్ చేశారు. నల్లిబోయిన సాంబశివరావు ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో దాదాపు ఐదు పౌరానిక నాటకాలు ప్రదర్శించారు. సాంఘీక, పౌరానిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముందుగా కోలాటాలు నిర్వహించారు. యూత్‌ట్రైనర్, కెరీర్ కౌన్సెలర్ డాక్టర్ నల్లిబోయిన కాళహస్తి తన తండ్రి పేరున ఉన్న ఓపెన్‌థియేటర్‌లో పౌరానిక నాటల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ఆద్యంతం ఆసక్తిగా మారడంతో గ్రామ ప్రజలు వారివారి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. సుమారు 80ఏళ్ళుగా కాజాలో ఏరువాక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాళహస్తి ఏర్పాటు చేసిన నాటక ప్రదర్శనపై ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు ఆయన విద్యా, ఉద్యోగ, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, ఏరువాకలో ఏర్పాటుచేసిన డిజిటల్ స్క్రీనింగ్ నూతన ఒరవడికి నాంది పలికిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుతూ కాళహస్తిని అభినందించారు.




# గుంటూరు వార్త




# శుభకార్యానికి వెళ్తూ తిరిగిరాని లోకాలకు

## -ట్రాక్టర్, ట్రక్కు బోల్తా
## 7గురు మహిళలు దుర్మరణం
## వట్టిచెరుకూరులో ఘోరప్రమాదం

**వట్టిచెరుకూరు, జూన్ 5, ప్రభాతవార్త:** శుభకార్యక్రమానికి బయలు దేరిన వారి కుటుంబాల్లో విధితీవ్ర విషాదం నింపింది.. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరులో సోమవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగంగా, అశ్రద్ధగా నడపటంతో 7గురు మహిళల పాలిట మృత్యు శకటంగా మారింది. ఈ విషాద సంఘటనకు సంబంధించి వివ రాలిలా ఉన్నాయి. మృతుని బంధువులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలమేరకు ..ప్రత్తిపాడు మండలంలోని కొండెపాడు దళిత వాడకు చెందిన కొందరు పొన్నూరు మండలంలోని జూపూడి గ్రామం జంగా బాబూరావు ఇంట్లో శుభకార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్‌పై 26 మంది మహిళలు బయలుదేరారు.. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు మండల పరిధిలోని గారపాడు గ్రామం మీదుగా వట్టిచెరుకూరు దగ్గరలోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే డ్రైవర్ తుర్లపాటి ప్రశాంత్ అతివేగంగా నిర్లక్ష్యంగా, అశ్రద్ధగా ట్రాక్టర్‌ను నడపటం వల్ల బోల్తాకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు



అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో గుంటూరు జిజిహెచ్‌కు వైద్యశాలకు తరలిసు_ండగా, మార్గమధ్యంలో మరో నలుగురు మహిళలు మృతిచెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. మిక్కిలి నాగమ్మ (53), గనికపూడి మేరిమ్మ (45), కట్టా నిర్మలమ్మ (55), గనికపూడి సుహాసిని (35), ఎ,ఝాన్సీ (44), గనికపూడి రత్నకుమారి (55), గనికపూడి సలోమి (47) మృతిచెందారు. సమాచారం అందుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీశారు.ఈ ప్రమాదంపై విచారణ చేయాలని సౌత్ డిఎస్పీ షేక్ సుబానీని ఆదేశించారు.

మరిన్ని వివరాలు మెయిన్‌లో



## డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే ప్రమాదం:
### -సౌత్ డిఎస్పీ షేక్ సుబానీ

ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా కారణంగా ఈ ఘోరప్రమాదం జరిగిందని విచారణలో తేలిందని సౌత్ డిఎస్పీ షేక్ సుబానీ అన్నారు. సంఘటనాస్థలంలో ఆయన మీడియాతో మాట్లా డారు. మహిళలతో బయలుదేరిన ట్రాక్టర్ వట్టిచెరు కూరు దాటిన తర్వాత ట్రాక్టర్‌డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా



నడటపం వలనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘ టనలో రోడ్డుకి కుడివైపున ట్రాక్టర్ తిరగబడిందని అన్నారు. వెంటనే ట్రక్కు కింద ఉన్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారని అన్నారు. చికిత్సకోసం తరలిం చిన గనికపూడి సలోమి కూడ మృతిచెందిందని అన్నారు. క్షతగాత్రులైన 8 మందిని స్థానిక తహశీల్దార్, వట్టిచెరుకూరు ఎస్ఐ,స్థానిక ప్రజలు, సిబ్బంది కలిసి వీరికి అత్యవసర చికిత్సనిమిత్తం గుంటూరుజిజిహెచ్‌కు తరలించటం జరిగిందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని నింది తునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వట్టిచెరుకూరు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం: కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవర్

మెయిన్‌లో



సోమవారం రోడ్డుప్రమాదంలో గాయపడి గుంటూరు జిజిహెచ్‌లో చికిత్సపొందుతున్న క్షత్రగాత్రులను పరామర్శించి అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి భారతి ప్రవీణ్‌పవర్.. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

## మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియో

### తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష ప్రకటించిన సిఎం

### -మంత్రి అంబటి రాంబాబు వెల్లడి

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని మంత్రి అంబటి రాంబాబు ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తెలిపారు.. సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్తిపాడు మండలం వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో మృతిచెందిన వారి



బంధువులను, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులనుమంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా, జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరామర్శించారు.. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న వారిని పరామరి ంచి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. శవాగారం వద్ద



మరణించి నవారి బంధువు లనుఓదార్చి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.. మంత్రి అంబ టి మాట్లాడుతూ, ప్రత్తిపాడు మండలం కొండె పాడు గ్రామం నుంచి పొన్నూరు మం డలం జూపూడిలోజరిగే శు ంభ ్ కా ర్యా ని కి మహిళలతో వెళుతున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు వద్ద బోల్తాపడి ఏడుగురు మహిళలు మృతిచెందటం,పలువురు గాయపడటం చాలా దురదృష్టకర సంఘటన అని విచారం వ్యక్తం చేశారు.. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సుచరిత , జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు స్పందించి వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి బాధితులను చికిత్సనిమిత్తం వెంటనే ఆసుపత్రులకు తరలించట ం జరిగిందన్నారు.. సంఘటనను సిఎం దృష్టికి తీసుకెళ్లగా బాధితులకు అవసరమైన సహాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారన్నారు.. బాధితులను ఆదుకునేందుకు మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం ప్రకటించారన్నారు. ప్రమారం జరిగిన స్థలంలోనే ఆరుగురు మహిళలు మృతిచెందగా, ఒకరు వైద్యచికిత్స కోసం తరలిస్తుండగా, మృతిచెందారని అన్నారు. 18మంది వరకు తీవ్రంగా, స్వల్పంగా గాయపడ్డారన్నారు. వీరందరూ ఒకే గ్రామానికి చెందిన మహిళలు కావటం చాలా బాధాకరం అన్నారు. గాయపడినవారి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. స్వల్పంగా గాయపడినవారికి ప్రాథమిక చికిత్స చేసి ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేయటం జరుగుతుందన్నారు. బాధితులందరూ పూర్తిస్థాయిలో కోలుకునే వారకు మెరుగైన వైద్యసేవలు అందించేలా నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, మోదుగుల వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ మేయర్లు బాల వజ్రబాబు, సజీలా, ఆర్డీఓ ప్రభాకర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఉన్నారు.

## ఏపికి అన్నింటా అన్యాయమే : 'అవగాహన'

**గుంటూరు కల్చరల్, జూన్ 5, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయి నవవసంతాలు పూర్తయి 10సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కి మాత్రం అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు ఆవేదన వ్యక్తంచేశారు.చర్చలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ విభజన జరిగి 9ఏండ్లు అయినా విభజన సమస్యలు పరిష్కారం కాలేదని తెలంగాణా నుండి ఏపికి రావాల్సిన ఆస్తులు,పెండింగ్ నిధులు,నీటి వాటాలు ఇలా అనేక కీలకమైన అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.న్యాయవాది,విశ్లేషకులు హరి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో తలసరి ఆదాయంలో అగ్రగామిగా ఉండే ఆం ధ్రప్రదేశ్ అర్థశాతాబ్ధం అభివృది ్ధని కొల్పోయి పదిలక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.చర్చలో విశ్రాంత అధికారి మురళీకృష్ణ,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## సిఎం పర్యటనను జయప్రదం చేయండి

**క్రోసూరు, జూన్ 5 ప్రభాతవార్త :** ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 12న పెదకూరపాడు నియోజకవర్గంలో పర్యటించనున్నారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఈ నెల 12న క్రోసూరు మండలంలోని మోడల్‌స్కూల్ ఆవరణలో జగనన్న విద్యాకానుక నిధులు విడుదల చేస్తారని తెలిపారు. 12వతేదీ ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక హెలికాప్టర్‌లో క్రోసూరుకు చేరుకుంటారన్నారు. మోడల్‌స్కూల్ ఆవరణలో జగనన్న విద్యాకానుక నిధులు విడుదల చేస్తారన్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనలో పెదకూరపాడు

- 12న క్రోసూరులో జగనన్న విద్యాకానుక నిధులు విడుదల చేయనున్న సిఎం జగన్
- రూ.217 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

నియోజకవర్గంలో రూ.215 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రూ.149 కోట్లతో నిర్మించనున్న అమరావతి - బెల్లంకొండ డబల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్ శంఖుస్థాపన చేస్తారన్నారు. మాదిపాడు వద్ద కృష్ణానదిపై రూ.60 కోట్లతో నిర్మించబోతున్న బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు. దాంతో పాటు క్రోసూరులో రూ.7.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని ప్రారంభిస్తారని తెలిపారు. పెదకూరపాడు అభివృద్ధిలో నవచరిత్రకు శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు.

## గుంటూరుసిటీలో ఘనంగా గ్రీన్‌ర్యాలీ

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలోనిర్వహించిన గ్రీన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్ధసారధి,గుంటూరు'తూర్పు' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జిల్లా అటవీ శాఖ అధికారి కేఎం. బాషా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎం.నారాయణతోకలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడారు.. భూమిమీద ప్రజల మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అన్నారు. మొక్కలను విరివిగా నాటాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్నిప్రజలు గణనీయంగా తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవలంభించాల్సిన విధానాలపై ప్రజలకు స్మృత



ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలోభాగంగా సోమవారం గుంటూరు సిటీలో గ్రీన్ ర్యాలీని ప్రారంభించిన గుంటూరుజిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవీఎస్‌బిజీ పార్ధసారధి

స్థాయిలో అవగాహన కల్పించి అమలు చేయించటం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి కేఎం బాషా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ హిత జీవనవిధానంలపై ప్రజలకు గతనెలరోజులుగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇంధన పొదుపు, నీటిని పొదుపుచేయటం, ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించటం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించటం, సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చుకోవటం, వ్యర్థాలను తగ్గించటం, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవటం వలన పర్యావరణ సమతుల్యంగా ఉండి ప్రజలు ఆరోగ్యకరంగా జీవించవచ్చన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆరంభమైన ర్యాలీ హిందూ కళాశాల సెంటర్, ఏసీ కళాశాల వరకు సాగిన గ్రీన్ ర్యాలీలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , అటవీశాఖ, ప్రజారోగ్యశాఖ ,పరిశ్రమలశాఖ, మునిసిపల్ శాఖ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం పోర్టల్‌లోని పిర్యాదులను తీపట్టించుకోకపోతే కఠిన చర్యలు తప్పవు



**బాపట్ల. జూన్5, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదైన పిర్యాదులను పట్టించుకోకపోతే అధికారులపై కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా హెచ్చరించారు. స్థానిక జిల్లా కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాని న్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదయిన పిర్యాదులకు అదిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ పోర్టల్‌లో నమోదైన పిర్యాదులు నేరుగా రా ష్ట్రముఖ్యమం త్రి కి వెలతాయనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ వచ్చే అర్జీల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. పలువురికి షోకాజ్ నోటీసీలు జారీ చేయాలని ఆదేశించారు. పంచాయితీశాఖ, ట్రాన్స్‌కో, పోలీస్ శాఖలో అధికంగా అర్జీలు వస్తున్నాయన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌ను ప్రతిరోజూ ప్రతిశాఖ అధికారులు విధిగా పరిశీలించాలన్నారు. అయా శాఖలలో నమోదయిన అర్జీల పరిష్కారం పై పర్యవేక్షించడానికి కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా ఈ అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి దస్త్రం ఇ అఫీస్ విధానంలో అదికారులు పంపాలన్నారు. ఆధునాతనా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అధికారులు సులభతరంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో ఈ ఆఫీస్ విధానం పక్కాగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని అధికారులందరికి డిజిటల్ కీ ఉండాలన్నారు. డిజిట్ కీ లేనివారు ఈ అఫీస్ పై అవగాహన లేని వారు వారికి ప్రతే ్యక శిక్షణలు ఇవ్వాలన్నారు. అతిసార నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సురక్షిత నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయితి ఆర్‌డబ్లూ ్యఎస్ శాఖల అధికారులు సమన్వయంతో పక్షోత్స వాలు నిర్వహించాలన్నారు. 110 మంది గర్భిణీలకు రెడ్ క్రాస్ అద్వర్యంలో హైజెన్ కిట్లు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్, డిఆర్‌ఓ లక్ష్మిశివజ్యోతి, రెడ్‌క్రాస్ సెక్రటరీ నారాయణభట్టు, జిల్లా అదికారులుతదితరులు పాల్గొన్నారు.

# స్పందన...కు 61 పిర్యాదులు



**బాపట్లరూరల్. జూన్5, ప్రభాతవార్త :** స్పందన పిర్యాదులను సమగ్ర విచారణ జరిపి బాధితులకు నా ్యయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివివి ప్రాంతాల నుంచి స్పందన కార్యాక్రమంలో బాధితులు అర్జీలను నమోదు చేసుకున్నారన్నారు. అయా పిర్యాదులను సంబంది పోలీస్ స్టేషన్ పరిదిలో కి పంపించటం జరిగిందన్నారు. స్పందన పిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని బాధితులకు త్వరిత గతిన న్యాయం చేయాలని అధికారులనుఅ దేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తింటి వేదింపులు, భూవివాదాలు, ఇతర సమస్యలతో మొత్తం 61 మంది పిర్యాదు దారులు అర్జీలను అందించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్‌పి పి.మహేష్, స ్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ వి.మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన...కు 7 ఫిర్యాదులు



**రేపల్లెరూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్క రించేందుకు ఉన్నతాధికారు లు ప్రతి సోమవారం స్పందనా కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారని రేపల్లె ఆర్డీవో జగన్నాథం పార్థసారధి అన్నారు. డివిజన్ పరిధిలోని అధికారులందరూ స్పందనా కార్యక్రమంలో పాల్గొన్నారని ఏడు ఫిర్యాదులు అందటంతో ఆయాశాఖల అధికారులకు ఫిర్యాదులు పంపించి తక్షణమే పరిష్కరించవల్సి ందిగా ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు.

# ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య



**రేపల్లెరూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని 7వ వార్డులో నివాసముండే బత్తుల సునీల్(26) సన్ ఆఫ్ ఏడుకొండలు అర్ధరాత్రి సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు మృతుడి అన్న బత్తుల గోపిరాజు ఫిర్యాదు చేశారని ఎస్సై అబ్దుల్ రజాక్ తెలియచేశారు. సోమవారం మృతుడి కుటుంబం వద్దకు వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఎస్సై రజాక్ మాట్లాడుతూ మృతుడికి ఉన్న ఆర్థిక అప్పులు కారణంగా తన వాళ్ళను సరిగా చూడలేమోననే మనస్థాపంతో మృతి చెందాడని మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించటం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నామని ఆయన తెలియచేశారు.

# అందమైన దృశ్యాలకు అడ్డా పెనుమూడి



**రేపల్లెరూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** అందమైన దృశ్యాలను చిత్రీకరించేందుకు పెనుమూడి కృష్ణానది తీరం అడ్డా అనే వాస్తవాన్ని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దర్శక నిర్మాతలు తెలుసుకోవాలని సినీ దర్శకుడు దిలీప్‌రాజా కోరారు. సోమవారం మండలంలోని పెనుమూడి గ్రామంలో కృష్ణానది ఒడ్డున సినిమాను చిత్రీకరించేందుకు లోకేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమూడి లోకేషన్‌లో తన నూతన చిత్రంలోని కొన్ని సన్నివేశాలను చిత్రీకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రముఖ హాస్యనటుడు ఆలీతో తీసిన పండుగాడు ఫోటో స్టూడియో లో కూడా హిరోహిన్ ప్రతిరోజూ పల్లెటూరి నుండి పడవ ఎక్కి పట్టణంలోని కాలేజికి వెళ్లే సన్నివేశాలను ఇక్కడే చిత్రీకరించటం జరిగిందన్నారు. రేపల్లె కళాశాలలో డిగ్రీ నేపథ్యంలో ఈ ప్రాంతాలపై పూర్తిగా అవవగాహన ఉందని, జులై మాసంలో తాను తీయబోయే చిత్రం తొలి షెడ్యూల్ షూటింగ్ మొదలవుతుందని ఆయన తెలియచేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత:

**-అదనపు సివిల్ జడ్జి జస్టిస్ శ్రీసీత**

**తెనాలి, జూన్ 5, ప్రభాత వార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా స్వీకరించి తమ వంతు పర్యావరణ ప్రేమికులుగా మొక్కలు నాటడం అలవర్చుకోవాలని తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీసీత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోర్టు ప్రాంగణంలోని మండల న్యాయాధికారి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సివిల్ జడ్జి జె.శ్రీసీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితం కోరుతూ తమ జీవనశైలిలో మొక్కలు నాటడం అలవర్చుకోవాలని, ప్రకృతిని మనం పరిరక్షిస్తే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. గత అనుభవాలు గమనిస్తే కోవిడ్ క్లిష్ట సమయంలో కరోనా రోగికి అవసరమైన ఆక్సిజన్ లేక ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారన్నారు. భూమిపై ఉండవలసిన వృక్ష సంపద హరించుకుపోవడంతో పర్యావరణ సమతుల్యం లోపిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నియంత్రించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రకృతి సమతుల్యతకు హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులు నిషేదించే విషయంలో ఎవరికి వారు ప్రతిజ్ఞ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె.చంద్రశేకర్, మహేష్‌బాబు, రామకృష్ణ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుపాత్ర కీలకం



**బాపట్ల. జూన్5, ప్రభాతవార్త :** ప్రజాస్వామ ్యంలో ప్రజా ప్రతినిదుల పాత్ర కీలకమైందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో ప్రజా పరిషత్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సోమవారం ఆయనప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ చట్టాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అవగాహన కల్గిఉండాలన్నారు. 15వ ఆర్థిక సంఘం విధి విధానాలు, దాని పనితీరు గురించి ప్రజాప్రతినిధులు తెలుసుకో వాలన్నారు. 15 వ ఆర్థిక సంఘం కమీషన్ పరిది ఎంత వరకు ఉంటుంది, ఆ నిధలు వినియోగం పై అవగాహన కల్గిఉండాలన్నారు. సామాజిక అవసరాల కోసం చేపట్టే పనులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జడ్పీటీసిల అధికారాలు, పరిదులు తెలుసుకోవాలన్నారు. చట్టాలు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడానికి పంపిణి చేస్తున్న పుస్తకాలు ఎంతో ప్రయోజనం కలి ్గస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శిక్షణా కేంద్రం ప్రధానాచార్యులు శ్రీనివాసరెడ్డి, వివిధ జిల్లాల జడ్పీటీసిలు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**కర్లపాలెం, జూన్ 5, ప్ర భాత వార్త :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహశీల్దార కేశవనారాయణ అన్నారు. మండల పరిషత ్ కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమాఖ్య, పంచాయితిఅద్వర్యంలో ప్రపంచ పర్యావరణ ధినోత్సవాన్ని నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 తొలి సారి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి ప్రకటించిందన్నారు. 1974లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగిందన్నారు. భూమికి కల్గుతున్న రకరకాల కాలుష్యాలను తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదించాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి సోలార్ ఫవర్ ఉత్పత్తి పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించుకో వాలన్నారు. వ్యవసాయంలో సాంప్రదాయ పద్దతుల్ని అమలు చేయాలన్నారు. వాతావరణ కాలుష్యం వలన పక్షులు, తెనెటీగల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడివో దాసరి రాంబాబు, ఎజిఎం ఎకె నాగబాబు, మేనెజర్ కామేశ్వరి, ఎపిఎం శ్రీనివాసరెడ్డి, సిసిలు పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, సోమేశ్వరి, ఎకౌంటెంట్ విఓఎలు మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలు బడులలో ఉండాలి



**బాపట్ల. జూన్5, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ కుంటుంబాలలోని బడి ఈడు పిల్లలు బడులలో ఉండాలని, విద్యను పరమావధిగా భావించి ఉన్నత స్థానాల్లో ఉండే విదంగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటి సభ్యులు రాజారాం తెలిపారు. పట్టణంలో ని రాజీవ్ గాంధీ కాలనీలోని వేస ్ట్ పికర్స్ కుంటుంబాల బాల, బాలికల విద్యాభివృద్ధిలో బాగంగా విద్యార్థులకు సోమవారం విద్యార్థులకు అట వస్తువులు, బ్లాక్‌బోర్డులు, , పలకలు పంపిణి కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలలోని పిల్లలు విద్య పరంగా ఎదగాలన్నారు. డ్రాపవుట్ కాకుండా విద్యార్థులను గుర్తించి వారు విద్యకుదూరం కాకుండా ప్రత్యేకంగా లెర్నింగ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వేస్ట్ పికర్స్ కుటుంబాల బాల, బాలికల విద్య కోసం విద్యా చైతన్య ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించి దానిలో భాగంగా విద్యార్థుల కోసం అవుట్‌డో ర్ లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ డిబిఆర్‌సి వంటి స్వచ్చంద సేవా సంస్థలు అణగారిన పిల్లల విద్యాభివృద్దికి ఎంతగానో పాటుపడుతుందన్నారు. డిబిఆర్‌సి డివిజనల్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ధళిత భహుజన కుటుంబాలలోని పిల్లల విద్యకోసం ఇటువంటి కేంద్రాలను ఏరా ్పటు చేయడంలో సంస్థ విశేషంగా కృషి చేస్తుందన్నారు. దళిత భహుజన రిసోర్స్ సెంటర్ సిటి కోఆర్డినేటర్ సరోజిని మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తున్నా వాటిని వినియోగించుకోకుండా చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఇటువంటి అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ ద్వారా విద్యాభివృద్ధిని పెంపోందించుకోవచ్చునన్నారు. అద్దంకి ఏరియా డిబిఆర్‌సి కోఆర్డినేటర్ పి.వీరయ్య మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో చేర్పించే విధంగా తల్లిదండ్రులు స్వచ్చంద సేవా సంస్థలు కలిసి భాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు అట వస్తువులు, పలకలు, బ్లాక్‌బోర్డు, పంపిణిచేశారు.

# లక్ష్యాలను సాధించడానికి అంకితభావంతో సాధన చేయాలి



**బాపట్లరూరల్. జూన్5, ప్రభాతవార్త :** నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులు చిన్ననాటి నుంచే అనునిత్యం అంకితభావంతో సాధన చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం హంటర్ త్వైక్వాండో పతకాలు సాధించిన అకాడమి విద్యార్థులను ప్రతే ్యకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వైక్వాండో అసోసియేషన్ అఫ్ అంధ్రప్రదేశ్ అధ్వర్యంలో విజయనగరం జిల్లా కొత్తవలసలో ఏపిఎన్జీవో భవన్‌లో జరిగిన మూడవ రా ష్ట్ర స్థాయి త్వైక్వాండో సబ్ జూనియర్ విభాగంలో బాపట్ల జిల్లా విద్యార్థులు ఫతకాలు సాదించటం అభినందనీయమన్నారు. త్వైకా ్వండోలో ఫతకాలు సాధించడం అంత సులువైనదికాదన్నారు. కోచ్ అందించిన మెరుగైన శిక్షణతో పాటు విద్యార్థులు కఠోరశ్రమ చేస్తేనే ఉన్నత శిఖరాలనుఅధిరోహించగలరన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా అద్భుతమైన ప్రతిభ కనపర్చి దేశ ప్రతిష్టతను పెంచే విధంగా ప్రదర్శన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాంటర్ త్వైక్వాండో అకాడమి నిరా ్వహాకులు పి.సుబ్రమణ్యం, ఎం సురేష్, శాంతి వరప్రసాద్, జనవిజ్ఞాన వేధిక రాష్ట్ర నాయకులు కొటా వెంకటేశ్వరరెడ్డి, విద్యారి ్థనీ, విద్యార్థులు , తదితరులు పాల్గొంన్నారు.

# 'భాజపా ఎంపిని తక్షణమే అరెస్టు చేయాలి'



**తెనాలి, జూన్ 5, ప్రభాత వార్త :** భారత్ బచావో పిలుపు మేరా భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపచేసిన క్రీడాకారులపై భారత లేజర్ల సమాఖ్య అధ్యక్షులు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌చరణ్‌సింగ్ మహిళా లేజర్లను లైగికంగా వేదిస్తున్నాడని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వద్దకు వెళుతున్న పోలీసులు దారుణంగా అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ ఐతానగర్‌లోని హయ్యర్‌పేట అంబేద్కర్ విగ్రహం వద్ద అందేశ్యామ్ భారత్ బచావో రావూరి శివరామకృష్ణ, కనపర్తి బెన్‌హర్‌బాబు, బి.అగస్టీన్, దాసరి వెంకటేశ్వరరావు, మదిర ప్రసాద్, అందేశాస్త్రి తదితరులు తమ నిరసనను వ్యక్తం చేశారు.

# లోకకల్యాణార్థం పరమేశ్వరుడికి అన్నాభిషేకం: 'ఉప్పల'

**తెనాలి, జూన్ 5, ప్రభాతవార్త :** లోక కళ్యాణార్థం సర్వజన హితం కోరుతూ జేష్ఠ మాసంలో పరమేశ్వరునికి ప్రీతిగా నిర్వహించే అన్నాభిషేక సేవకు ప్రతి భక్తుడు భక్తిమీరా శివపంచాక్షరి స్మరిస్తూ గుప్పెడు బియ్యం సమర్పించడం ద్వారా ఈ విశేష కార్యక్రమంలో భక్తులందరిని భాగస్వాములను చేయాలన్న తమ సంకల్పం నెరవేరుతుందని ఆధ్యాత్మిక వేత్త వుప్పల వరదరాజులు అన్నారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వరదరాజులు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వింధ్యవాసిని సమేత నగరేశ్వరస్వామివారికి ఈనెల 16న శుక్రవారం జేష్ఠమాస విశేష ఫలనిమిత్తం లోక కళ్యాణార్థం అన్నాభిషేక పూజలు విశేషంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను గత నెల 20వ తేది శనివారం నుండి ఈనెల 15వ తేది గురువారం వరకు 27రోజలు పాటు ప్రతి భక్తుడిని కార్యక్రమంలో భాగస్వామిగా చేసేందుకు ప్రతిరోజు గుప్పెడు బియ్యం తీసుకుని 108సార్లు శివపంచాక్షరి మంత్రమైన ఓం నమశివాయ అని జపిస్తూ అలా పోగు చేసిన బియ్యాన్ని స్వామివారి అన్నాభిషేక సేవకు 15వ తేది ఆలయ ప్రాంగణంలో సమర్పించాలనేది సంకల్పమని అన్నారు. 16న అన్నాభిషేక సేవను విశేషంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రచార బోర్లను ఆవిష్కరించారు. బూరెల నరసింహారావు, అన్నవరపు నరసింహారావు, అత్తలూరి నరసింహారావు, మద్దాలి శేషాచలం, తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితులు అరెస్టు

**- డిఎస్పీ బి.జనార్ధనరావు**

**తెనాలి, జూన్ 5, ప్రభాత వార్త :** పాతకక్షల నేపధ్యంలో ఈనెల 1న ఉదయం పాండురంగపేటలో అత్యంత పాశవికంగా హత్యకు గురైన మట్టే ప్రశాంత్ హత్య కేసులో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ బి.జనార్ధనరావు సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. మట్టే ప్రశాంత్ హత్యకు గల కారణాలను వివరిస్తూ మట్టే ప్రశాంత్ తల్లి జయలతకు 2022వ సంవత్సరంలో ఇరుగు పొరుగు వారితో చోటు చేసుకున్న వివాదాల నేపధ్యంలో కేసు నమోదయ్యిందని ఆ కేసులో బాధితులు మట్టే జయలతను, ప్రశాంత్‌ను కేసును రాజీ చేసుకుందామని కోరడంతో ఇరువురి మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుందని, అదే క్రమంలో ప్రశాంత్ అధిక మొత్తంలో డబ్బులు కోరడంతో అవి ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న ప్రత్యర్థులు ప్రశాంత్‌ను తప్పిస్తే తమకు ఇబ్బందులు తొలగుతాయన్న భావనతో దాడికి పాల్పడి హతమార్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. ప్రశాంత్‌పై దాడి చేసిన వారిలో వేల్పూరి వెంకటేశ్వరరావు అలియాస్ నంద, గండికోట సాంబయ్య అలియాస్ యర్ర సాంబయ్య, రెడ్డి ఆదిలక్ష్మీలు ఒక పధకం ప్రకారం హత్యకు పాల్పడినట్లు తెలిపారు. ప్రశాంత్ తల్లి ఇంటిలో లేని సమయం చూసి ప్రశాంత్ ఒంటరిగా ఉండటాన్ని గమనించి ముందుగా అనుకున్న పదకం ప్రకారం పాండురంగపేటలోని మదీనా మోటారు షాప్‌కు ఎదురుగా ఉన్న ఇస్త్రీ బండి దగ్గర ప్రశాంత్‌పై కత్తులతో దాడి చేసి విచక్షణా రహితంగా పొడిచి చంపి పారిపోయారని తెలిపారు. త్రీటౌన్ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది రంజిత్, అంకయ్యలు కేసును దర్యాప్తు చేసి అత్యంత చాకచక్యంగా ఈనెల 4వ తేది సాయంత్రం 4గంటలకు అరెస్టు చేసినట్లు డిఎస్పీ జనార్ధనరావు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తులను, రెండు మోటారు వాహనాలను స్వాధీనపర్చుకున్నట్లు వివరించారు. కేసును అత్యంత చాకచక్యంగా చేదించిన త్రీటౌన్ సిఐ, మరియు సిబ్బందికి డిఎస్పీ అభినందనలు తెలిపారు.



# భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిద్దాం

**మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్**

**తెనాలి, జూన్ 5, ప్రభాత వార్త :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే విషయంలో భాగస్వాములు కావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ పర్యావ రణ దినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం పట్టణంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికడదాం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. వైస్ చైర్మన్ హరిప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణంతో మనిషి జీవితం ముడిపడి ఉందని ఈ విషయాన్ని మరచి పర్యావరణ సమతుల్యం లోపించే విధంగా మనిషి ప్రవర్తించడం వల్ల జరిగే అనర్థాలను గుర్తించాలన్నారు. మేరీలైఫ్ మేరీస్వచ్ఛ షహార్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పంట కాల్వలను శుభ్రం చేశారు. 100మంది మున్సిపల్ వర్కర్లు పంట కాల్వల్లోని చెత్తా చెదారాన్ని తీసివేసి కంపోర్టు యార్డుకు తరలించారు. 35వార్డు కౌన్సిలర్ గొడవర్తి శ్రీసాయి హరేరామ్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.గోపాలరావు, శానిటనీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి.మాధవరావు, శానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.




# హర్షిత రమేష్ ఆధ్వర్యంలో అన్నదానం



**తెనాలి, జూన్ 5, ప్రభాత వార్త :** ఆకలిగొన్న వారికి అన్నం పెట్టయ్యా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవయ్యా అనే సూక్తిని స్పూర్తిగా తీసుకుని హర్షిత మెడికల్స్ అధినేత కంకిపాటి రమేష్ అనేక సామాజిక సేవలను కొనసాగిస్తున్న నేపధ్యంలో సోమవారం రమేష్ కుమార్తె భార్గవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే స్టేషన్ కూడలిలోని శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి సభ్యులు నిర్వాహకులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో అనాదలకు అన్నదాన సేవలను అందించారు. సేవా కార్యక్రమాల్లో తనకు సహకరిస్తున్న మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# మంగళగిరి అంజుమన్ ఎన్నికల్లో పోటీకి మరో ప్యానెల్ సిద్ధం

**-అంజుమన్ మాజీ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్**



**మంగళగిరి, జూన్ 5, ప్రభాతవార్త :** మంగళగిరిలోని అంజుమన్-ఈ-హిమాయతుల్ ఇస్లాం ట్రస్ట్ బోర్డుకు త ్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో మరో నూతన ప్యానల్ ఆవిర్భవించనుంది. ఇప్పటికే ముస్లీం ఫ్రంట్, ముస్లీం యువతరం, ఇస్లామిక్ ఫ్రంట్ 3పార్టీలు ఉండగా ముస్లీం ఫ్రంట్ ముస్లీం యువతరం సంయుక్తంగా పరిపాలన కొనసాగిస్తున్నాయి. ఈ నెలలో నూతన ప్యానెల్ ఆవిర్భావం కానుండటం చర్చనీయాంశంగా మారింది. అంజుమన్ సంస్థలో జరిగే అవినీతి అవకతవకలను బయటపెట్టి ముస్లీం విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా ఈనెల 18న నూతన పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు అంజుమన్ సంస్థ మాజీ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ అన్నారు. ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ట్రస్టు బోర్డు మెంబర్ షేక్ జిలాని అధ్యక్షతన ఆదివారం రాత్రి జామియా మసీదు వద్ద గల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముస్లీంలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, అంజుమన్ సంస్థలో ఆదాయ ఖర్చుల వివరాలు అడిగినందుకు ముస్లీం యువతరం ముస్లీం ఫ్రంట్‌తో ఏకమైందన్నారు. అంజుమన్ సంస్థలోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో తాను సంస్థను ఆదాయం బాటలో నడిపించానని తెలిపారు. ఖర్చయిన మొత్తానికి లెక్కలు చెప్పడం లేదని, బైలా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. అంజుమన్ సంస్థ ఏర్పాటైన తర్వాత ముస్లీం ల సంక్షేమానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. సంస్థలో జరిగే అవినీతి అక్రమాలపై నిలదీసు ్తన్నందుకు తనను పదవి నుంచి తప్పించారని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తామంతా ఈనెల 18న నూతన పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు చెపా ్పరు. త్వరలో జరగబోవు అంజుమన్ ఎన్నికల బరిలో నూతన పార్టీ నిలుస్తుందని ఇస్మాయిల్ చెప్పారు. మెయిన్‌బజార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వచ్చే ఆదాయంతో ముస్లీంల పిల్లలకు ఉచిత విద్యతోపాటు పెళ్ళిళ్ళకు అయ్యే ఖర్చులను అందించడమే లక్ష్యం అని చెప్పారు. ఇది అవినీతికి నిజాయితీకి మధ్య జరుగుతున్న పోరు అని తెలిపారు. జూన్ 18న ఈద్గా షాదిఖానాలో నూతన ప్యానెల్ ఆవిర్భావ సభ జరుగుతుందని అదేరోజు పార్టీ పేరును ప్రకటిస్తామని అన్నారు. కార ్యక్రమంలో అంజుమన్ మాజీ అధ్యక్షులు ఖాదర్‌బాబు, బాబావలి పాల్గొన్నారు.

# జగనన్న మంచి మనస్సుతోనే మార్పు సాధ్యమైంది

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, జూన్ 5 ప్రభాతవార్త :** పేద ప్రజలకు మంచి జరగాలన్న జగనన్న మనస్సు వలనే రాష్ట్రంలో ఎంతో మార్పు జరిగిందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని షాదీఖానా వద్ద రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. క్రోసూరు మండలంలోని 412 ఎకరాలకు సంబంధించిన 346 పట్టాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల చుక్కల భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. పేదల కష్టాలు తెలుసుకొని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. గతంలో బ్యాంక్ లోన్లు కూడా వచ్చేవి కావని అమ్ముకోవడానికి కుదరలేదని కానీ ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంతో రైతులకు ఆ కష్టాలు తీరాయన్నారు. మంచి మనస్సు ఉంటే ఎంత మార్పు తీసుకురావొచ్చో సిఎం జగన్ పాలన చూస్తున్న ప్రజలకు తెలిసిందన్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అధికారంలో ఉంటే ఎన్ని మంచి పనులు జరుగుతున్నాయో చూడాలన్నారు. 22 ఏ నుంచి తొలగించి చుక్కల భూముల సమస్యను రూపాయి ఖర్చు లేకుండా పరిష్కరించడం చాలా మంచి విషయమన్నారు. క్రోసూరు మండలంలో 412 ఎకరాలకు సంబంధించి 346 మందికి పట్టాలు పంపిణీ చేశామన్నారు. క్రోసూరులో 126 ఎకరాలు, గుడిపాడులో 81 ఎకరాలు, ఉయ్యందనలో 68 ఎకరాలు, దొడ్లేరులో 50 ఎకరాలు, 88 తాళ్ళూరులో 48 ఎకరాలు, విప్పర్లలో 28 ఎకరాలు, పీసపాడులో 11 ఎకరాలకు సంబంధించి పట్టాలు పంపిణీ చేశామన్నారు. రైతులకు పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రైతులకు మేలు చేస్తున్న సిఎం జగన్ లాంటి నాయకులకు రైతులు అండగా నిలవాలన్నారు. భూముల రీసర్వే వల్ల చాలా ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. అనంతరం చుక్కల భూముల సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావును మహిళలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.



**జగనన్నకు రుణపడి ఉంటాం : రైతులు**

చుక్కల భూముల సమస్యను పరిష్కరించి పట్టాలు అందజేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు జీవితాంతం రుణపడి ఉంటామని పట్టాలు అందుకున్న రైతులు అన్నారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లాంటి గొప్ప నాయకుడు మళ్ళీ పుడతారా అని అనుకున్నాం. కానీ ఆయన కుమారుడు అంతకంటే గొప్ప పనులు చేస్తున్నారన్నారు. ఇలాంటి నాయకుల వల్ల రైతులు బాగుపడతారని అందరూ సుఖపడతారని చెఆప్పరు. దుర్మార్గులు, దొంగలు, పెత్తందారుల నుంచి పేదలను కాపాడేందుకు జగన్‌మోహన్‌రెడ్డి నాయకుల అవసరం ఎంతో ఉందని చెప్పారు.

## 'పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలి'



**రాజుపాలెం, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపాడాలని నకరికల్లు సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి పి.నీలిమాదేవి అన్నారు. పర్యావరణ పరిరక్షణను పురస్కరించుకొని సోమవారం కొండమోడులోని ముచికుంద మహర్షి ఆశ్రమంలో సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని నీలిమాదేవి సదస్సుకు హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణంలో సమతూల్యత ఏర్పడుతుందన్నారు. సదస్సులో గుండ్లపల్లి బీట్ ఆఫీసర్ గోవిందరాజు, వైకాపా కన్వీనర్ శ్రీనివాసరావు, విలేకరి శంకరరావు, ఆశ్రమ చైర్మన్ పాల్గొన్నారు.

## వైభవంగా నూతన శిలా విగ్రహాల ప్రతిష్ట



**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన శిలా విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆలయంలో శ్రీ సుదర్శన నారసింహస్వామి, రాజ్యలక్ష్మిదేవి, శ్రీవీరాంజనేయస్వామి, ద్వారపాలకుల విగ్రహాలు ప్రతిష్టించనున్నారు. మొదటి రోజైన సోమవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**మాచర్ల, జూన్ 5 ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరూ పర్యావరణ చట్టాలపై అవగాహ కలిగి ఉండాలని మాచర్ల జూనియర్ కోర్టు అదనపు న్యాయమూర్తి శారద అన్నారు. మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యాన సోమవారం మాచర్ల పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహబూబ్, సీనియర్ న్యాయవాది సత్యనారాయణరెడ్డి, రామునాయక్, మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ ఆర్థికసాయం



**గురజాల, జూన్ 5 ప్రభాతవార్తః** పేద విద్యార్థులు ఇరువురికి సోమవారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ తరుపున డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేశారు. మాచవరం మండలం రేగులగడ్డకు చెందిన షేక్ ఇమాంస, గురజాల మండలం పులిపాడుకు చెందిన పరిమి సాహితిలకు ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థికసాయం చేశారు.

## ప్రభుత్వ భూముల్లో దళితులకు పట్టాలివ్వాలి



**గురజాల, జూన్ 5 ప్రభాతవార్తః** మండలంలోని చర్లగుడిపాడు ప్రభుత్వ భూముల్లో దళితులకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటి ఆధ్వర్యాన చర్లగుడిపాడు దళితులు సోమవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ 300 ఎకరాల ప్రభుత్వ భూమిని పూర్వీకుల కాలం నుంచి సాగుచేసుకుంటున్న దళితులకు పట్టాలివ్వాలని డిమండ్ చేశారు. ఆ భూములతో ఎటువంటి సంబంధం లేకపోయినా ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విత్తన పరిశోధన సంస్థ వారు ఈ యేడాది కూడా దున్ని సాగు చేయాలని చూస్తున్నారని, దాన్ని నిరోధించాలని కోరారు. దళితులు ఆ భూముల్లో పంట సాగుచేసుకుంటుంటే దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఏలూరి గోపాలరావు, రవిబాబు, శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఆదాం, మరియదాసు, రాణమ్మ, బంగారమ్మ, ఏసుదానం, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**గురజాల, జూన్ 5 ప్రభాతవార్తః** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం రాత్రి ఎస్ఐ అనంతకృష్ణ దాడి చేసి పట్టుకున్నారు. పట్టణంలోని బ్రహ్మనాయుడు సెంటర్లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మినీ లారీలో రేషన్ బియ్యం తరలిస్తుండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనం మండలంలోని గోగులపాడు నుంచి అంబాపురం మీదుగా పట్టణానికి వచ్చినట్లు ఎస్ఐ చెప్పారు. లారీలో ఉన్న 94 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఫిర్యాదుదారులకు ఉచిత భోజన వసతి అభినందనీయం



**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారులకు ఉచిత భోజన వసతి అభినందనీయమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయ ఆవరణలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ఫిర్యాదుదారులకు పట్టణ ప్రముఖులు ప్రవల్లిక సత్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవల్లిక సత్యం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రతి సోమవారం ఎటువంటి ఆటంకం లేకుండా నిరంతరం నిర్వహించడం సంతోషమన్నారు. అదే విధంగా ఆయనకు సహకరిస్తున్న మిత్రులను ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, కమిటీ కన్వీనర్ ప్రవల్లిక సత్యం, చేగు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్వామిపై జరిగిన దాడి అమానుషం

: జి.వి.ఆంజనేయులు



**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే స్వామిపై జరిగిన దాడి అమానుషమని జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండపి ఎమ్మెల్యే డోలా బాల ఆంజనేయులపై ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందన్నారు. అసెంబ్లీలో ఆయనపై దాడి చేశారని తెలిపారు. అదే విధంగా ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధిపై దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. గతంలో కూడా సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారని, డాక్టర్ సుధాకర్ ఆత్మహత్యకు పాల్పడేటట్లు చేశారన్నారు. అదే విధంగా వరప్రసాద్‌కు గుండు కొట్టించారన్నారు. రాజ్యాంగం పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం గౌరవం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న అహంకార ధోరణి దారుణంగా ఉందన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ తన పద్ధతులను మార్చుకోవాలని జి.వి.ఆంజనేయులు హితవు పలికారు.

## అంతర్‌రాష్ట్ర దొంగలముఠా అరెస్ట్



**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** అంతర్‌రాష్ట్ర దొంగలముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. పిడుగురాళ్ళ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 10వతేదీన రెండు ద్విచక్ర వాహనాలను దొంగల ముఠా అపహరించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. వడ్లమాను శివారెడ్డిపై 58 కేసులు ఉన్నట్లు తెలిపారు. జైలు నుండి వచ్చిన తర్వాత మరో 13 నేరాలకు పాల్పడ్డాడని తెలిపారు. అదే విధంగా పులి అంజిరెడ్డిపై 7 కేసులు ఉండగా మరో 8 నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. దేవరకొండ శ్రీను 14 నేరాలలోనూ, కుంభా పెద్దరోశయ్య 14 కేసుల్లోనూ నిందితులుగా ఉన్నారని తెలిపారు. వారిని గురజాల డిఎస్పీ పల్లపు రాజు ఆదేశాల మేరకు పిడుగురాళ్ళ సి.ఐ. పి.వి.ఆంజనేయులు, ఎస్.ఐ. పఠాన్ రబ్బాని ఆధ్వర్యంలో నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.7 లక్షల విలువైన కారును స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనాలను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. వీరంతా దొంగతనాలకు పాల్పడుతూ నరసరావుపేట సబ్‌జైలుకు పంపించగా అక్కడ ఒకరికొకరు పరిచయమై అందరూ కలిసి ముఠాగా దొంగతనాలు చేశారని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు.

## 11న 6వ తరగతి పరీక్షకు హాల్ టిక్కెట్ల విడుదల

**రొంపిచర్ల, జూన్ 5 ప్రభాతవార్త :** మండలంలోని ఏపి మోడల్‌స్కూల్ అండ్ కళాశాలలో ఈ నెల 11న 6వ తరగతి ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్లు విడుదల చేశామన్నారు. 6వ తరగతి ప్రవేశపరీక్ష రాసే విద్యార్థులకు హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపులలో ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవినాయక్ తెలిపారు.

## రైతులను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన పాలకులు

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** రైతులను ఆర్థిక సంక్షోభంలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు నెట్టాయని సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పాలకులు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై స్థానిక సిపిఐ కార్యాలయంలో రాష్ట్రస్థాయి రైతు సమ్మేళన సమావేశం జరిగింది. సమావేశానికి టి.బాబూరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్రమోడీ ఆర్థిక విధానాలతో దేశం ఒక వైపు, రైతులు మరో వైపు నష్టపోతున్నారని విమర్శించారు. నల్ల చట్టాలను రైతులపై ప్రయోగించడం దారుణమన్నారు. రైతుల నిరంతర పోరాటం వలనే నల్ల చట్టాలు వెనక్కి వెళ్ళాయన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 13,14,15 తేదీలలో పట్టణంలో రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సమ్మేళనం జరుగుతుందన్నారు. జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్, రైతు సంఘం నాయకులు రాము, సి.జె.ప్రతాప్, కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, షేక్.హుస్సేన్, వెంకటేశ్వర్లు, సుభాని, జాన్‌సైదా తదితరులు పాల్గొని మాట్లాడారు. పల్నాడులో నిలిచిపోయిన వరికపూడిశాల ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. కుడి కాలువ పరిధిలో కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## మల్లయోధులను వేధించిన బిజెపి ఎం.పి.పై చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త :** భారతదేశ ఖ్యాతిని నలుమూలల ప్రపంచంలో చాటిచెప్తున్న మహిళా మల్లయోధులను లైంగికంగా వేధించిన బిజెపి ఎం.పి. బ్రెజ్‌భూషణ్‌సింగ్‌ను బిజెపి కాపాడటం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. తక్షణమే అతనిని భారత మల్ల క్రీడా అధ్యక్షునిగా తొలగించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని నాయకులు కె.కృష్ణ, నల్లపాటి రామారావు, ఏడుకొండలు, ఓర్సు శ్రీనివాస్, ప్రసాద్, బ్రహ్మయ్య, జయమ్మ, రామయ్య, స్వరూప్ తదితరులు నాయకత్వం వహించారు. బిజెపి చర్యలను వారు ఖండించారు. భారతదేశాన్ని కాపాడాలని నినాదాలు చేశారు.

## యల్లమంద జెడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** మండలంలోని యల్లమంద జెడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న 1988-1992 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హైస్కూల్ హెచ్‌ఎం హనుమంతరావు హాజరయ్యారు. పాఠశాలలో 7 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు అమెరికా, సింగపూర్, ముంబాయ్ ప్రాంతాల నుండి 90 మంది హాజరు కావడం సంతోషంగా ఉందని అధ్యక్షత వహించిన షేక్.నబిబాజీ తెలియజేశారు. పాఠశాలలో లైబ్రరీ, సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నిర్ణయం తీసుకున్నారు.

## ప్రజలను మోసం చేసేందుకే చంద్రబాబు మేనిఫెస్టో పన్నాగం



**వినుకొండ, జూన్5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలనే కాపీ కొట్టి చంద్రబాబునాయుడు మినీ మ్యానిఫెస్టో పేరుతో మరలా ప్రజలను మోసం చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. సోమవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ 14 ఏళ్ళు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు గతంలో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. ప్రజలకు ఆరు వందల హామీలు ఇచ్చిన చంద్రబాబు పేరు వినగానే గుర్తొచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. సీఎం జగన్ పేరు చెబితే అమ్మఒడి, చేయూత, నాడు, నేడు, విద్యాదీవెన, వసతిదీవెన వంటి అనేక పథకాలు ఈ రోజు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఈ సారి ఎన్నికల్లో తెదేపాకు కనీసం 23 కూడా రావన్నారు. పదేళ్ళ పదవి కాలంలో వినుకొండ పట్టణ ప్రజలకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని మాజీ ఎమ్మెల్యే జీ.వీ విమర్శలు చేయడం, అభివృద్ధికి అడ్డుపడటం సిగ్గు చేటన్నారు. ప్రజలకు ఏమీ చేయలేని ఎమ్మెల్యేగా జీ.వీ గుర్తింపు పొందారని అన్నారు. అంతా గమనిస్తున్న ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో ఎంపిపి వెంకట్రామిరెడ్డి, యార్డు ఛైర్మన్ వెంకటేశ్వర్లుయాదవ్, మాజీ ఛైర్మన్ బాలిరెడ్డి తదితరులు ఉన్నారు.

## అవినీతి,అక్రమ భూకబ్జాల్లో ఎమ్మెల్యే 'బొల్లా' ఘనుడు

: జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవి ఆరోపణ



**వినుకొండ, జూన్5, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారం అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను యధేచ్ఛగా కబ్జాలు చేస్తూ భూ బకాసురుడిగా మారారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. సోమవారం జీ.వీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ మార్కాపురం రోడ్డులోని జాతీయ రహదారి పక్కన ఉన్న సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా, అనధికారికంగా వెంచర్లు వేయడాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాపై దూషణలకు దిగడం దుర్మార్గమన్నారు. అక్కడే ఎమ్మెల్యే కొనుగోలు చేసిన భూమిలో ప్రభుత్వ భూములు ఉన్నాయని ప్రభుత్వం కల్పించిన చుక్కల భూముల రెగ్యులేషన్ అవకాశాన్ని వినియోగించుకొని వందల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. రెవిన్యూ రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూముల కబ్జాలు వ్యాపారులను బెదిరించడంలో ఎమ్మెల్యే బొల్లా ఘనుడన్నారు. అలాగే విఠంరాజుపల్లి వద్ద చౌకబారుగా భూములు కొనుగోలు చేసి వాటి విలువ పెంచుకొనేందుకు అనధికారికంగా రోడ్డు, గిరిజన బాలుర హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. తక్కువ ధరకు కొండ చుట్టూ భూములు కొనుగోలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అమ్మి పేదల ఇళ్ల స్థలాలకు ఇచ్చామంటూ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా భూ అక్రమాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని జీ.వీ డిమాండ్ చేశారు.

## ముండ్రు సుబ్బారావుకు ఘన సన్మానం



**నూజెండ్ల, జూన్5, ప్రభాతవార్త:** మండలంలోని మృత్యుంజయపురం గ్రామంలో గ్రామస్తులు, రైతులు ఏరువాక పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముండ్రు సుబ్బారావును శాలువా, పూలమాలలుతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి అంచలంచెలుగా సుబ్బారావు ఎదిగారు. చిన్న వయస్సులోనే గ్రామానికి సర్పంచ్‌గా పని చేశారు. అలాగే నీటి సంఘం అధ్యక్షునిగా, మండల జెడ్పిటిసిగా ఇలా అనేక పదవుల్లో ఉండి ప్రజలకు, గ్రామస్తులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమించారు. ఆయన సేవలను కొనియాడుతూ గ్రామస్తులందరూ కలిసి ఏరువాక పౌర్ణమి సందర్భంగా సుబ్బారావును సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తన జీవితం ప్రజా సేవకే అంకితమన్నారు. తనపై ఇంతటి అభిమానం చూపుతున్న గ్రామస్తులకు, రైతులకు అనునిత్యం అండగా ఉండి వారి ఉన్నతి మరింతగా దోహదపడతానని సుబ్బారావు పేర్కొన్నారు.

## బ్యాంకు అధికారుల తీరుపై ఎంపిపి మండిపాటు



**నూజెండ్ల, జూన్5, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల యూనియన్ బ్యాంకు శాఖ కార్యాలయంలో బ్యాంకు సిబ్బంది తీరుతో రైతులు, ఖాతాదారులు ఇబ్బందులకు గురౌతున్నారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు కూడా క్యాష్ కౌంటర్ తెరుచుకోలేదు. క్రాప్ లోన్ కట్టేందుకు వెళ్లిన రైతులకు కనీసం వివరాలు చెప్పకుండా ఫీల్డ్ ఆఫీసర్‌ను అడగాలంటూ నిర్లక్ష్య సమాధానాలు చెబుతున్నారు. రైతులు, ఖాతాదారాలు పడుతున్న ఇబ్బందులు గురించి తెలుసుకొన్న మండల ఎంపిపి మేడం జయరామిరెడ్డి హుటాహుటిన బ్యాంకు వద్దకు వెళ్లి మేనేజర్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చారు. సిబ్బంది కొరత ఉండటం వల్లే అసౌకర్యం కలుగుతుందని, క్యాషియర్ క్యాష్ కోసం వినుకొండకు వెళ్లిన సమయంలో కొంత ఇబ్బంది ఏర్పడిందని, క్రాప్ లోన్ వివరాలు ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకుంటారని ఎంపిపికి తెలియజేశారు. అయితే పై సమస్యలను ఎంపిపి బ్యాంకు ఏజీఎం దృష్టికి తీసుకురావాలని ప్ర యత్నించగా ఆయన స్పందించపోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి రైతులకు, ఖాతాదారాలకు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వీరాంజనేయస్వామి పై దాడి హేయం

**సత్తెనపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** కొండేపి దళిత శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయస్వామి పై దాడి హేయమైన చర్య అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు అన్నారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ దళిత నేతలపై వైకాపా కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా స్వామిపై రెండు సార్లు దాడి జరిగిందని, సిఎం జగన్ కనుసన్నల్లోనే ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. దళితులు ప్రజా ప్రతినిధులుగా ఎదగడం సిఎం జగన్‌కు నచ్చదన్నారు.

## అమరలింగేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వహణాధికారిగా వేమూరు గోపి



**అమరావతి, జూన్ 5 ప్రభాతవార్త :** పంచారామ క్షేత్రాలలో ప్రధమమైన బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వరస్వామి ఆలయానికి నూతన కార్య నిర్వహణాధికారిగా వేమూరు గోపి పరిపాలన బాధ్యతలు చేపట్టారు. ఆలయ అధికారికి పూజారులు స్వాగతం పలికి స్వామివారికి అభిషేకాన్ని, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. గతంలో పని చేసిన సునీల్‌కుమార్ బదిలీపై తాడేపల్లి వెళ్ళారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి పాటుపడతానని, భక్తులకు మెరుగైన సేవలు అందిస్తానని నూతన ఈవో వేమూరు గోపి తెలియజేశారు.

## రమణారెడ్డిపై దాడి పిరికిపంద చర్య



**పెదకూరపాడు, జూన్ 5 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డిపై దుండగులు చేసిన దాడి పిరికిపంద చర్య అని ఆ పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. వైకాపా అరాచకాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న రమణారెడ్డిపై దాడిలో సిఎం జగన్ ప్రమేయం ఉందన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే ఇలాంటి దాడులే చేస్తారా అని అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో కూడా యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ పై కూడా కోడిగుడ్లతో వైకాపా నాయకులు దాడి చేసి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పటికైనా వైకాపా ఇంటి దుర్మార్గపు చర్యలు ఆపకుంటే రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెదేపా అధికారంలోకి రాగానే అందరి లెక్కలు సరి చేస్తామని గంగాధర్ హెచ్చరించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

### శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ జీఎం సైదిరెడ్డి



**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ పి సైదిరెడ్డి అన్నారు. సోమవారం శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణాన్ని రక్షించుకోవచ్చన్నారు. చెట్ల నుంచి వచ్చే ఆక్సిజన్ ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. కర్మాగారం, కాలనీలో ఉన్న పరిసరాల్లో సిబ్బంది, కార్మికులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ రాజేంద్రప్రసాద్, డీజీఎం పీవీ రవికుమార్, ఏజీఎం బాలమురళీకృష్ణ, సీఎస్‌వో లింగమూర్తి, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు



**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** కారంపూడి తహసీల్దార్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వేడుకలు అటవీశాఖ ఆధ్వర్యాన సోమవారం ఘనంగా జరిగాయి. పర్యావరణాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు మొక్కలు నాటుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మానవ ఆరోగ్యానికి పర్యావరణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మొక్కలు పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీ సుధానవంతి, సర్వేయర్ సులేమాన్‌ఖాన్, అటవీ శాఖ సిబ్బంది షేక్ అమీర్ జానీబాషా, లక్ష్మానాయక్, వీఆర్వో కృష్ణ ప్రసాద్, చింతపల్లి సర్పంచ్ ఉన్నం శ్రీను, మక్కెన సింహాచలం, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ సేవాదళ్ సేవలు అభినందనీయం



**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాల్లో వాసవి సేవాదళ్ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన కారంపూడిలోని గాంధీబొమ్మ సెంటర్లో ఉన్న శ్రీఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద గరె కళ్యాణ్ సంతోష్‌కుమార్, శశికుమార్ ఆర్ వర్ధంతి సందర్భంగా 400 మందికి పులిహోర, పెరుగన్నం, రవ్వకేసరిని వారి కుటుంబసభ్యులు గరె రామారావు, సూరె వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా దళ్ అధ్యక్షుడు బచిరెడ్డి రామారావు, మామిడిశెట్టి నరసింహారావు, గురవయ్య, సముద్రాల సాయి, ఊటుకూరి రాము, ఈతకూరి గోపి, చిన్ని శివాజీ, కొలపాటి బిజ్జాలు, జొన్నలగడ్డ సాయి, కొమ్మూరి కిషోర్, సూరె బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా దోస్త్ వాహనానికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

**గురజాల, జూన్ 5 ప్రభాతవార్త:** మండలంలోని పులిపాడుకు చెందిన బత్తుల పిచ్చయ్య తన ఇంటి ముందు ఆదివారం అర్ధరాత్రి తన మహీంద్రా దోస్త్ వాహనాన్ని ఉంచాడు. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఆ వాహనంపై పెట్రోలు పోసి నిప్పంటించారు. దీనిపై బాధితుడు గురజాల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## నాగేశ్వరరావుపురంతండాలో డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు



**మాచవరం, జూన్ 5 ప్రభాతవార్త:** మండలంలోని నాగేశ్వరరావుపురంతండాలో సోమవారం డ్వాక్రా మహిళలకు పల్నాడు గిరిజన ఉద్యోగుల ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ డ్వాక్రా సంఘ మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శివాయాదవ్, ఎంపీటీసీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో సీనియర్లకు దక్కని గౌరవం

### ఆర్భాటాలేగానీ ప్రజల్లోకి వెళ్లని వైనం - దూసుకుపోతున్న వైసీపీ

**కారంపూడి, జూన్ 5 ప్రభాతవార్త:** ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి మాచర్ల నియోజకవర్గం కంచుకోటగా ఉండేది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలుగా నిమ్మగడ్డ శివరామప్రసాద్, జూలకంటి దుర్గాంభ, కుర్రి పున్నారెడ్డిలు విజయం సాధించారు. గ్రామస్థాయి, మండలస్థాయి నాయకులను కలుపుకొనిపోయి పార్టీ అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సహకరించే వారు. నేడు నియోజకవర్గంలో ఆ పరిస్థితి కనపడడం లేదు. పార్టీ సీనియర్ నాయకులు పక్కనబెట్టి యువ నాయకులే ముందుంటున్నారు. నియోజకవర్గంలోని తిరుగులేని నాయకులుగా నిమ్మగడ్డ శివరామప్రసాద్, చిరుమామిళ్ల కృష్ణయ్య, నిమ్మగడ్డ వాసు, కొంగర లక్ష్మీనారాయణలు ఉన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ నేతలు చర్చించుకొని భవిష్యత్తు కార్యచరణకు రంగం సిద్ధం చేసే వారు. నియోజకవర్గంపై కొందరు నాయకులు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఫిర్యాదు చేశారు. పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీనారాయణ, వాసు, కృష్ణయ్యలను పార్టీ నుంచి చంద్రబాబునాయుడు పక్కనబెట్టారు. కొంత కాలం గడిచిన తరువాత నియోజకవర్గంలోని కారంపూడిలో చంద్రబాబునాయుడు బహిరంగ సభను ఏర్పాటు చేశారు. మరలా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో నియోజకవర్గంలో అసమ్మతి మొదలైంది. 2009లో జరిగిన ఎన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీని స్థాపించడంతో ఎమ్మెల్యే పీఆర్కే.. జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. వైసీపీ పార్టీ తరుపున మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో కూడా ఐదోసారి విజయం సాదించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న జూలకంటి బ్రహ్మారెడ్డి కుటుంబం తొలి నుంచే రాజకీయ కుటుంబం. తన తండ్రి జూలకంటి నాగిరెడ్డి, తల్లి దుర్గాంభలు ఎమ్మెల్యేగా కొనసాగారు. ఈసారి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బ్రహ్మారెడ్డిని రంగంలోకి దించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతూ నాయకులను కలుపుకొని పోతున్నారే తప్ప పార్టీలో సీనియర్లుగా ఉన్న వారిని గుర్తించడం లేదని తెలుస్తోంది. టీడీపీ ఏర్పాటు చేసిన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం కూడా నియోజకవర్గంలో సజావుగా జరగలేదు. పార్టీ కార్యక్రమాలు చేస్తున్నారే తప్ప ప్రజల్లోకి వెళ్లడం లేదని తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు వారి అనుచరులను కలుపుకొని పోయి పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తేనే గానీ భవిష్యత్తు ఉంటుందని సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## పర్యావరణ పరిరక్షకు కృషి చేద్దాం



**దుర్గి, జూన్ 5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. మానవ ఆరోగ్యానికి పర్యావరణం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని కోరారు. చెట్ల పెంపకం వలన ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈపిఆర్‌డి గుప్తా, ఎపివో వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కార్యాలయ, యన్ఆర్ఈజియస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమస్యలు పెరిగిపోయాయి

### : డాక్టర్ అరవింద్‌బాబు



**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో నియోజకవర్గంలో సమస్యలు పెరిగిపోయాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు క్రిందిస్థాయి అధికారులు పని చేయడం లేదన్నారు. పట్టణంలో శానిటేషన్ సక్రమంగా లేదన్నారు. రాజీవ్ గృహకల్ప వద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. లింగంగుంట్ల పీర్ల మాన్యంలో వైకాపా జిల్లా కార్యాలయాన్ని నిర్మిస్తున్నారని తెలిపారు. అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ములకలూరు గ్రామంలో వితంతు మహిళకు మూడేళ్ళ నుండి పింఛన్ రావడం లేదన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులను ఆదుకోవాలని అధికారులను డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా కోరారు.

## పలు కుటుంబాలకు డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**రొంపిచర్ల, జూన్ 5 ప్రభాతవార్త :** అనారోగ్యంతో మృతిచెందిన టిడిపి కార్యకర్త కొమ్ముల బాబూరావు మృతదేహానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబూరావు మృతి సమాచారాన్ని తెలుసుకొని పాలపాడు గ్రామానికి వెళ్ళి డాక్టర్ అరవింద్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు పులిమి రామిరెడ్డి, లింగయ్య, రమేష్ ఉన్నారు. అదే విధంగా రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామానికి చెందిన లింగాల చిన్నబ్రహ్మయ్య సోమవారం మృతిచెందారు. ఆయన భౌతికకాయానికి డాక్టర్ అరవింద్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు కడియం కోటి సుబ్బారావు, కాశయ్య ఉన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నరసరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త :**

**పురపాలక సంఘం ఆధ్వర్యంలో...**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఇన్‌చార్జి కమిషనర్ ఓలేటి శ్రీనివాసరావు ర్యాలీని ప్రారంభించారు. పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలన్నారు. క్లాత్ బ్యాగులు వంటివి ఉపయోగించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలందరూ సహకరించాలని ఇన్‌చార్జి కమిషనర్ ఓలేటి శ్రీనివాసరావు కోరారు.

**శాఖా గ్రంథాలయంలో...**పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో స్వర్ణ చిన్నరామిరెడ్డి, షేక్.అబ్దుల్ రహీం, గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏపీ మధుకుమార్ పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

**జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో...**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శోభన్‌బాబు, హెచ్ఓడి ఫణిసుష్మ, గంగాధర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.పి.రాజు, కె.విమలకుమార్, కె.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. పర్యావరణం దెబ్బతింటే వాతావరణం సమతూల్యత దెబ్బతింటుందని వారు తెలిపారు.

**ఎన్ఈసి కళాశాలలో...**నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలను నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సాధించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ ఐ.శ్రీధర్ పాల్గొన్నారు.

**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో...**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు సొలార్ పవర్ ఉత్పత్తిని ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వినతి

**నకరికల్లు, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ మేరకు డిసివో నాగ శ్రీనివాస్‌కి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ 1వతేదీన వేతన బకాయిలు ఇవ్వాలన్నారు. డిసిసిబి ఉద్యోగుల మాదిరిగానే సిపిసిఎస్ ఉద్యోగులకు కూడా డిఏ చెల్లించాలన్నారు. గ్రాడ్యుటీ రూ.10 లక్షల వరకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఇతర సమస్యలను సైతం పెద్ద మనస్సుతో పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి నాయకులు పొలిమేర వెంకటరెడ్డి, డి.కోటేశ్వరరావు, తోక కోటేశ్వరరావు, కంచు శ్రీనివాసరావు, రామాంజనేయులు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ప్రేమిస్తూ..పర్యావరణాన్ని రక్షిస్తూ..ముందుకు సాగాలి

**యడ్లపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రకృతిలో మనం భాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుందని, మనిషికి మాత్రమే సొంతం అనుకుంటే మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు ఉన్న




ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని, ప్రకృతిని ప్రేమిస్తూ..పర్యావరణాన్ని రక్షిస్తూ..ముందుకు సాగితే, ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుందని, ఇది మనందరికి తెలిసిన విషయమే అయినా మనం మాత్రం మాటలకే పరిమితం చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసంగించి అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞనిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన పర్యావరణ దినోత్సవ సందేశాన్ని గ్రామస్తులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తోలకాలను నిలుపుదల చేయాలని వినతి

**యడ్లపాడు, జూన్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైదవోలు గ్రామంలోని చెరువునుండి అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని నిలుపుదల చేయాలంటూ సోమవారం తహశీల్దార్ వి నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేయటం జరగింది. ఈ సందర్భంగా గ్రామఉపసర్పంచ్ ఇర్ల వెంకట అశోక్‌కుమార్, నక్కా పోతురాజు, వెంకట శివరామయ్యలు వివరిస్తూ గ్రామానికి చెందిన చెరువులో ఉన్న మట్టిని గ్రామంలోని కొందరి రైతుల పొలాలకు తోలుకొను నిమిత్తం సంబంధిత ఇరిగేషన్ అధికారుల నుండి అనుమతులు తెచ్చి వారికి తోలకుండా మట్టిని అక్రమంగా బయటి వ్యక్తులకు అమ్ముకొంటున్నారని, కావున దీనిపై అధికారులు విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరటమైందన్నారు.

## కళామందిర్ సెంటర్ వద్ద మంచినీటి పైప్ పనులను పరిశీలన



**చిలకలూరిపేటటౌన్, జూన్5, ప్రభాతవార్త:** పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద గడియారస్థంభం రోడ్డులో మంచినీటి పైప్‌లైన్ లీకులకు సంబందించి 13లక్షలతో కొత్తపైప్ లైన్ల నిర్మాణపు పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, మున్సిపల్ ఎఈలు జ్యోతి, సిహెచ్ శ్రీనివాస్, సచివాలయపు సిబ్బంది పరిశీలించారు.

## ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జూన్ 5, ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం లాలాపేట శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం దేవస్థానం అర్చకులు ప్రసాద్ మురళీ చంద్రకుమార్ శ్రీనివాసాచార్యులచే నిత్యపూజలు అనంతరం స్వామివారికి వసంతోత్సవం, చక్రస్నానం అనంతరం పూర్ణాహుతి అశేషమైన భక్తుల భక్తిప్రపత్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జయప్రకాష్‌రెడ్డి కార్యనిర్వహణాధికారి, దివి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ రాత్రి 7గంటలకు ధ్వజావరోహణ మూగబలి జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలకమండలి సభ్యులు, దాతలు అశేష భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు విశాలాక్షి, వెంకటజ్యోతి, నరేష్‌కుమార్, రామకోటేశ్వరరావు, వెంకటరత్నం, శ్రీనివాసులు, అనిత, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు మాజీమంత్రి ప్రత్తిపాటి శుభాకాంక్షలు



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వతేదీ నుండి 17వ తేదీవరకు చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రంనుంచి మక్కా మసీదులో పవిత్ర ప్రార్ధనలకు ముస్లిం సోదరులు బయలుదేరుతున్నారని, వారు మక్కాలో జరిగే హజ్ ఆరాధనను భక్తిశ్రద్ధలతో ఆస్వాదించాలని, రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వం, ప్రజల మద్య సామరస్యం నెలకొనాలని హజ్ ఆరాధనలో ప్రార్ధించాలని హజ్ యాత్రికులను కోరారు. నియోజకవర్గ ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని అన్నారు. అదేవిధంగా ముస్లిం యాత్రికులకు హజ్ యాత్రలో ఎక్కడా అసౌకర్యం కలగకుండా రా ష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లింల సం క్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందని, గత టిడిపి ప్రభుత్వ హయంలో రంజాన్‌తోఫా, దుల్హన్, విదేశీ విద్య, చిరువ్యాపారం చేసుకోవడానికి దుకాన్-మకాన్ పథకం అమలుచేసిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటిని రద్దు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధికారంలోకి వచ్చినతరువాత ఇస్లామిక్ బ్యాంక్ ఎర్పాటు చేసి పేద ముస్లింలకు ఆర్ధికంగా చేయూతనిస్తామని ప్రత్తిపాటి తెలిపారు.

## ఆపన్నుల ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా జరుగుచున్న అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గడియారస్థంభం సెంటర్‌లో 400 మందికి మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా టిడిపి నాయకులు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు జరుగుమల్లి చిన్నయ్య టిడిపి సీనియర్ నాయకులు రవింద్ర, పట్టణ ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి మాణిక్యారావులు మాట్లాడుతూ ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా అన్న మొబైల్ క్యాంటిన్ నుండి ప్రతిరోజు ఎంతోమంది పేదలకు రుచికరమైన వివిధరకాల వంటకాలతో కడుపునింపుతున్నారని అన్నారు. పేదల పెన్నిదిగా ప్రత్తిపాటి తన సేవలు అందిస్తున్నారని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూనిట్ ఇన్‌చార్జి కెబి రోడ్ మస్తాన్‌వలి, మిద్దిలి పూర్ణసింగ్, అద్దంకి ఉదయ్ శంకర్‌సింగ్, ఖరీం తదితర నాయకులు పాల్గొన్నారు.

## 250మంది ఒంటరి మహిళలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అసిస్ట్ కార్యాలయంలో 250మంది ఒంటరి మహిళలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు మాట్లాడుతూ కెఎన్‌ఏ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 12 నెలల పాటు ప్రతి నెల నిత్యావసర వస్తువులు 250 మందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణ హరీష్, జాష్టి విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 52 మందికి ఆర్ధిక సహాయం



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామంలో ఆర్ధిక మరియు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యలో సోమవారం 52మందికి ఒక్కొక్కరికి రూ10 వేల వంతున రూ5లక్షల 20వేలను ట్రస్ట సిఈఓ గోనుగుంట్ల శివ అందచేశారు. అదేవిధంగా గ్రామంలోని పోలేరమ్మ దేవస్థానానికి లక్ష రూపాయిలు ఆర్ధిక సహాయాన్ని దేవస్థాన కమిటిసభ్యులకు సిఈఓ గోనుగుంట్ల శివ అందచేశారు. ఈ కార్య క్రమాలలో టిడిపి నాయకులు కొండ్రగుంట్ల శ్రీనివాసరావు, కట్టావేణు, షేక్ రజాన్, దొప్పలపూడి రాజేష్, బొంతా దాసు, కట్టా సురేష్, కె జగదీష్, జాఫర్‌ఖాన్, సలాం, బాలయ , హనుమంతురావు, రామకృష్ణ, రమేష్, గౌస్, సిద్దయ్య, బాజీ, విజయ్, శ్రీనివాసరావు, సుభాని, పావులూరి శ్రీనివాసరావు, కుర్రా అప్పారావు, దగ్గుమల్లి కోటేశ్వరారవులు పాల్గొన్నారు.

## వేదస్కూల్ ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** పట్టణంలోని వేదస్కూల్‌కు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మే26నుండి జూన్ 4వ తేదివరకు జరిగిన ఎటిసి క్యాంపుకు



హాజరయ్యారు. ఈ క్యాంపునకు వివిధ విద్యాలయాలనుంచి షుమారు వెయ్యిమంది క్యాడెట్స్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా వేద ఎన్‌సిసి క్యాడెట్స్ వివిధ విభాగాలలో జరిగిన పోటీలలో అత్యున్నత ప్రతిభను కనపరిచిన డెల్టా గ్రూప్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. కాగా సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విద్యార్థులను పాఠశాల డైరక్టర్ ఎస్ పెర్సీ స్వరూప అభినందించారు. పాఠవాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ పట్టుదలను, ఆత్మవిశ్వాసాన్ని, దేశభక్తిని పెంపొందించేది ఎన్‌సిసి అని, అంతేగాక శారీరక ధారుడ్యాన్ని పెంచి ఆరోగ్యవంతులుగా చేస్తుందని తెలియచేస్తూ క్యాడెట్స్‌ను అభినందించారు. అదేవిధంగా వారి కేర్‌టేకర్ అయిన వేదాంతం పార్ధసారధిని కూడా సత్యదీప్తి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి వాణీ, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్ ఎన్‌సిసి కేడెట్స్‌కు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## నరసరావుపేటలో జరిగే రైతు సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, పల్నాడుజిల్లా రైతుసంఘం అధ్యక్షులు తాళ్లూరి బాబూరావులు ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 13,14,15వ తేదీలలో నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీ ఆడిటోరియంలో జరిగే రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా దానికి సంబందించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర రామమోహన కొండలరావు, సిపిఐ పట్టణ కార ్యదర్శి పేలూరి రామారావు, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో పఠాన్ చినసత్తార్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 4 సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ



**చిలకలూరిపేట, జూన్5, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్ధం పఠాన్ చినసత్తార్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 4 సీలింగ్ ఫ్యాన్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆధినేత, పఠాన్ జుయలరీస్ అధినేత పఠాన్ యూసప్, ఆర్‌టిసి డిపో మేనేజర్ రాంబాబు, సూపరింటెంట్ సాయిరాం, బాపూజి చారిటబుల్ ట్రస్ట చైర్మన్ మురికిపూడి ప్రసాద్, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే!

## దర్యాప్తునకు ఇప్పుడు అదే పెద్ద 'క్లూ'

**బాలాసోర్, జూన్5:** ఒడిశాలోని బాలాసోర్‌లో మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంతో తీవ్ర విషాదం సంభవించింది. దాదాపు 300 మంది మృతికి కారణమైన ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్ గుణనిధి మొహంతి చెప్పిన మాటలు కీలకంగా మారాయి. సిగ్నల్ గ్రీన్‌గా ఉంది. 'మొహంతి అన్నమాట అది.' దీని ఆధారంగా విచారణాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిపక్షాలు, వివిధ వర్గాల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్న వేళ ఈ ప్రమాదంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు సిఫారసు చేసినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తెలిపారు. లోకోపైలట్ మొహంతి మాటలను దర్యాప్తులో పెద్ద క్లూగా భావించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు లైన్‌క్లియర్ చేసేందుకు గూడ్స్‌రైలును లూప్‌లైన్‌లో నిలిపి ఉంచారు. ఆ తర్వాత లూప్‌లైన్‌లోకి ప్రవేశించడానికి కోరమాండ్ ఎక్స్‌ప్రెస్ గ్రీన్ సిగ్నల్ పొందిందని ప్రాథమిక పరిశోధనలు వెల్లడించాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు అప్ మెయిన్ లైన్‌లోకి ప్రవేశించడానికి తొలుత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ కాసేపటికి ఆ సిగ్నల్ తీసేశారు. ఆ తర్వాత రైలు లూప్‌లైన్‌లోకి ప్రవేశించింది. అక్కడ ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. దీంతో ఘోరప్రమాదం చోటు చేసుకుంది అని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. గ్రీన్‌సిగ్నల్ అంటే లోకోపైలట్‌కు తన ముందున్న మార్గం అన్ని విధాలుగా క్లియర్‌గా ఉందని సంకేతం ఇవ్వడం. ఆ మార్గంలో అనుమతించిన గరిష్ట వేగంతో అతడు ముందుకు వెళ్లగలడు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదనికి గురైన మార్గంలో అనుమతించిన గరిష్ట వేలం 130 కెఎంపిహెచ్. ప్రమాద సమయంలో ఆ రైలు 128 కెఎంపిహెచ్ వేగంతో ఉన్నట్లు తేలింది అని రైల్వే బోర్డులోని ముఖ్య అధికారులు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సందీప్ మాథుర్, ఆపరేషన్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యుడు జయవర్మ సిన్హా తెలిపారు. పాయింట్ మిషన్, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో వైఫల్యాలే ప్రమాదానికి మూల కారణమని గుర్తించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇండియన్ రైల్వేలో వినియోగిస్తున్న ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సురక్షితమైన విధంగా భావిస్తున్నారు. పాయింట్ ట్రాక్షన్‌యూనిట్, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సిగ్నల్‌తో కనెక్ట్ చేయడం ద్వారా రైలు కదలిక స్పష్టంగా ఉండేలా రైలును స్టేషన్ నుంచి బయటకు నడిపించడానికి ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఇంటర్‌లాకింగ్ విధానాన్ని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. 1.ఎలక్ట్రానిక్ విధానంలో కంప్యూటర్ ఆధారంగా ఇంటర్‌లాకింగ్. 2.నాన్ ఎలక్ట్రానిక్ విధానంలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారు. ముందున్న ట్రాక్ ఖాళీగా ఉందా? లేదా మరేదైనా రైలు ఉందా అనేది తొలుత నిర్ధారించాలి. అటుగా వచ్చే రైలును నేరుగా అదే లైన్‌లో అనుమతించాలా? లూప్‌లైన్‌లోకి మళ్లించాలా? అనేది నిర్ధారించి తదనుగుణంగా ఇంటర్‌లాకింగ్ చేస్తారు. పాయింట్ నేరుగా చూపిస్తున్నప్పుడు ముందున్న ట్రాక్‌కు సిగ్నల్ ఆకుపచ్చగా ఉంటుంది. వచ్చే రైలును లూప్‌లైన్‌లోకి చూపిస్తూ ఆ మార్గం క్లియర్‌గా ఉంటే సిగ్నల్ పసుపురంగులో ఉంటుంది అని రైల్వే అధికారులు వివరించారు. బాలాసోర్ రైలు ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవడం అభియోగాలను ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేపట్టనుంది. ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి పాల్పడిన రైల్వే ఉద్యోగులు ఎవరనేది తేలాల్సి ఉంది. దర్యాప్తులో ఆ విషయం బయటపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్న వేళ అన్ని కోణాల్లో కేసు విచారించనున్నారు.



# విమానాన్ని వెంబడించిన ఫైటర్‌జెట్

**వాషింగ్టన్, జూన్5:** అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఓ చిన్న విమానం తీవ్ర కలకలం సృష్టించింది. అనుమానాస్పదంగా కనిపించిన ఆ విమానాన్ని ఎఫ్ 16 యుద్ధ విమానం వెంబడించింది. అయితే ఈ ఫైటర్ జెట్ అత్యంత వేగంగా జనావాసాలపై నుంచి ప్రయాణించడంతో భారీ స్థాయిలో శబ్దాలు వినిపించాయి. దీంతో వాషింగ్టన్ ప్రజలు హడలిపోయారు. అసలేం జరిగిందంటే అమెరికా కాలమాన ప్రకారం టెన్నిసీ నగరంలోని ఎలిజబెత్‌టౌన్ నుంచి ఓ బిజినెస్ జెట్ టేకాఫ్ అయింది. లాంగ్ ఐలాండ్‌లోని మెక్‌ఆర్థర్ ఎయిర్‌పోర్టుకు వెళుతున్న ఆ బిజినెస్ జెట్ అనూహ్యంగా తన దిశను మార్చుకుంది. లాంగ్ ఐలాండ్ గగనతలంలో కొంతసేపు చక్కర్లు కొట్టి ఆ విమానం ఆ తర్వాత ఉన్నట్లుండి వాషింగ్టన్ గగనతలంలోకి ప్రవేశించింది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన యూఎస్ క్యాపిటల్, వైట్‌హౌస్ మీదుగా తిరగడంతో వెంటనే మిలిటరీ అప్రమత్తమై ఆ బిజినెస్ జెట్ ఫైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించింది. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ విమానాన్ని ఎఫ్16 యుద్ధ విమానం వెంబడించింది. సాధారణంగా జనసముదాయాల్లో యుద్ధ విమానాలు నిర్ణీత వేగంతో మాత్రమే ప్రయాణిస్తాయి. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఫైటర్‌జెట్‌లు సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించేందుకు కూడా అనుమతి ఉంటుంది. బిజినెస్ జెట్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎఫ్16 అత్యంత వేగంతో గాల్లోకి ఎగరాల్సి వచ్చింది. దీంతో భారీ స్థాయిలో శబ్దాలు వినిపించాయి. వాషింగ్టన్‌తో పాటు, వర్జీనియా, మేరీలాండ్ వరకు ఈ శబ్దాలు రావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అంతేగాక బిజినెస్ జెట్ ఫైలట్ దృష్టికి తీసుకెళ్లేందుకు యుద్ధ విమానం నుంచి మంటలను కూడా విడుదల చేశారు. ఇవి చూసిన ప్రజలు అప్రమత్తమై ఇళ్లలోకి వెళ్లిపోయారు. అయితే కొంతసేపు వాషింగ్టన్‌లో ప్రయాణించిన ఆ బిజినెస్ విమానం వర్జీనియాలోని ఓ అటవీప్రాంతంలో కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. అత్యంత ఎత్తులో ప్రయాణిస్తున్న ఆ విమానం అమాంతం కూలినట్లు తెలుస్తోంది. నిమిషానికి 30 వేల అడుగుల కిందకు వచ్చి విమానం కూలిందని ఫైట్ ట్రాకింగ్ సైట్లు వెల్లడించాయి. ఈ విమానం ఫ్లోరిడాలోని ఎన్‌కోర్ మోటార్స్ అనే కంపెనీ పేరిట రిజిస్టర్ అయింది. ఈ కంపెనీ యజమాని జార్ రాంపెల్ స్పందిస్తూ ఆ విమానంలో తన కుమార్తె, రెండేళ్ల మనవరాలు, ఆయా, ఫైలట్ ఉన్నట్లు తెలిపారు. తనను చూడటానికి వచ్చి ఆ తర్వాత వారంతా ఆ విమానంలో ఇంటికి తిరుగుప్రయాణమైనట్లు చెప్పారు. అయితే ఘటనాస్థలంలో ఏ ఒక్కరూ ప్రాణాలతో కనిపించలేదని వర్జీనియా పోలీసులు వెల్లడించారు. యుద్ధ విమానం బిజినెస్ జెట్‌ను వెంబడించిన సమయంలో అధ్యక్షుడు బైడెన్ జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద గోల్ఫ్ ఆడుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఘటన కారణంగా ఆయన షెడ్యూల్ ఏ మాత్రం ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఘటన గురించి బైడెన్‌కు వివరించినట్లు వెల్లడించారు.



# 69 కోట్లకు చేరుకున్న వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో ప్రమాదకారిగా మారుతున్న ఈవైరస్ మరిన్ని దేశాలకు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.99 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.87 లక్షలమంది చనిపోయారు. మరో 37,753 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.7 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5719 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 16.34 లక్షలమంది చనిపోయారు. మరో 6031 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 24.32 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 15.46లక్షలమంది చనిపోయారు. మరో 15,248 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి సీరియస్‌కాగా రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా 9,05,881 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,778 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,494 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

# గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీకి యావజ్జీవ కారాగార శిక్ష

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉత్తరప్రదేశ్‌లో 32 యేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీని వారణాసి కోర్టు దోషిగా తేల్చింది. అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. అంతేకాకుండా రూ.1 లక్ష జరిమానా విధించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్సారీ 1991లో ఓ కాంగ్రెస్ లీడర్‌ని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అప్పుడప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న అన్సారీ, 1991, ఆగస్టు 3న మాజీ ఎమ్మెల్యే అజయ్ రాయ్ సోదరుడు అవదేశ్ రాయ్‌ను అతడి ఇంటి ముందే కాల్చి చంపాడు. ఈ కేసులో అన్సారీతో పాటు భీమ్ ససింగ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ కలీమ్, మరో ఇద్దర్నీ నిందితులుగా చేర్చారు. దీనిపై మే 19న తుది విచారణ చేపట్టిన వారణాసి ఎంపీ ఎమ్మెల్యే కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరో హత్య కేసులో అన్సారీ ప్రస్తుతం 10 యేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. కాంగ్రెస్ నేత హత్య తర్వాత కేసు దర్యాప్తును అక్కడి ప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. కేసు విచారణ దశలో ఉండగా, జూన్ 2022లో కేసుకు సంబంధించిన డైరీ మాయమవ్వడం అప్పట్లో చర్చనీయాంశమైంది. దీంతో డైరీ జిరాక్స్‌ల సాయంతో విచారణ కొనసాగించారు. జిరాక్స్ పేపర్ల ఆధారంగా ఓ కేసులో తీర్పు చెప్పడం ఇదే తొలిసారి. ముఖ్తార్ అన్సారీ 1996, 2002, 2007, 2012, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. చివరి మూడు విజయాలు అతడు జైల్లో ఉండగా సాధించినవు. 61 క్రిమినల్ కేసుల్లో అన్సారీ నిందితుడు. తాజా శిక్ష అతడికి ఐదోది. మరో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి ఎమ్మెల్యే కృష్ణేందురాయ్ హత్య కేసులో కూడా అన్సారీ నిందితుడు కావడం విశేషం. అన్సారీ తాత డా.ముఖ్తార్ అహ్మద్ అన్సారీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా విధులు నిర్వహించారు.



# నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవనసాఫల్య పురస్కారం



బీహార్ అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్యపురస్కారం అందచేస్తున్న వైశాలి కలెక్టర్ జిల్లామేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా. చిత్రంలో ముఃయాసంఘ్ ఛైర్మన్ మంజేలాల్‌రాయ్ కూడా ఉన్నారు.

**పాట్నా, జూన్ 5:** రాష్ట్రంలోని వైశాలి ప్రాంతంలో రైతుల పంటపొలాలనుధ్వంసంచేస్తున్న పదివేల నీల్‌గాయ్ గ(బ్లూబుల్)లను మట్టుబెట్టినందుకుగాను అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. వైశాలిజిల్లా ముఃయా సంఘ్ ఈ పురస్కారాన్ని ప్రధానంచేసింది. ఈ చర్యవల్ల రాష్ట్రంలో వేలాదిమంది వ్యవసాయ రైతులకు ఎంతోమేలు జరిగిందని ముఃయాసంఘ్ అధ్యక్షుడు మంజేలాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అటవీ జంతువుల కారణంగా పంటనష్టాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి అడవి దున్నలు, కోతులు, కొండముచ్చులు, పందులు, ఏనుగులు వంటి వాటివల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టంజరుగుతోంది. వీటిపై నిత్యం రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నా జంతునిషేధ చట్టం వల్ల వీటిని కట్టడిచేయలేకపోతున్నారు. బీహార్‌లో అయితే నీల్‌గాయ్‌లు(బ్లూబుల్) పదేపదే మొక్కజొన్న పంటలకు అపారనష్టం కలుగచేస్తున్నాయి. రాష్ట్రంలోని వైశాలి జిల్లాలోను, మాధేపుర ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న పంటపొలాల్లోకి చొచ్చుకువచ్చి పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై జిల్లా అధికారులకు పదేపదే ఫిర్యాదులుచేయడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో నిష్ణాతులైన షూటర్లు వచ్చి వాటిని కట్టడిచేస్తున్నారు. బీహార్ ప్రభుత్వ అధీకృత షూటర్‌గా పేరుపొందిన నవాబ్ షఫత్ ఆలీఖాన్ ఇప్పటివరకూ వైశాలి జిల్లాలో పదివేలకుపైగా ఈ నీల్‌గాయ్‌లను షూట్‌చేసి రైతులకు ఎంతో మేలుచేసారు. బీహార్‌లోని వైశాలి జిల్లాలో ఎక్కువగా ఈ నీల్‌గాయ్‌లు పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు ఫిర్యాదుమేరకే షఫత్ ఆలీఖాన్ ఈ నీల్‌గాయ్‌లను హతమార్చారు. దీనివల్ల రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు తమకు ఎంతో మేలు చేసినట్లయిందని షఫత్ ఆలీఖాన్‌ను ప్రశంసించారు. వైశాలి జిల్లా ముఃయా సంఘ్ ఈ సందర్భంగా నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది.

దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న ఈ పంటనష్టానికి ప్రభుత్వం ఒక పరిష్కారం చూపించాలని కూడా రైతులు ఈసందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నారు. సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా చేతులమీదుగా షఫత్ ఆలీఖాన్‌కు ఈ పురస్కారం ఈ కార్యక్రమంలో ముఃయాసంఘ్ ఛైర్మన్ మంజేలాల్‌రాయ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ షోలు చేసైనా డబ్బు సంపాదిస్తా

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జోధ్‌పూర్, జూన్ 5:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్ ప్రజలకు తాను ప్రథమ సేవకుడినని అభివర్ణించుకున్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైతే మ్యాజిక్ చేసైనా సరే డబ్బులు సంపాదిస్తానని తెలిపారు. జోధ్‌పూర్‌లో కొత్తగా నిర్మించిన 'రావు జోధా మార్గ్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం, ఈ విధంగా వ్యాఖ్యానించారు. 42 యేళ్ల క్రితం ఈ ప్రాంతం నుంచి నేను తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యాను. అప్పుడు జోధ్‌పూర్ ఎలా ఉండేది? నీళ్లు లేవు, రైళ్లు లేవు, కానీ ఈ రోజు పరిస్థితులు మారిపోయాయి. నీటి సరఫరా, విద్యుత్, రైళ్లు, రోడ్లు, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్ పుర్‌పై ఎవరైనా అధ్యయనం చేస్తే, అభివృద్ధి ఆర్యోగ మౌలిక సదుపాయాలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్‌పూర్‌పై ఎవరైనా అధ్యయనంచేస్తే, అభివృద్ధి అంటే ఏంటో వారు కచ్చితంగా తెలుసుకుంటారు. ఇలాంటి గొప్ప పట్టణానికి యునెస్కో వారసత్వ హోదా ఇవ్వాలి అని గహ్లోత్ తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి అయినా సరే డబ్బులు సంపాదిస్తా, అంతేగానీ జోధ్‌పూర్ ప్రజలను నిరాశపర్చను అని గహ్లోత్ వ్యాఖ్యలుచేశారు. జోధ్‌పూర్‌కు చెందిన ప్రొఫెషనల్ మ్యాజీషియన్ల కుటుంబంలో అశోక్ గహ్లోత్ జన్మించారు. అయితే సిఎం గహ్లోత్ మ్యాజిక్ వ్యాఖ్యలపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. సిఎం తన పదవీకాలంలో కేవలం మ్యాజిక్ ట్రిక్స్ మాత్రమే ప్రదర్శిస్తున్నారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లు మార్చి తమవిగా చెబుతున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బంగారం, నగదు దొరికాయి. అది మ్యాజిక్ కాక పోతే మరేంటి? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిపి జోషి అన్నారు.





# రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత - గార్డు గల్లంతు

**పాట్నా, జూన్ 5:** బీహార్ నిర్మాణంలో ఉన్న ఓ వంతెనను, డిజైన్ లోపాలతో కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దీని తర్వాత సమీపంలో విధులు నిర్వర్తిస్తోన్న ఓ గార్డు ఆచూకీ గల్లంతైనట్లు తెలిపారు. భాగల్‌పూర్, ఖగడియా జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న అగువానీ-సుల్తాన్‌గంజ్ వంతెన పిల్లర్లు గత ఏప్రిల్ నెలలో తుపాను కారణంగా కొంతభాగం దెబ్బతిన్నాయి. బీహార్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.1,717 కోట్లు కేటాయించింది. 2015లో నితీష్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం 2020 నాటికి పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఈ క్రమంలో డిజైన్ లోపాలతో దానిని కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దాంతో అది ఒక్కసారిగా నదిలోకి కుప్పకూలిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వంతెనకు సమీపంలో పనిచేస్తున్న గార్డు ఒకరు గల్లంతయ్యారు.' వంతెన కూలిన తర్వాత నుంచి ఎస్‌పి సింగ్లా సంస్థ తరపున గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. ఇప్పటి వరకు అతడి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం అతడి కోసం గాలింపు జరుగుతోంది' అని అధికారులు తెలిపారు. ఇక ఈ వంతెన కూల్చివేతపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ ఘటనపై జవాబుదారీ అవసరం, ఈ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకునే సంప్రదాయం ఉంది. బీహార్ సిఎం నితీశ్ కుమార్‌కు రాజకీయ స్థిరత్వం లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది. ఆయన వల్ల రాష్ట్రంలో అరాచక పాలన, అవినీతి నెలకొన్నాయి. ఒకవైపు వ్యవస్థలు కుప్పకూలిపోతుంటే, వారు ప్రతిపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్నారు అని బిజెపి మండిపడింది. ఈ వంతెన నిర్మాణం చేపట్టిన సంస్థదే బాధ్యత అంతా. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని ఇదివరకు సిఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

# మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లి ధర!

## తల్లడిల్లుతున్న రైతులు

**ముంబయి, జూన్5:** మహారాష్ట్రలో ఉల్లిధరలు భారీగా పడిపోవడంతో రైతులు తల్లడిల్లుతున్నారు. ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే ఉండటంతో కనీసం ఉత్పత్తి వ్యయం కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నాణ్యమైన ఉల్లి కిలో ధర రూ.30 వరకు ఉండగా, మహారాష్ట్రలో మాత్రం కిలో ఉల్లి రెండు రూపాయలే పలుకుతోంది. దీంతో అక్కడి ఉల్లి రైతులు తల్లడిల్లుతున్నారు. చలీస్‌గావ్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే పలుకుతోంది. మార్కెట్‌కు 2,500 నుంచి 3,000 క్వింటాళ్ల ఉల్లి రాగా వ్యాపారులు 200 నుండి 850 రూపాయలు వరకు చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో ఉల్లికి మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద ఎత్తున పంట వేశారు. అయితే ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రేటు తక్కువగా ఉండడంతో ఉత్పత్తి ధర రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఉల్లి ధర పెరిగే వరకు గోదాములలో నిలువు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపిస్తున్నారు. ఎకరానికి 13 నుంచి 15 వేల రూపాయల వరకు ఉల్లి కొతలకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. గతంలో రూ.250 నుంచి రూ.300 వరకు ఉన్న కూలి ఇప్పుడు రూ.500 వరకు పెరగడంతో ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగిందని రైతులు అంటున్నారు. కూలీ లకు ప్రయాణ ఖర్చులు కూడా చెల్లించాల్సి రావడం తో ఖర్చులు మరింత పెరిగాయి. ఉల్లి కోతకు పెద్ద మొత్తంలో కూలీలు అవసరం కావడంతో కూలీల కొరతతో ఉల్లి రైతులు అవస్థలు పడుతున్నారు. భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు ఉల్లిపంట దిగుబడిపై ప్రభావం చూపించాయి. ఇక ప్రస్తుతం పంట నిలువ చేయాలనుకున్నా వాతావరణ మార్పుల వల్ల ఉల్లి ఎక్కువ కాలం నిలువ ఉంటుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించిన తమను ఆదుకోవాలని ఉల్లిరైతులు కోరుకుంటున్నారు. పరిస్థితి చూస్తుంటే త్వరలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉల్లి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే మహారాష్ట్ర నుంచి ఏపి, తెలంగాణకు భారీగా ఉల్లి దిగుమతి అవుతుంది. అందువల్ల అక్కడి పడిపోతున్న ధరల ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో కూడా కనిపించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.




# ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,756

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,756కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,56,681మంది కోలుకోగా 3193 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,882చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,365కి చేరగా,80,20,637మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 06, 449కి చేరింది. అందులో 68,33, 015మంది కోలుకున్నారు. 71,933 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40, 88, 434కి చేరింది. అందులో 40,47, 977మంది కోలుకున్నారు. 40, 356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,521కి చేరింది.

అందులో 35,72,406మంది కోలు కున్నారు. 38, 080మంది మరణించారు.

# వెనిజులా అధ్యక్షుడికి సౌదీ రెడ్‌కార్పెట్



**దుబాయి, జూన్ 5:** సౌదీ అరేబియాలో అధికార పర్యటనకు వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మాడ్యురోను సౌదీ ప్రభుత్వం సాదర స్వాగతం పలికింది. దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకునేందుకు వీలుగా అమెరికాతో ఉన్న సంబంధాలనుసైతంపక్కనపెడుతూ సౌదీ వెనిజులా అధ్యక్షుడికి స్వాగతం పలికింది. సౌదీ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంపై సౌదీ అరేబియా అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. రియాద్‌లో జరిగే ఈ సదస్సుకు అమెరికా మంత్రి అంటోని బ్లింకెన్ సహఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికాతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు కొనసాగిస్తున్న సౌదీ అరేబియాకు ఇటీవలి కాలంలో స్వల్పంగా దెబ్బతిననఆనయి. ఇరాన్‌తోను, సిరియా అధ్యక్షుడు బషర్ అసద్‌తోను సంబంధాలు కొనసాగించడం అమెరికాకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే సౌదీ ప్రభుత్వం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీని ఆహ్వానించింది. అరబ్ లీగ్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన్ను ఆహ్వానించింది. ఆ తర్వాత కొన్ని రోజులకే పాశ్చాత్య దేశాల ఆంక్షలతో కొనసాగుతున్న రష్యా సీనియర్ అధికారిని సైతం ఆహ్వానించింది. జాతీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాము కొనసాగుతామని సౌదీ చెపుతోంది. ప్రాంతీయ స్థిరత్వంతోపాటు సౌదీ రాజ్యం ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసేవిధంగా తమ సంబంధాలుంటాయని చెపుతోంది.

# రష్యా స్వాధీనంలోని ప్రాంతాలపై ఉక్రెయిన్ దాడులు! - వీడియో విడుదల చేసిన రష్యా రక్షణ శాఖ

**క్కీవ్, జూన్ 5:** మాస్కో స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ కొనసాగిస్తున్న దాడులను తీవ్రంగా ప్రతిఘటించినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. అయితే ఈ దాడులను ఉక్రెయిన్ నిర్ధారించలేదు. రష్యా రక్షణ మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి ఒక విడియోనుసైతం విడుదలచేసింది. దక్షిణ ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రాదేశిక ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులు చేసిందని వాటన్నింటినీ తీవ్రంగా ప్రతిఘటించినట్లు వెల్లడించింది. రష్యా అధ్యఓడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ ప్రాంతం రష్యా పరిధిలోనిదని ఇప్పటికే ప్రకటించినట్లు తెలిసిందే. 250 మంది ఉక్రెయిన్ సిబ్బంది చనిపోయారని, 16 ఉక్రెయిన్ ట్యాంకులు, మూడు ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనాలు, 21 సాయుధ వాహనాలను దెబ్బ తీసి నట్లు రష్యా వెల్లడించింది. ఆగ్నేయ ఉక్రెయిన్ లోని ఝపోరిజియా ప్రాదేశికంలో మాస్కో నియమించిన ప్రతినిధిగా వ్లాదిమిర్ రోగోవ్ మాట్లాడుతూ క్కీవ్ సైన్యం రష్యా సేనలను అధిగమించేందుకు ప్రయత్నించిందని, రష్యా ఆక్రమిత ప్రాంతంలో 400 మీటర్లు చొచ్చుకువచ్చినట్లు వెల్లడించారు. ముందురోజుకంటే ఉక్రెయిన్ భారీ సాయుధ సామగ్రితో దాడులకు పూనుకున్నదని, అయితే తమదళాలు శక్తివంతంగా తిప్పికొట్టాయని ఇప్పటికీ యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఉక్రెయిన్‌పరంగా రష్యా ప్రకటనపై ఇప్పటివరకూ స్పందించలేదు. ఉక్రెయిన్‌రక్షణశాఖప్రతినిధి మాట్లాడుతూ ఇదంతా రష్యా విషప్రచారమని కొట్టివేసింది. ఉక్రెయిన్ సైన్యం నష్టపోలేదని, యుద్ధంలో ప్రతిఘటనలు తప్పవని ప్రకటించింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలు లూహన్స్, డోనెట్స్కలతోపాటు 2014లో దాడిచేసి స్వాధీనం చేసుకున్న క్రిమియా ప్రాంతాన్ని సైతం స్వాధీనంచేసుకునేందుకు బహుళ రంగాల దాడులు చేస్తామని ప్రకటించింది. 1100 కిలోమీటర్ల సరిహద్దు వెంబడి నిరంతర దాడులు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.



# 400 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలంకు నిర్ణయం

## అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఎపిఎఫ్‌డిసి ఉత్తర్వులు

## ఈ నెల 15న ప్రీ బిడ్ సమావేశం

## 200 కోట్ల ఆదాయంపై జగన్ సర్కార్ దృష్టి

**రాజంపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను నింపేందుకు మరోసారి ఎర్రచందనం దుంగల వేలానికి నిర్ణయించింది. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలం వేసేందుకు ఇప్పటికే తిరుపతి సెంట్రల్ డిపోలో సరకు సిద్ధం చేశారు. విదేశాలలోని సంస్థలకు కూడా ఎర్రచందనం విక్రయం గురించి తెలిసేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌ను ప్రదీప్‌కుమార్ ఆహ్వానించారు. 400.876 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలు ఈ టెండర్ కమ్ ఈ వేలం ప్రక్రియ ద్వారా విక్రయించాలని టెండర్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా ఇదేవిధంగా ప్రభుత్వం 15వ విడత ఎర్రచందనం విక్రయించింది. 423 మెట్రిక్ టన్నుల విక్రయానికి పెట్టగా వ్యాపారులు 329 టన్నులు ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 175 కోట్ల ఆదాయం లభించింది. దీంతో మరలా ఎర్రచందనం విక్రయానికి రంగం సిద్ధం చేసింది. ఈ గ్లోబల్ టెండర్లకు సంబంధించి ఈనెల 15న తిరుపతిలో ప్రీ బిడ్డింగ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎపిఎఫ్‌డిసి వర్గాలు తెలిపాయి. యేడాదిలో అందులోనూ 6 నెలల వ్యవధిలో రెండుసార్లు దుంగలు వేలం వేయడం ఎపిఎఫ్‌డిసి చరిత్రలో మొదటిసారి.

# అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

## - రూ.48 లక్షల విలువైన 240 కేజిల గంజాయి స్వాధీనం

**సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త** సూళ్లూరుపేట పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి అనకాపల్లి నుంచి శ్రీలంక దేశానికి అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ పరమేశ్వరరెడ్డి సమక్షంలో గంజాయి స్మగ్లింగ్ ముఠా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా గత కొంతకాలంగా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట పోలీసులు వలపన్ని ఎనిమిది మంది నిందితులను పట్టుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు. వీరి వద్ద నుంచి 48 లక్షలు విలువైన 240 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఐదు సెల్‌ఫోన్లు, బొలేరో ట్రాక్, ఇన్నోవా వాహనం, 120 ప్యాకెట్లలో ఉన్న గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరిపై పిడి యాక్ట్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వీరిని సూళ్లూరుపేట పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా నెల్లూరు వైపు నుంచి వస్తున్న వాహనాన్ని అనుమానంతో తనిఖీ చేయగా ఇందులో గంజాయి పట్టుబడిందని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన సి.ఆనందవేలు, బాలకిషన్, సిహెచ్ తిరుమల, కె.రఘునాధన్, జె.వరదన్, అనకాపల్లికి చెందిన డి.లవ్‌రాజు, కాకర్ల వెంకటరమణ, డిఎల్ రవిలను అరెస్టు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని, అనకాపల్లికి చెందిన అప్పలనాయుడు, శ్రీలంకకు చెందిన ఖాదర్‌బాయ్‌లు పరారయ్యారని తెలిపారు. నాయుడు పేట డిఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఐలు రవిబాబు, తిరుమలరావు, సిబ్బందితో ఈ ముఠాను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో సరస్వతీ యాగం

## - శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠాధిపతి

**ఇంద్రకీలాద్రి, జూన్ 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై లక్ష్మీ గణపతి దేవతామూర్తుల ఎదుట జేష్టమాసం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం నిర్వహించి, విద్యార్థులకు, బాలలకు పెన్నులు, కుంకుమ ప్రసాదం పంపిణీ చేశారు. అలాగే శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠం పీఠాధిపతి శ్రీ పురుషోత్తమ భారతి స్వామీజీ శ్రీ దుర్గామల్లేశ్వరులను సోమవారం దర్శించుకున్నారు. ముందుగా శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారిని ఆలయ ఈవో, చైర్మన్'లు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారు ఆలయ అధికారులకు, భక్తప్రజానీకానికి మంగళాశాసనములు అందచేశారు.



సరస్వతి యాగ నిర్వాహణలో అర్చకస్వాములు, పెన్నులు, అమ్మవారి ప్రసాద పంపిణీ

# నిషేధిత డంపింగ్ యార్డుకు చెత్త తరలింపును అడ్డుకున్న నివాసితులు



**జగ్గయ్యపేట, జూన్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లో పాలేటి ఒడ్డున శ్మశాన భూముల్లో గల చెత్తడంపింగ్ యార్డు కారణంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లుతున్నాయని, నిషేధిత యార్డులో చెత్త డంపింగ్ చేయటం పద్ధతి కాదని వార్డు కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, విలియంపేట, పద్మావతినగర్ ప్రాంతవాసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. దాదాపు దశాబ్ధం క్రితం కృష్ణాజిల్లా కలెక్టర్ పీయూష్‌కుమార్ అంతకు ఐదేండ్లకు ముందు విజయవాడ సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పర్యావరణ-కాలుష్య నియంత్రణా శాఖలతో విచారణ జరిపించారు. ఇక్కడికి దిగువన అతి సమీపంలో మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్ ఉండటం వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఇక్కడ చెత్త డంపింగ్ చేయరాదని నిషేధాజ్ఞలు జారీచేశారు. దీంతో క్రిష్టియన్‌పేట పక్కన రూ.30 లక్షలు వెచ్చించి ఐదు ఎకరాల పోరంబోకు భూమిని రెవిన్యూశాఖ నుండి మున్సిపల్ అధికారులు కొనుగోలుచేశారు. ఇక్కడ చెత్తడంపింగ్ యార్డు ఏర్పాటుచేయాలని అధికారులు సంకల్పించిన సందర్భంలో రెండు సామాజిక వెనుకబడిన వర్గాల వారు తాము శ్మశానంగా వాడుకుంటున్నందున తమ స్థలం తమకు కేటాయించాలని ఆందోళనకు దిగటంతో చాలా కాలం తాత్సారం జరిగిన తర్వాత తుదకు రెండు ఎకరాలను వారికి కేటాయిస్తూ మిగిలిన 3 ఎకరాల్లో చెత్త డంపింగ్ యార్డు నిర్వహించాలని అధికారులు సంకల్పించారు. అప్పటి నుండి దీని అభివృద్ధి పనులు కార్యాచరణకు నోచుకోకపోటంతో నిషేధిత ముక్త్యాల రోడ్‌లోని చెత్త డంపింగ్ యార్డులోనే మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం వారు చెత్త డంపింగ్ కొనసాగిస్తున్నారు. ఈసమస్యపై టిడిపి కౌన్సిలర్ వెంకట్ పలుమార్లు అధికారులు, పాలకులకు ఫిర్యాదుచేసినా, కౌన్సిల్ సమావేశంలో ఘోషించినా ఫలితం లేకపోయింది. దీంతో నివాశిత ప్రాంతవాసులతో ఆయన ఆందోళనకు దిగారు. టిడిపి కౌన్సిలర్ కంచేటి గీతారాణి కూడా ఆందోళనలో పాల్గొన్నారు. సమాచారం అందుకున్న కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ నాగరాజు వెంటనే అక్కడకు వచ్చి అతి త్వరలో ఈసమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

# అనేక మైలురాళ్లు, విషాదాలతో నిండిన భారతీయ రైల్వే

## 170 యేళ్ల చరిత్ర - మద్రాసులో 1837లో కదిలిన మొదటి సరకు రవాణా రైలు - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త:** ఒడిశాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదంపై అంతర్జాతీయ మీడియా దృష్టి సారించిందని, 21వ శతాబ్దంలో జరిగిన ఈ అతి పెద్ద రైలు దుర్ఘటన వివరాలు ఇస్తూనే భారత రైల్వేల చరిత్రను, దాని విశిష్టతను ఈ ప్రపంచ వార్తా సంస్థలు అందరికీ తెలియజేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. బ్రిటీష్ వారి పాలనలోని భారతదేశంలో 1853లో అంటే 170 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన భారత రైల్వే వ్యవస్థ శరవేగంతో అభివృద్ధి సాధించింది. దేశంలో ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చడమే గాక, ఇతర సాంప్రదాయ సరకు రవాణా పద్ధతులతో పోల్చితే రైల్వేలు అంతే సామర్థ్యంతో, ఇంకాస్త చౌకగా వస్తు రవాణా చేయడం ద్వారా భారత ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. 1991 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థతో పాటే రోడ్డు మార్గాలు విపరీతంగా విస్తరించినా గాని పెరుగుతున్న వాణిజ్య అవసరాలకు అనుగుణంగా భారత రైల్వేలు వృద్ధి చెందాయే గాని వెనుకబడ లేదు. భారతదేశంలో నలుమూలలకూ విస్తరించిన భారత రైల్వేల రైలు పట్టాల వ్యవస్థ మొత్తం విస్తీర్ణం 2022 మార్చి 31 నాటికి 1,28,305 కిలోమీటర్లు కాగా, రైళ్లు నడిచే పట్టాల (రైలు ట్రాక్) పొడవు 1,02,831 కిమీ. అందులో అన్ని రైలు మార్గాల రూట్లు కలిపి చూస్తే వాటి మొత్తం పొడవు 68,043 కిమీ. 1853లో మొదలైన భారత రైల్వేల ప్రయాణం వేగంగా ముందుకు సాగడంతో 1880 నాటికి 9000 మైళ్ల పొడవైన రైలు మార్గాల స్థాయికి చేరిందని అన్నారు. దక్షిణాది నగరం మద్రాసులోనే కదిలిన మొదటి (గ్రానైట్ లోడుతో) భారత రైలు 1953 ఏప్రిల్ 16న భారత రైల్వేల మొదటి రైలు బొంబాయి నుంచి ఠాణె మధ్య లాంఛనంగా పట్టాలపై నడవడంతో ప్రారంభోత్సం జరిగిందని చరిత్ర చెబుతోందని అన్నారు. నాటి నగరం, బొంబాయితో సమీపంలోని ఠాణె, కల్యాణ్ వంటి ప్రాంతాలను రైలు మార్గాల ద్వారా కలపాలనే ఆలోచన 1843లో బొంబాయి ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్ బొంబాయి సమీపంలోని భాండప్ ప్రాంతానికి వచ్చినప్పుడు కలిగింది. వెంటనే రైలు మార్గాల నిర్మాణ ప్రయత్నాలు మొదలబెట్టడంతో ఈ ఆలోచన పదేళ్లకు వాస్తవ రూపం దాల్చింది. 21 మైళ్ల దూరం ఉన్న ఈ రూటు మొదటి రైలులోని 14 బోగీల్లో దాదాపు 400 మంది అతిథులు బోరీ బందర్‌లో రైలెక్కి ప్రయాణించారు. తర్వాత తూర్పు తీరంలోని బెంగాల్‌లో కలకత్తా నగరం సమీపంలోని హౌరా (బెంగాలీలో హావ్డా) నుంచి హుగ్లీకి మొదటి ప్రయాణికుల రైలు 1954 ఆగస్టు 15న బయల్దేరింది. ఈ రెండు కొత్త రైల్వేస్టేషన్ల మధ్య దూరం 24 మైళ్లు. భారత ఉపఖండం తూర్పు భాగానికి మొదటి రైలు మార్గాన్ని ఈస్టిండియన్ రైల్వే సంస్థ ఇలా ప్రారంభించింది. తర్వాత దక్షిణాదిలో మొదటి రైల్వే లైన్ ప్రారంభించారు. 1856 జూలై 1న మద్రాస్ రైల్వే కంపెనీ మద్రాసు నగరంలోని వ్యాసరపాడి జీవ నిలయం (వెయసరపాండి), వాలాజారోడ్డుమధ్య మొదటి ప్రయాణికుల రైలు నడిపింది. ఈ రైలు మార్గం దూరం 63 కిమీ. దేశంలో మొదటి రైలు 1853లో నాటి బొంబాయి నగరంలో బయల్దేరిందని చెబుతారు గాని అసలు, రైలు అనేది రైలు మార్గంపై నడించింది మాత్రం నాటి మద్రాసు నగర ప్రాంతంలోనే. 1837లోనే నగరంలోని రెడ్ హిల్స్ నుంచి చింతాద్రిపేట్ బ్రిడ్జికి మొదటి రైలును రెడ్ హిల్ రైల్వే సంస్థ నడిపింది. కానీ, ఇది ప్రయాణికుల రైలు కాదు, ప్రఖ్యాత ఈస్టిండియా కంపెనీ ఇంజనీరు సర్ ఆర్డర్ కాటన్ మహాశయుడు గ్రానైట్ రవాణా చేయడానికి ఈ రైలును తయారు చేశాడని అన్నారు. గ్రానైట్ రవాణాతో మొదటైన గూడ్స్‌రైళ్లే భారత రైల్వేలకు తెచ్చేది 74 శాతం ఆదాయం పైన వివరించినట్టు మద్రాసు నగరంలో గ్రానైట్ రాయి రవాణాతో మొదలైన భారత రైల్వేల గూడ్స్ రైళ్లు 1837 నుంచి అనూహ్య రీతిలో విస్తరించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ఫలితంగా ప్రస్తుతం భారత రైల్వేల ఆదాయంలో 74 శాతం సరకు రవాణా గూడ్స్ రైళ్ల వ్యవస్థ ద్వారానే ప్రభుత్వానికి వస్తోంది. ఆసక్తికర అంశం ఏమంటే చివరికి ఆటోమొబైల్ కంపెనీలు సైతం తమ వాహనాలను గూడ్స్ రైళ్ల ద్వారా వివిధ ప్రాంతాలకు పంపుతున్నాయి. 2027 నాటికి ఇలాంటి రవాణాను 30 శాతం పెంచాలని ఈ ఆటోమొబైల్ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇలా అన్ని రంగాల్లో సర్వతోముంఖాభివృద్ధి సాధిస్తున్న భారత రైల్వేలు 2019 నుంచి మరింత వేగంతో ప్రయాణికును వారి గమన్యాలకు చేరవేసే వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ద్వారా గత ఐదేళ్లుగా పత్రికల మొదటి పేజీ వార్తల్లో నిలుస్తున్నాయి. ఇది వందే భారత్ యుగమని ప్రజలు ఆనందిస్తున్న సమయంలో ఒడిశాలో శుక్రవారం జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదం ఒక్కసారిగా దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. భారత రైల్వేలు ఇలాంటి అనేక సవాళ్లను తట్టుకుని ధైర్యంగా నిలబడ్డాయి. ప్రతి దుర్ఘటన తర్వాత ఎన్నో పాఠాలు నేర్చుకుని ముందుకుసాగుతున్నాయి.

ఒడిశా ప్రమాదం నుంచి కూడా ఎంతో నేర్చుకుని భారత రైల్వేలు శరవేగంతో ముందుకు పరుగెడతాయనడంలో ఎలాంటి సందేహం లేదని విజయసాయిరెడ్డి అన్నారు.

# టిడిపిది వెన్నుపోటు మేనిఫెస్టో

## వైఎస్సార్సీకి నవరత్నాలే శ్రీరామరక్ష

## డిప్యూటి సిఎం నారాయణస్వామి

తవణంపల్లె, జూన్ 5 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన టీడీపీ మహానాడు సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వెన్నుపోటు, రాక్షస, పెత్తందార్ల మేనిఫెస్టో అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని గాజులపల్లె సమీపంలోని జీసీఆర్ ఫుడ్స్ అండ్ బేవరీస్ మ్యాంగో ఫల్ప్ ప్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేసేందుకు 70 లక్షల కోట్లు రూపాయలు ఖర్చువుతుందని తెలిపారు. ఈమేనిఫెస్టో అమలు సాధ్యం కాదని, ఈమేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమమే తమకు శ్రీరామరక్ష అని, 175కు 175 సీట్లు గెలవడం ఖాయమన్నారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్సీ భరత్ చేతిలో చంద్రబాబు ఓటమి తథ్యమన్నారు. రానున్న ఎన్నికలు రాక్షసులకు దేవతలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాక్షస మనస్థత్వం కలిగిన టీడీపీ ఎన్నికల్లో సమాధి కావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుందని అయితే ఒంటరిగా పోటీ చేసే సత్తా టీడీపీకి లేదందునే పొత్తుల కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేదరికం పోవాలంటే జగన్ మళ్ళీ సీఎం కావాలని, దుర్భిక్షం, పేదరికం రావాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలిపారు. తాము ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణస్వామి స్పష్టం చేశారు. ఇదిలా వుండగా తమ అవినీతి బయటపడుతున్నందున తనను తాను కాపాడుకునేందుకు డిల్లీ వెళ్ళి చంద్రబాబు ఇటీవల బిజెపీ నేతల కాళ్ళు పట్టుకున్నారని విమరి ్శంచారు. ఈవిలేకరుల సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశయాలను పాటిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించిన మంత్రి అమర్నాథ్

## - ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాద బాధితులకు అండగా

## - అమర్నాథ్‌ను శభాష్ అన్న ప్రజలు - మంత్రిని మెచ్చుకున్న జగన్

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త** తండ్రి తగ్గ తనయుడని జగనన్న నమ్మిన బంటుగా రాజకీయాల్లో తన ముద్ర వేసుకుంటూ ప్రజల్లో కష్టం వస్తే నేనున్నానంటూ ప్రజల్లో నిత్యం ఉంటున్న మంత్రి అమర్నాథ్ ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో క్షేత్రగాత్రులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రయాణమై రాష్ట్రానికి సంబంధించిన ప్రయాణకుల క్షేమాలను తెలుసుకొని వారికి కావలసిన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరిగింది. ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 అంబులెన్స్‌లు వైద్య సిబ్బందిని పంపించి ప్రయాణీకులు మెరుగైన వైద్యసేవలు అందించారు. సాక్షాత్తు రైల్వే మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. జగన్ అప్పచెప్పిన పనిని మంత్రి అమర్నాథ్ చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు అక్కడే ఉండి ప్రయాణీకుల సమాచారం పూర్తిగా స్వీకరించి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు వైద్య అధికారులతో మాట్లాడుతూ ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి పనితనాన్ని చూస్తూ జగనన్న బంటుగా అందరూ చర్చించుకోవడం విశేషం జగనన్న పేదవాడు కష్టం వస్తే ఎలా ఉంటాడో మంత్రి అమర్నాథ్ కూడా పేదవాడికి కష్టం వస్తే అమర్నాథ్ కూడా అదేవిధంగా స్పందిస్తాడని పలువురు వాపోయారు. తండ్రికి తగ్గ తనయుడిగా ఉత్తరాంధ్రలో గుడివాడ గురునాధరావు అంటే ఒక ఉన్నతమైన రాజకీయ నాయకుడు అని అంటారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాల నేరి ్పన గుడివాడ పేదలపక్షాన కూడా ఉండేవాడు నేడు తండ్రికి తగ్గ తనయుడుగా ఉత్తరాంధ్రలో రాజకీయంగా బలపడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనగా ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నాడు. అటు ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ జగనన్న మనసులో స్థానం సంపాదించాడు ఉత్తరాంధ్రలో జగన్ మెచ్చిన యువ నాయుకుడు అమర్నాథ్ దూసుకుపోతున్నాడు ఘోర రైలు ప్రమాదంలో ఉత్తరాంధ్ర ఎంతో రాజకీయ అనుభవి ఉన్న జగన్ నమ్మిన బంటుగా అమర్నాథ్‌తో అధికారుల బృందాన్ని పంపించి రైలు ప్రమాద బాధితులను ఆదుకోవడంలో అమర్నాథ్ బృందానికి వచ్చిన ప్రాధాన్యత జగన్ ఎవరికి ఇవ్వలేదు.

# రైలు ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్నాథ్

## - బాధిత కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త:** ఒడిశా రైలు ప్రమాద ఘటనలో గాయపడిన మరణించిన వారి కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఒడిశాలోని రైలు ప్రమాధ దుర్ఘటనలో గాయపడిన విశాఖలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి అమర్నాథ్ సోమవారం అందజేశారు. బాధితులను అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన ఒడిశాలోని జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన ప్రపంచాన్ని కుదిపివేసిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి స్పందించి తనతో పాటు ముగ్గురు ఐఏఎస్ ముగ్గురు ఐపీఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందని అధికారులతో కలిసి తాము 10 గంటల్లో ప్రమాద స్థలానికి చేరుకున్నామని చెప్పారు. అధికారులు హుటాహుటిన రంగంలోకి దిగి 342 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాధితులు ఉన్నారని గుర్తించారని చెప్పారు. వారిని భువనేశ్వర్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించామని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రమాదంలో గురుమూర్తి అనే వ్యక్తి మాత్రమే మరణించారని, తమకున్న సమాచారం ప్రకారం పెద్దగా క్యాజువాలిటీ ఉండకపోవచ్చన్న ఆశాభావం అమర్నాథ్ వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించే విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చొరవను రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ ప్రమాదంపై మిటిలిన రాష్ట్రాలు కూడా ఏపీ ప్రభుత్వం మాదిరి స్పందించి ఉంటే మృతదేహాలను కానీ క్షతగాత్రులను గాని త్వరితగతిన గుర్తించి ఉండేవాళ్లమని మంత్రి వైష్ణవ్ అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. ఒడిశాలోని వివిధ మార్చురీలలో 150మృతదేహాలకు సామూహిక అంత్యక్రియలు నిర్వహిస్తామని ఒడిశా ప్రభుత్వం ప్రకటించినట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు కాగా ఇప్పటికీ మన రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో కంట్రోల్ రూమ్‌లు కొనసాగుతున్నాయని అలాగే 50 అంబులెన్సు మహాప్రస్థాన వాహనాలు భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రమాద ఘనటకు సంబంధించి మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భారతీయ రైల్వేలో పటిష ్టమైన సిగ్నలింగ్ వ్యవస్థ ఉండి కూడా ఇటువంటి ఘోరం ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి అమర్నాథ్ సానుభూతి తెలియజేశారు.



సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

# ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా భారత్

## మోడీ హయాంలో టెక్నాలజీపరంగా మరింత అభివృద్ధి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందుతుందని, ఆర్థికంగా, బధ్రతా పరంగా భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సు బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో జరిగింది. ఈ సదస్సు కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సికిందరాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మరో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, పన్నాల హరీష్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మద, మాజీ బోర్డు సభ్యుడు భానుక మల్లి ఖార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కేంద్రం లోని ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని సుదీర్ఘంగా వివరించారు. కరోనా వైరస్ కష్ట కాలంలో విపత్తులను ప్రధాని నరేంద్రమోదీ ధీటుగా ఎదుర్కొని మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి వ్యక్తి తలపైన ఒకలక్షా ఇరవై ఐదు వేల రూపాయల అప్పును పెట్టారని, దేశానికి ఉన్న అప్పులను మోడీ తీరుస్తుంటే తెలంగాణాలో కేసీఆర్ అప్పులు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు గద్దెదిగే రోజులు దగ్గరపడ్డాయని అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబం కొడుకు, కూతురు, అల్లుడు బాగుపడి కోట్లు సంసాదించారని, తెలంగాణా ప్రజలకు మాత్రం ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆరోపించారు. అంతకు ముందు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కంటోన్మెంట్ వర్క్‌షాపు వద్ద నిర్మిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలనీల అసోసియేషన్లు, స్పోర్ట్స్ అసోసియే షన్‌లతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారు అందించిన వినతి పత్రాలను స్వీకరిస్తూ వారితో మాట్లాడారు. ఇందులో భాగంగా ఖేలో ఇండియా నిధుల నుండి కంటోన్మెంట్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో సింథటిక్ స్టేడియం ను నిర్మించి అందుబాటులోకి తీసుకు రావాలని, కంటోన్మెంట్ ప్రాంత స్పోర్ట్స్ అసోసియేషన్లు, వివిధ క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు మాజీ అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులు. తెలంగాణా రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు విన్సన్ పాల్, ఫిజికల్ డైరెక్టర్ సిఎం ఆర్ స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ డైరెక్టర్ జాతీయ క్రీడాకారుడు సుధీర్ ల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రాన్ని అందించారు.

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయాన్ని ఖేలో ఇండియా ప్రతినిధుల దృష్టికి తీసికెళ్లి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. ఆర్పీ, బీఎల్‌ఓల పరిస్థితి దారుణంగా ఉందని, అందుకే వారికి ఒకటే చెప్పా. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించండి. మోదీ ప్రభుత్వంలో మీ జీవితాలు బాగుపడతాయని వారికి పిలుపు నిచ్చారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పై సవతి ప్రేమను చూపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ అధికారి బీజేపీ నాయకులు ఆరెపల్లి పరుశురామ్, సుస్మిత, మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణపైనే భారత్ ఫోకస్

## ప్రధాని నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ మార్పులకు అనుగుణంగా భారత్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడీ మాట్లాడుతూ భవిష్యత్ దృష్టితో ముందస్తుప్రణాళికలను సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు చెప్పారు. భారత్ ఇప్పటికే తన 4జి, 5జి టెలికామ్ నెట్‌వర్క్‌లను విస్తరించామని, అదే క్రమంలో వాతావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు అటవీ విస్తీర్ణాన్ని కూడా పెంచామని మోడీ అన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం అంశంతోనే ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ఉందన్నారు. గడచిన నాలుగైదు సంవత్సరాలనుంచి భారత్ పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందని చెప్పినమోడీ 2018లో కూడా తాము సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిలిపివేతకు రెండుస్థాయిల్లో కృషిచేసామని అన్నారు. ఒకవైపు ఈ ప్లాస్టిక్ వినియోగం నిషేధం విధించామని, మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమం తప్పకుండా శుద్ధిచేయాలని నిర్బంధ ఆదేశాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో మరే ఇతర దేశంలోను లేనివిధంగా భారత్ పర్యావరణ పరిరక్షణకు భారీ ఎత్తున కార్యాచరణ అమలుచేస్తోందని అన్నారు. అదేక్రమంలో నిరుపేదలకు సాయం అందిస్తున్నామని, మరోవైపు భవిష్యత్తు ఇంధన అవసరాలను కూడా భర్తీచేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ స్వచ్ఛ హరిత ఇంధనంపైనే దృష్టిసారించిందని చెప్పారు.

# డిజిపి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని డిజిపి కార్యాలయంలో సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం జరిగి ంది, డిజిపి అంజనీ కుమార్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఆ విభాగం ఎండి రాజీవ్ రతన్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, ఐజి లు కమలాసన్ రెడ్డి, రమేష్, శివకుమార్ తదితరులు మొక్కలు నాటారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి సంగం డెయిరీలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా సుఖమైన జీవనాన్ని గడిపే అవకాశం ఉంటుందన్నారు. పర్యావరణం కాలుష్యంగా మారడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటిని సక్రమంగా పెరిగే వరకు శ్రద్ధ పెట్టడం చేయాలన్నారు. ఎన్ని మొక్కలు నాటామన్నది కాకుండా ఎన్ని మొక్కలను పెంచామన్న నినాదంతో ముందుకు పోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం సంగం డెయిరీలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.

# ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్‌కు 75వ ర్యాంకు



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ(ఎంహెచ్ఆర్డీ) సోమవారం విడుదల చేసిన ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్(నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో 75వ ర్యాంకు వచ్చిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగభూషణ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 75వ ర్యాంకు రావడం సుభపరిణామమన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగంలో కూడా 85వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు.విజ్ఞాన్స్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

# స్పందనకు 12అర్జీలు



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టి స్పందన కార్యక్రమానికి 12అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జరిగిన స్పందనలో అర్జీలను స్వీకరించారు. మామిడ్రాల గ్రామానికి చెందిన నక్కల ఏసుపాదం ఇంటి నివేశ స్థలం కోసం దరఖాస్తు చేశారు. పట్టణానికి చెందిన పాతూరి శ్రీవిద్య రేషన్‌కార్డులో తప్పులు సరిదిద్దేందుకు అర్జీని అందజేశారు. సీతారాంపురం గ్రామానికి చెందిన మంద కోటేశ్వరమ్మ నివేశన స్థలాన్ని చూపించమని అర్జీ ఇచ్చింది.చింతలపూడి గ్రామానికి చెందిన సత్యరాణి ఇంటి నివేశన స్థలం సమస్య పరిష్కరించమని కోరింది.వడ్డిముక్కల గ్రామానికి చెందిన చింతగుంట సుబ్బారావు సర్వే సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. జూపూడి గ్రామానికి చెందిన పి.హైమావతి రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేశారు. పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన డి.కోటేశ్వరరావు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేశారు. మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎం.సూర్యకుమారి పట్టాదారు పాసుపుస్తకం కోసం అర్జీ అందజేశారు. మన్నవ గ్రామానికి చెందిన పి.రాజేశ్వరరావు వృద్ధాప్య పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మునిపల్లె రామినేని కిషోర్‌బాబు గోళ్ళమూడి చెరువు సమస్య పరిష్కరించమని అర్జీ ఇచ్చారు.జూపూడి ఎం.ఈశ్వరి ఇంటి నివేశన స్థలం కోసం అర్జీ అందజేశారు. అర్జీలను ఆయాశాఖల, అధికారులకు పంపించి పరిష్కరిస్తామని చెప్పారు.

# దివ్యాంగులకు చేయూతనివ్వాలి



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** దివ్యాంగులకు చేయూతనివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్టార్ బిర్యానీ పాయింట్ అధినేత మహమ్మద్ అన్నారు. పట్టణంలోని ఓ దివ్యాంగురాలికి వీల్ ఛైర్‌ను బహూకరించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు నూర్‌బాషా అల్లాభక్షు, ఎంఎంయూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అలవికాని మేనిఫెస్టో ప్రజలను మోసగించేందుకే

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మహానాడు వేదిక సాక్షిగా నారా చంద్రబాబునాయుడు మళ్ళీ మోసగించేందుకు అలవికాని మేనిఫెస్టోను విడుదల చేశారని, ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితిల్లో లేరని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో 600పైచిలుకు హామీలను ఇచ్చి ఒక్కటి కూడా అమలు పరచని వ్యక్తి చంద్రబాబునాయుడు అయితే 2019లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ఘనత యువ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిదన్నారు. 2019లో రైతు రుణమాఫీ, డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు మాఫీ తదితర హామీలను మడతపెట్టి బంగాళాఖాతంలో కలిపి మళ్ళీ రాబోయే ఎన్నికలకు మేనిఫెస్టోను మినీ మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందన్న చంద్రబాబునాయుడు, ఆయన ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి అవుతుందో చెప్పాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ఏ విధంగా అమలు చేస్తార్..? నిధులు ఎక్కడ నుంచి తెస్తారో వివరించాలన్నారు. వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలతో టిడిపి నేతలను మరిచిపోయే సమయం ఆసన్నమైందని, మళ్ళీ 2024లో కూడా జగన్మోహనరెడ్డి అధికారంలోకి వస్తే టిడిపి మనుగడ ప్రశ్నార్థకమవుతుందనే చంద్రబాబునాయుడు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారన్నారు. జగన్మోహనరెడ్డిని ఒంటిరిగా ఎదుర్కొనే సత్తా రాష్ట్రంలోని ఏ ఒక్క పార్టీకి లేదని, అందుకే అన్ని పార్టీలు ఏకం అవుతున్నాయన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా పొత్తులతో వచ్చినా సింహం సింగిల్‌గా వచ్చినట్లు జగన్మోహనరెడ్డి సింగిల్‌గానే పోటీ చేసి రాష్ట్రంలో మళ్ళీ అధికారాన్ని చేపడతారని, ప్రజలంతా జగన్మోహనరెడ్డి పాలనకే మొగ్గుచూపుతున్నారన్నారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే మళ్ళీ అధికారాన్ని కట్టబెడతాయన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బైబై బాబూ...నిన్ను నమ్మం బాబూ...అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సమావేశంలో ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, కందుల వెంకటసుబ్బారావు, ఆరేటి మదుసూధనరావు, అల్లాభక్షు, నాగిశెట్టి నరసింహా, వేముల మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి అడ్డంకులు తొలగించాలి



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్లలూరు గ్రామం నడిబొడ్డులో ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నిర్లక్ష్యానికి గురవుతుందని, తక్షణమే అక్కడ పరిశుభ్రమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహానికి అడ్డంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ప్లెక్సీని తొలగించాలని, అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా ఉన్నటువంటి పిచ్చిమొక్కలను తొలగించి అక్కడ పరిశుభ్రమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల యువసేన రాష్ట్ర కార్యదర్శి పెరికల రమణయ్య ఉన్నారు.

# రైతులు అభివృద్ధి చెందాలన్నదే ప్రధానమంత్రి మోదీ లక్ష్యం

**కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్‌పవార్**

**కొల్లిపర,జూన్ 5 ప్రభాతవార్త:** రైతు సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్‌పవార్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని తూములూరులో విజయమాత పార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లా అద్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ భారతి ప్రవీణ్‌పవార్ మాట్లాడుతూ రైతులు సంఘాలుగా ఏర్పడటంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అ నేక రాయితీలు పొందవచ్చున్నారు.భారతదేశంలోని రైతులు మరింత అభివృద్ధి చెందాలన్నదే ప్రధానమంత్రి మోదీ లక్ష్యమన్నారు.రైతులు సంఘటితంగా ఉండటం వలన కొంత మద్దతు ధర లభించే అవకాశం ఉందన్నారు.రైతులు సంఘటితంగా ఉండటం వలన తమ యొక్క ఆదాయాన్ని మరింత పెంచుకోవచ్చున్నారు.రైతులు మరింత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో మోదీ రైతు ఉత్పాదక సంఘాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అద్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌కుమార్,రాష్ట్ర ఇన్‌చార్జి చందు సాంబశివరావు,రాష్ట్ర కార్యదర్శి మాగంటి సుధాకర్,జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం,స్థానిక నాయకులు భీమిరెడ్డి పురుషోత్తమరెడ్డి,రెడ్డి వెంకటప్పారెడ్డి,మంద్రు మురళి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్‌పవార్

# పాడిరైతు ప్రయోజనాలను అమూల్‌కు తాకట్టుపెట్టిన సీఎం

**- సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని సహకార డెయిరీలపై కక్షసాధింపులకు పాల్పడుతుందని, రాష్ట్ర ప్రజల సొమ్మును అమూల్‌కు, అప్పులు రాష్ట్ర ప్రజలకు మిగిల్చిందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడిగం డెయిరీలో సోమవారం పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఏపిలోని పాడిరైతుల, సహకార డెయిరీల ప్రయోజనాల కన్నా గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీ ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమయ్యాయన్నారు. రాష్ట్రంలో అమూల్ డెయిరీ ఒక్క రూపాయి కూడా పెట్టుబడి లేకుండా ప్రభుత్వ సహకారంతో పాల ఉత్పత్తుల వ్యాపారం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రయోజనాలు, సంస్థలు, వ్యవస్థల ప్రయోజనాల కన్నా గుజరాత్‌కు చెందిన సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో సహకార సంస్థలు బతకాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సుదీర్ఘకాలంగా ఈ రాష్ట్రంలో పాడిరైతుల ప్రయోజనాలు కాపాడుతూ సహకార డెయిరీలు ఎప్పటి నుంచో తమకు వచ్చిన లాభాలను రైతులకు పంచుతున్నాయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పాడి రైతాంగ వ్యతిరేక చర్యలకు సంగం డెయిరీ అడ్డుగా ఉందని భావించి తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థ కోసం మూడువేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసిందన్నారు. అమూల్ కోసం ప్రభుత్వం చేస్తున్న ఖర్చుపై తాము నిరసన తెలియజేస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో డెయిరీలను అభివృద్ధి చేయకుండా అమూల్ వంటి సంస్థలకు ప్రభుత్వం కొమ్ముకాయడం దారుణమన్నారు.దేశంలో డెయిరీ పితామహుడు కురియన్, నాటి ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి దేశ వ్యాప్తంగా అమూల్ లాంటి సంస్థలు ఏర్పడాలని ఆకాంక్షించారని తెలిపారు.వారి ఆకాంక్షలను రాష్ట్ర ప్రభుత్వం, అమూల్ డెయిరీ తుంగలో తొక్కాయని అన్నారు.వైకాపా ప్రభుత్వం అమూల్ సంస్థకు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచిపెడుతుందన్నారు.అమూల్ కోసం పెట్టే ఖర్చు ఇక్కడి డెయిరీలకు ఖర్చు చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. కర్నాటక రాష్ట్రంలో అమూల్ డెయిరీ వద్దని అక్కడి ప్రజలు నిరసన తెలిపారన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అమూల్ ప్రవేశాన్ని ఆపాలని



కోరుతూ కేంద్రహోంశాఖామంత్రికి లేఖ రాశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాడి రైతులకు లీటరుకు నాలుగురూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి నాలుగేళ్ళు అయినా ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న డెయిరీల ఆస్తులను ఈ ప్రభుత్వం అమూల్ కోసం కేటాయించడం దారుణమన్నారు. చిత్తూరు జిల్లా మదనపల్లి, చిత్తూరు, ఒంగోలు లోని ప్రకాశం జిల్లా పాల ఉత్పత్తిఆరుల సహకార సంఘాల సమాఖ్యకు చెందిన డెయిరీలను అమూల్‌కు అప్పగించడం, ఆ డెయిరీల మనుగడను ప్రశ్నార్థకం చేసిందన్నారు. అమూల్‌కు కేటాయించినట్లు రాష్ట్రంలోని డెయిరీలకు నిధులను కేటాయిస్తే రైతాంగానికి ఇంతకంటే ఎక్కువ లాభాలు, ప్రజలకు ఉపాధి, ప్రభుత్వానికి పన్నుల రూపేణా ఎక్కువ ఆదాయం ఇక్కడి సహకార డెయిరీలు ఇస్తాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం అమూల్ సంస్థకు దోచిపెట్టడం మానుకోవాలని కోరారు. సంగం డెయిరీ రెండు కోట్ల ఇరవై ఒక్క లక్షల రూపాయలతో రిఫ్రిజిరేటషన్ ప్లాంట్, పర్యావరణ పరిరక్షణ ప్రణాళికకు రూపకల్పన చేసిందని చెప్పారు. సామాజిక బాధ్యత నిర్వహించే విధంగా చర్యలను చేపట్టిన సంగం డెయిరీ పర్యావరణ పరిరక్షణ ప్రణాళికకు పెద్దపీట వేశామని తెలిపారు. రిఫ్రిజిరేషన్ విభాగంలో రూ.40లక్షల విలువైన గంటలకు 400టన్నుల సామర్థ్యం కలిగిన ఎవాపరేటివ్ కండెన్సర్‌తో పాటు యంత్రపరికరాల ఏర్పాటు రూ.1.4కోట్లతో రోజుకు ఆరు లక్షల లీటర్ల మురుగు నీటిని శుద్ధిచేసేందుకు యుఏయస్‌బి, డిఏఫ్ ట్యాంకుల యంత్రపరికరాల ఏర్పాటు చేశామన్నారు. రూ.41లక్షలతో పంపుహౌస్ వద్ద గంటకు అదనంగా కఠిన జలాన్ని మృదుజలంగా తయారు చేసే(సాఫ్ట్‌నర్) ప్లాంటు యంత్రపరికరాల ఏర్పాటు పనులను ఛైర్మన్ నరేంద్రకుమార్ ప్రారంభించారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా వంద మొక్కలను నాటారు. అనంతరం సిబ్బంది పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.

# మునిసిపల్ డిఇగా ఉప్పాల



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** పొన్నూరు మునిసిపల్ డిఇగా ఉప్పాల శ్రీనివాసరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కావలి మునిసిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈయన గతంలో మాచర్ల, ఒంగోలు, బాపట్ల పురపాలక సంఘాలలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అబివృద్ధి పనులపై పూర్తి అవగాహన చేసుకొని వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పరిగెత్తిచేందుకు కృషి చేస్తానన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు ఇవ్వడం సాధ్యపడదన్నారు.

# ఆర్టీసి డిపో మేనేజర్‌గా అజితకుమారి



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపో మేనేజర్‌గా తుమ్మపూడి అజితకుమారి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈమె బాపట్ల నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో చీరాల, వినుకొండ, రావులపాలెం ఆర్టీసి డిపోలలో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా అజితకుమారి మాట్లాడుతూ ప్రయాణీకులకు సక్రమమైన మార్గంలో సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణీకులకు సేవలందించడమే ఆర్టీసి సంస్థ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అదే విధంగా ఉద్యోగుల సంక్షేమానికి కూడా కృషి చేస్తానని చెప్పారు. ఆర్టీసి డిపో, డిపో పరిధిలోని గ్రామాలు తదితరాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని అవసరమైతే బస్సు సర్వీసులు పెంచేందుకు కృషి చేస్తానన్నారు. దూరపు సర్వీసులు నడిపేందుకు కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఉన్నతాధికారుల సూచనల మేరకు నడుస్తానని చెప్పారు. ప్రయాణీకులు కూడా సంస్థకు సహకరించాలని, ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేయాలని కోరారు. ముఖ్యంగా పొన్నూరు డిపో ఆదాయాన్ని పెంచేందుకు ప్రయాణీకులు వీలైనంతవరకు ఈ డిపో బస్సులలో ప్రయాణించాలని కోరారు. ప్రజల సమస్యలను నేరుగా తనకు ఫోన్ ద్వారా కానీ, స్వయంగా గాని కలిసి చెప్పుకోవచ్చున్నారు.

# కమిషనర్‌గా నయీం అహమ్మద్ నియామకం



**పొన్నూరు,జూన్ 5,ప్రభాతవార్త:** పొన్నూరు పురపాలక సంఘ కమీషనర్‌గా సిఎంఎ నయీం అహమ్మద్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ నలమలపు రాధ ఏలూరు డిప్యూటీ కమీషనర్‌గా బదిలీపై వెళ్ళారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా సామర్లకోట కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సిఎంఎ అహమ్మద్‌ను ఇక్కడకు బదిలీ చేశారు. ఈయన గతంలో మార్కాపురం, కర్నూలు జిల్లా గూడూరు, మడకసిర పురపాలక సంఘాలలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా నయీం అహమ్మద్ మాట్లాడుతూ పట్టణాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ప్రజలనుంచి వచ్చే సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారానిన చూపేందుకు కృషి చేస్తానన్నారు. సిబ్బంది, ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని సుందరనందనంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు కూడా మునిసిపల్ అధికారులకు సహకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# జిఎంసీ స్పందనలో 28ఫిర్యాదులు

**గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ పెద్ది రోజా విభాగాధిపతులకు స్పష్టంచేశారు.సీడిఎంఎ మరియు నగర కమీషనర్ పి.కోటేశ్వరరావు ఆదేశాల మేరకు అదనపు కమీషనర్ సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్‌హాల్లో స్పందన నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యా దుల పరిష్కారం పట్ల భాద్యతతో వ్యవహరించా లని,ఫిర్యాదులను నిర్దేశిత గడువులోనే పరిష్కరించాలన్నారు.జగనన్నకు చెబుదాంకు అందే అర్జీల పరిష్కారానికి విభాగాధిపతే భాద్యత తీసుకోవాలన్నారు.సోమవారం నిర్వహించిన స్పందనలో 28ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం-8, ఇంజనీరింగ్ విభాగం-8,ప్రజారోగ్య విభాగం-5, రెవెన్యూ విభాగం-5, ఉపాసెల్ విభాగం-1, అకౌంట్స్ విభాగం-1,ఫిర్యాదులు వచ్చాయని,ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు,వెంకటకృష్ణయ్య,ఎస్ఈ భాస్కర్,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,సిఎంహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ,ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్,మేనేజర్ శివన్నారాయణ,ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ సిటి ప్లానర్లు,ఏసిపిలు,ఈఈలు,ఎస్ఎస్‌లు,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



# శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జూన్ 5, ప్రభాతవార్త :** స్థానిక మల్లారెడ్డినగర్‌లోని శ్రీవిఘ్నేశ్వర,కుమారస్వామి సహిత శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పసా ్వమి,శ్రీ విద్యాసరస్వతి,శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏంకేఆర్ అయ్యప్ప ఫౌండేషన్ ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి పాలకవర్గం ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైనాయి.సోమవారం ఉదయం రుద్రహోమం,శ్రీరామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,సాయంత్రం మృత్యుంజయ హోమం శివసహస్రనామార్చన వేద మంత్రాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. మెట్టు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళవారం సుబ్రహ్మణే ్యశ్వరస్వామికి,పర్వతవర్ధిని అమ్మవార్లకు అభిషేకం,నవగ్రహపూజ,నవగ్రహ హోమం విశేషంగా జరుగుతాయని జూన్ 8వ తేది వరకు జరిగే బ్రహో ్మత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# రాజధానిలో వైకాపా నేతల నిరసన

**తుళ్లూరు, జూన్5, ప్రభాతవార్త:** మ్యానిఫెస్టోకు పవిత్రత తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తాడికొండ నియోజకవర్గ వైసీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. సోమవారం రాజధాని తుళ్లూరు కేంద్రంలో వైఎస్సార్ సీపీ నేతలు నిన్ను నమ్మం బాబు అంటూ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఆయన ప్రకటించిన హామీలను ఒక్కసారైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో ఏ మేరకో అమలైందో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు వెళ్లి సీఎం జగన్ ఏం చేశారో చెప్పి ప్రజల దీవెనలు కోరుతున్నారని.. చంద్రబాబు కూడా 14 ఏళ్ల పాలన ఎలా ఉందో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా అని సవాల్ చేశారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారంటే అక్కడే వైఎస్సార్ సీపీ విశ్వసనీయత, సామర్థ్యం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో యువతను చంద్రబాబు ఆదుకుంటాడనడం పెద్ద జోక్ అని.. గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని యువత మర్చిపోలేదన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు జరుగుతుండగా పోలీసులు లైబ్రరీ సెంటర్ వద్దనే అడ్డుకున్నారు. అమరావతి రైతు శిబిరం మీదుగా వెళితే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, సలివేంద్ర సురేష్, నేలపాటి నాగేంద్రం పాల్గొన్నారు.





# స్పందన ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలి

**-జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన ్ఫరెన్స్‌లో స్పందన కార్యక్రమం సోమవారం జరిగింది.జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు.బాదితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.స్పందన లో ఫిర్యాదుదారులు తమ తమ అభ్యర్థనలను రాతపూర ్వకంగా విన్నవించుకున్నారు.వివిధప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎస్పీ క్షుణ్ణంగా విని ప్రతి పిటీషనర్‌తో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని,వారిముందే సంబంధిత స్టేషన్ అధికారి కి ఫోన్‌చేసి,జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సుభాష్,సిసిఎస్ డిఎస్పీ ప్రకాష్‌బాబు,దిశ డిఎస్పీ రామారావు,వెస్ట్ డిఎస్పీ ఉమామహేశ్వరరావు,డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు,డిసిఆర్‌బి సిఐ బాలసుబ్రహ్మణ్యం,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహారావు,శ్రీనివాసరావు,ఇతర ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులకు ఖాళీలను బ్లాక్ చేయరాదు

**గుంటూరు విద్య, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రస్తుతం ఉన్న జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులకు అన్ని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను చూపించాలని ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ చేయరాదని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా శాఖ పక్షాన డిఈవో పి.శైలజ కు ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు,పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు,గుంటూరు జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహారావు లు వినతిపత్రం అందజేశారు.అదేవిధంగా ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బదిలీలు,పదోన్నతులకు సంబంధించి ఉపాధ్యాయుల అభ్యంతరాల పరిష్కారానికి జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ కొనసాగించాలని కోరారు.ఈ మేరకు డీఈవో ఎస్టీయు జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గేరా మోహనరావు,చందా నరసింహారావు,పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు లు పాల్గొన్నారు.

# చిప్స్ కళాశాలలో పర్యావరణ దినోత్సవం

**గుంటూరు విద్య, జూన్ 5, ప్రభాతవార్త :**

నగరంలోని నాగార్జున ఎడు ్యకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార ్మసీ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఐపిఎస్ఎఫ్,చిప్స్ చాప్టర్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విద్యాధర తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎం నారాయణ,రీజనల్ ఆఫీసర్,పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు,ఆంధ్రప్రదేశ్ గుంటూరు శాఖ హాజరై మాట్లాడుతూ పర్యావరణ జీవనవిధానం,ఏడు నేపద్యాల గురించి చాలా విషయాలు స్టూడెంట్స్‌కి వివరించారు.భావిభారతాన్ని ఎలా కాపాడుకోవాలని చెప్పారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర జే.సుబ్బారావు తోపాటు అధ్యాపక,అధ్యపకేతర,విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అందరిచేత పర్యావరణాన్ని కాపాడుతాం అని ప్రతిజ ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.అంతేకాకుండా ఎన్ఎస్ఎస్ సహకారంతో గుంటూరు నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న మున్సిపల్ పార్కు ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.కార్యక్రమానికి గార్డెన్ ప్రెసిడెంట్,కార్యదర్శి హాజరయ్యారు.కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి డాక్టర్ సిఎన్ శ్రీనివాసు,కోశాధికారి డాక్టర్ ఆర్ గోపాలకృష్ణ,కళాశాల సిబ్బందిని అభినందించారు.

# పిఎస్జీ క్లబ్‌కు మెస్సీ రాంరాం!



**ప్యారిస్:** కొంతకాలంగా క్లబ్ మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు, అభిమానులనుంచి విమర్శలు రావడంతో పారిస్ సెయింట్ జర్మన్ (పిఎస్‌జి) జట్టుతోరెండేళ్ల ఒప్పందానికి అగ్రశ్రేణి ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ చిరునవ్వుతో ముగింపు పలికాడు. పీఎస్జీ సొంతమైదానం పార్క్ ది ప్రిన్సెస్ స్టేడియంలో క్లెర్మాంట్‌తోజరిగిన మ్యాచ్ ఆతనికి చివరిమాచ్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో పిఎస్జీ 2:3తో ఓడింది. మ్యాచ్ ఆరంభానికి ముందు మైదానంలో వ్యాఖ్యాత మెస్సీ పేరుప్రకటించినపుడు స్టాండ్స్‌లోని ఫ్యాన్స్ ఆతడిని కించపరిచేలా అరిచారు.

అవేమీ పట్టించుకోని మెస్సీ తన ముగ్గురుపిల్లల చేతులుపట్టుకుని చిరునవ్వుతో మైదానంలో ప్రవేశించాడు. పిఎస్జీతరపున చివరి మ్యాచ్‌లోనూ గోల్‌కొట్టేందుకు ఆతడు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. మ్యాచ్ ముగిసాక సహచర ఆటగాళ్లను హత్తుకున్న ఆతడు ప్రత్యర్థి ఆటగాళ్లతో చేతులు కలిపాడు. ఈ రెండేళ్లపాటు ఆడే అవకాశం కల్పించిన క్లబ్‌కు పారిస్‌కు అక్కడి ప్రజలకు ధన్యవాదాలు భవిష్యత్తులో ఈక్లబ్‌మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని మెస్సీ అన్నాడు.

పిఎస్జీతో ఆడటం సంతోషకరంగానే ఉందని ఈ ఏడాది మార్చిలో ఆతడు చెప్పడంతో మరో ఏడాది ఈ క్లబ్‌తోనే ఉంటాడని భావించారు. కాని తర్వాత తమ అనుమతిలేకుండానే సౌదీ అరేబియా వెళ్లాడని మెస్సీని క్లబ్ సస్పెండ్ చేసింది. పిఎస్జీ తరపున మెస్సీ 32 గోల్స్‌చేయడంతోపాటు 35 గోల్స్‌లో సాయం చేసాడు. జట్టుకు రెండు ఫ్రెంచ్‌లీగ్ టైటిళ్లు, ఓ ఫ్రెంచ్ ఛాంపియన్ ట్రోఫీ అందించాడు. ఆతడు సౌదీ అరేబియాకు చెందిన ఒకక్లబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఫుట్‌బాల్ ఫ్యాన్స్ చెపుతున్నారు.



# ఆస్ట్రేలియా నా టైటిల్ ఫేవరెట్

## పాక్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**కరాచి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టైటిల్ విన్నర్ ఎవరన్న అంశంపై విపరీత అంచనాలు ట్రోల్ అవుతున్నాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌పై పలువురు మాజీక్రికెటర్లు తమ అంచనాలు చెప్పేస్తున్నారు. పాకిస్థాన్‌క్రికెట్ దిగ్గజం వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకునే అవకాశాలు భారత్‌కంటే ఆస్ట్రేలియాకే ఎక్కువగా ఉన్నాయన్నాడు. ఓవల్‌లో సాధారణంగా టెస్టుమ్యాచ్‌లు ఆగస్టు చివరివారం లేదా సెప్టెంబరు మొదటివారంలోజరుగుతాయి. అప్పుడు పిచ్‌బాగా డ్రైగా ఉంటుంది. బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌మాత్రం జూన్‌లో జరుగుతోంది. పిచ్ ఇపుడు ఫ్రెష్‌గా ఉంటుంది. దీనితో పిచ్‌లలో బంతి బౌన్స్ అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది. డ్యూక్ మబంతి ఎక్కువగా స్వింగ్ అవుతుందని, డ్యూక్‌బంతి కూకాబురా కంటే చాలా గట్టిగా ఉంటుందని, ఆసీస్ బౌలర్లు ఎక్కువగా బౌన్సర్లు వేస్తే భారత బ్యాటర్లు కచ్చితంగా ఇబ్బందులుపడతారని అక్రమ్ అన్నాడు. భారత్ బౌలింగ్ ఎటాక్ ఆస్ట్రేలియాతోపోలిస్తే కొంత వీక్‌గా ఉంటుందని, నావరకూ అయితే ఆస్ట్రేలియానే టైటిల్ ఫేవరేట్ అని ఒక ఐసిసి ఈవెంట్‌లో అన్నాడు. సాధారణంగా టెస్టుక్రికెట్‌లో కూకబుర్రా బంతిని వాడతారు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌లోమాత్రం డ్యూక్ బంతిని ఐసిసి ఉపయోగిస్తోంది.

# ఇంగ్లండ్‌కు మారుతున్న ఐసిసి టి20 వేదిక



**దుబాయి:** ఐసిసి టి20 ప్రపంచకప్ 2024 వేదిక మారే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. షెడ్యూలుప్రకారం వచ్చే ఏడాదిజూన్‌లో వెస్టిండీస్, లేదా అమెరికా వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగాలి. అయితే అంతకుముందు వెస్టిండీస్ ఐసిసి ఈవెంట్‌లు నిర్వహించినా అమెరికాకు మాత్రం ఒక ప్రధాన క్రికెట్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. ఈక్రమంలో టి20 ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీని నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అమెరికా ఇంకా సిద్ధంచేయలేదు. ఈ టోర్నీ ఆరంభానికి ముందు ఇంకా ఏడాదిసమయం మాత్రమే ఉన్నందున ఐసిసి నిర్దేశించిన మౌలిక సదుపాయాలను అమెరికా ఏర్పాటుచేయడం కష్టమే అని చెప్పాలి. దీనితో టోర్నీ వేదికను మార్చాలని ఐసిసి భావిస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను ఇంగ్లండ్‌లోనిర్వహించాలని ఐసిసి భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో ఐసిసి సంప్రదింపులు జరిపిందని చెపుతున్నారు. కాగా టి20 ప్రపంచకప్ 2030 ఆతిథ్య హక్కులను ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్‌లాండ్‌లు సంయుక్తంగా దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో టి20 ప్రపంచకప్ 2024ను ఇంగ్లండ్ నిర్వహిస్తే టి20 ప్రపంచకప్ 2030ని వెస్టిండీస్ అమెరికా నిర్వహించే ఛాన్స్ ఉంది.



# ఆసీస్‌కు కన్సల్టెంట్‌గా ఆండీ ఫ్లవర్

**లండన్:** టీమిండియాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కుముందు క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం తీసుకుంది. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం తమ జట్టు బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్‌ను నియమించింది. ఇంగ్లండ్‌పరిస్థితులపై కోచ్‌గా ఫ్లవర్‌కు అపారమైన అనుభవం ఉండటంతో సిఎ ఈనిర్ణయం ప్రకటించింది. కాగా 2009నుంచి 2014వరకూ ఇంగ్లండ్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఫ్లవర్‌పనిచేసాడు. అంతకుముందు ఇంగ్లీష్ జట్టుకు డైరెక్టర్‌గా పనిచేసాడు.

ఆతడు హెడ్‌కోచ్‌గాఉన్నపుడు ఇంగ్లండ్‌జట్టు మూడు సార్లు యాషెస్ విజేతగా నిలిచింది. అదేవిధంగా ఐపిఎల్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గాఫ్లవర్ పనిచేసాడు. ఇక డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టుతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఈ చరిత్రాత్మక టెస్ట్‌సిరీస్‌లో కూడా ఆసీస్‌జట్టుకు ఫ్లవర్ బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా నియమించే అవకాశం ఏర్పడింది. కాగా జూన్ ఏడునుంచి లండన్‌లోని ఓవల్ మైదానంలో భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఈ ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కోసం ఆసీస్ జట్టు కెప్టెన్‌గా పాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హ్యారిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్షాన్, టాడ్‌మర్ఫీ, మిచెల్ స్టార్క్, మాథ్యూ రెన్షాలున్నారు. ఇక భారత్ జట్టుపరంగా కెప్టెన్‌గా రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానె, ఇషాన్‌కిషన్ ఆర్ ఆశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పేటల్, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

# మమ్మల్నిచూసి ఆసీస్‌జట్టు భయపడుతోంది

## మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు సిరీస్‌లలో విజయం సాధించడంతో కంగారూ జట్టు టీమిండియాను చూసి భయపడుతోందని అన్నాడు. 2018:19 ఆసీస్‌టూర్‌లో కోహ్లీ కెప్టెన్సీలో టెస్టుసిరీస్‌ను భారత్ సొంతంచేసుకోగా 2020:21లో రహానె సారథ్యంలో కూడా చరిత్రాత్మక టెస్టుసిరీస్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్‌లో తొలిటెస్టుకు విరాట్‌కోహ్లీనే నాయకత్వం వహించాడు. అయితే వ్యక్తిగత కారణాలవల్ల కోహ్లీస్వదేశానికి రావడంతో రహానె టీమిండియా సారథ్య బాధ్యతలుచేపట్టాడు. ఇదేవిషయమై తాజాగా ఒక క్రీడా టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టెస్టు క్రికెట్ తొలిరోజుల్లో భారత్ ఆస్ట్రేలియాలమధ్య పోటీ చాలాతీవ్రస్థాయిలో ఉండేదని, రెండుజట్ల మధ్య ఉద్రిక్తంగా జరిగేదన్నాడు. మేం ఆస్ట్రేలియాలో వరుసగా రెండు సిరీస్‌లు గెలిచిన తర్వాత ఆపోటీ కాస్త గౌరవంగా మారింది. అప్పటినుంచి మమ్మల్ని ఆసీస్‌జట్టు తేలికగా తీసుకోవడంలేదు. వారి గడ్డపైకూడా మేం గట్టిపోటీనిచ్చాం. అలా అని ఆసీస్‌ను మేం తేలిగ్గా తీసుకోబోమని కోహ్లీ అన్నాడు. ఓవల్‌మైదానంపై మాట్లాడుతూ అక్కడిపరిస్థితులకు త్వరగా అలవాటుపడిన జట్టే ఛాంపియన్‌గా వస్తుందని అన్నాడు.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. చివర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు ఇంట్రాడే గరిష్టాల నుంచి దిగొచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 62,759.19 వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 240.36 పాయింట్లు పుంజుకొని 62,787.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 59.75 పాయింట్లు పెరిగి 18,593.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, టైటాన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మహీంద్రా గ్రూప్ అమర్‌జ్యోతి బారువాను ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించింది. గ్రూప్ స్ట్రాటజీ ఆఫీస్‌కు నేతృత్వం వహిస్తూ గ్రూప్‌లోని అన్ని వ్యాపారాలతో ఆయన దగ్గరా పని చేయనున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా షేరు ధర సోమవారం 3.99 శాతం పెరిగి రూ.1,394.95 వద్ద నిలిచింది.



# టూ వీలర్ సేల్స్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జూన్ 5:** వాహన రిటైల్ విక్రయాలు మే నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి చెందాయి. దాదాపు అన్ని విభాగాల్లో వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. ద్విచక్ర వాహన అమ్మకాల్లో 9శాతం, త్రిచక్ర వాహనాలు 79శాతం, ప్రయాణికుల వాహనాలు 4శాతం, ట్రాక్టర్లు 10శాతం, వాణిజ్య వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కరోనా కంటే ముందుతో పోలిస్తే మాత్రం విక్రయాలు ఇంకా రెండు శాతం పుంజుకోవాల్సి ఉంది. అత్యధికంగా ద్విచక్ర వాహన విభాగపు అమ్మకాలు కరోనా ముందు కంటే ఇంకా 8శాతం తక్కువగా ఉన్నాయి. వాణిజ్య వాహన విక్రయాలూ 7శాతం పుంజుకోవాల్సి ఉంది. విద్యుత్తు వాహన విక్రయాలు మే నెల నుంచి వృద్ధిని నమోదు చేసినట్లు ఫాడా నివేదిక తెలిపింది. మొత్తం రిటైల్ విక్రయాల్లో ఈవీల వాటా 8శాతమని వెల్లడించింది. మొత్తం ఈవీ విక్రయాల పెరుగుదలలో ద్విచక్ర వాహనాల వాటా 7శాతం కాగా, త్రిచక్ర వాహన అమ్మకాలు 56శాతం పుంజుకున్నట్లు తెలిపింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైనట్లు ఫాడా అభిప్రాయపడింది. జూన్ నుంచి ఫేమ్-2 సబ్సిడీ తగ్గనున్న నేపథ్యంలోనూ విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు పెరిగాయని తెలిపింది. క్రితం నెల పివి విక్రయాల్లో తగ్గుదల నమోదైన విషయం విదితమే. అయితే కార్లు అందుబాటులోకి రావడం, పెండింగ్ ఆర్డర్లను కంపెనీలు అందచేయడం, కొత్త మోడళ్ల రాకతో మే నెలలో తిరిగి కార్ల విక్రయాలు పుంజుకున్నాయి.



# 'ప్రైవేట్' పెట్టుబడుల్లో భారీ వృద్ధి

**ముంబై, జూన్ 5:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) కొత్త అధ్యక్షుడు ఆర్ దినేష్ అన్నారు. ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పలు కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం ఇప్పటికే 80 శాతం దాటిందని, తద్వారా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. డిమాండ్‌ను తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి నుంచి తొందరగానే బయటపడ్డామని, ఇది మెరుగైన వృద్ధికి సంకేతమని అభిప్రాయపడ్డారు. సిమెంట్, ఉక్కు, రసాయనాలు, యంత్రాలు వంటి కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం 80శాతం ఉంటే,



మిగిలిన రంగాల్లో 75శాతం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ రంగం మూలధన నిధులు భారీగా పెరగనున్నాయి. మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం వ్యయాలు పెంచడం, కంపెనీలు, బ్యాంకులు స్థిరమైన బ్యాలెన్ షీట్లను కొనసాగించడం పెట్టుబడులకు దోహదపడుతుంది. ప్రస్తుతం జర్మనీ మాంద్యంలోకి జారడం వల్ల భారత ఎగుమతులపై ప్రభావం ఉంటుందని, అయితే అది దీర్ఘకాలం ఉండకపోవచ్చని ఆయన వివరించారు. కానీ పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారితే ఆందోళన చెందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ఆరేళ్ల గరిష్టానికి టాటా మోటార్స్ షేర్లు



**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటామోటార్స్ కంపెనీ షేర్లు రికార్డుల మోత మోగిస్తున్నాయి. కంపెనీ షేర్లు ఆరేళ్ల గరిష్టానికి చేసుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. కంపెనీ షేర్ల పెరుగుదలకు గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో దేశంలో దూసుకుపోతున్న టాటా మోటార్స్, సొంత అవసరాల కోసం లిథియం-అయాన్ బ్యాటరీల తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.13వేల కోట్లను ఇన్వెస్ట్‌చేసేందుకు గుజరాత్ విజయ్ రూపానీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడంతో స్టాక్ లాభపడుతోంది. టాటా మోటార్స్ స్టాక్ ఈ క్రమంలో 52వారాల గరిష్టాలకు చేరింది. బ్యాటరీల తయారీ ప్లాంట్ ఏర్పాటు వల్ల పరోక్షంగా టాటా మోటార్స్ కంపెనీకి, ప్రత్యక్షంగా టాటాల ఎలక్ట్రిక్ కార్ల తయారీకి దోహదపడడంతో షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. గత యేడాది డిసెంబర్ 26న కంపెనీ షేర్లు యేడాది కనిష్టస్థాయి అయిన రూ.375.5కి చేరింది. అయితే తాజా పెరుగుదల నేపథ్యంలో టాటా మోటార్స్ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.2 లక్షల కోట్లకు సమీపానికి చేరుకుంది.

# కాలుష్యం కట్టడికి పెట్రోడీజిల్ తగ్గింపు: గడ్కరీ

**న్యూఢిల్లీ, జూన్ 5:** దేశంలో కాలుష్యానికి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలే కారణమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వీటి వాడకాన్ని తగ్గిస్తే 40శాతం కాలుష్యం తగ్గించొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఇక్కడ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన మాట్లాడుతూ, యేడాది రూ.16 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దేశం దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇవి కాలుష్య కారకాలు మాత్రమే కాకుండా దేశ ఆర్థికానికి అతిపెద్ద సవాల్ అని గడ్కరీ పేర్కొన్నారు. వీటికి తోడు యేటా రూ.12 లక్షల కోట్ల విలువైన బొగ్గును దిగుమతి చేసుకుం టున్నామని చెప్పారు. వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగానికి సంబంధించి టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాత్ర కీలకమన్నారు. కాలుష్య కారకాలైన శిలాజఇంధనాల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వాటిపై ఉందని చెప్పారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం మొత్తం విద్యుత్ వినియోగంలో సోలార్‌ఎనర్జీ వాటా 38శాతంగా ఉందని చెప్పారు.

# ఇన్ఫోసిస్ సిఇఒ జీతం కుదింపు

**ముంబై, జూన్ 5:** ఇండియన్ ఐటి సేవల కంపెనీల్లో ఇప్పుడు జీతాల కోత కొనసాగుతోంది. వ్యాపార ఆదాయాల్లో వచ్చిన మార్పులు, తగ్గుతున్న లాభాలతో టెక్ కంపెనీలు ఖర్చుల కోతలను ప్రారంభించాయి. దేశంలో టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీ సిఇఒ సలీల్ పరేఖ్ వార్షిక వేతనాన్ని 21శాతం మేర తగ్గించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తక్కువ జీతాన్ని పొందినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ నుంచి రూ.56.44 కోట్లను పరిహారంగా కంపెనీ నుంచి అందుకున్నారు. అయితే దీనికి ముందు యేడాది ఆయన మొత్తం పరిహారం రూ.71కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు చెల్లించాల్సిన వేరియబుల్ వేతనాన్ని కూడా తగ్గించింది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగుల సగటు వేరియబుల్ వేతనాన్ని 40శాతం తగ్గించిన విషయం విదితమే. అంటే ఇన్ఫోసిస్ ఉద్యోగులు సగటున కంపెనీ ఇచ్చిన వాగ్దానంలో 60శాతం వేరియబుల్ వేతనాన్ని మాత్రమేపొందారు. ఇదే సమయంలో 2023లో ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అందుకుంటున్న పరిహారం 28శాతం పెరిగి రూ.10.61 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ వార్షిక నివేదిక వెల్లడించింది. అలాగే ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నందన్ నీలేకని యేడాదికి వేతనాలు తీసుకోలేదు. దీనికి ముందు గతవారం ఐటి సేవల కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులకు అందించే వేతనాల విషయంలో హెచ్‌ఆర్ పాలసీలను మార్చింది. దీని కారణంగా ఉద్యోగులు అందుకునే వేతనం తగ్గుతుందని వెల్లడైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14